

visit us @ http://epaper.suryaa.com

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com








మంగళవారం | 6 ఆగస్టు 2024 | విజయవాడ

సంపుటి 17 | సంచిక 246

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - శిశిర ఋతువు, శ్రావణ మాసం శుద్ధ విదియ సా.6.09, విశాఖ ఉ.7.28, వర్జ్యం ఉ.11.43 నుంచి మ.1.25 వరకు
రాహుకాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు దుర్ముహూర్తం ఉ.8.18 నుంచి 9.08 వరకు తిరిగి రా.10.55 నుంచి 11.41 వరకు



# బంగ్లాలో సైనిక పాలన

## కుప్పకూలిన ప్రజాస్వామ్య ప్రభుత్వం

- కోటా దెబ్బకు వణికిపోయిన సర్కార్
- దేశం విడిచి పారిపోయిన ప్రధాని షేక్ హసీనా
- బంగ్లా నుంచి భారత్.. ఇక్కడి నుండి లండన్‌కు...?
- తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నట్లు ఆర్మీ ప్రకటన

ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా కొన్ని నెలల క్రితం శాంతియుతంగా మొదలైన నిరసనలు.. ఊహించని పరిణామాలకు దారితీశాయి. దేశవ్యాప్తంగా చెలరేగిన హింసాత్మక ఘటనలతో షేక్ హసీనా ప్రభుత్వం వణికిపోయింది. వందలాది మంది ప్రాణాలు కోల్పోవడంతో చివరకు దేశ ప్రధాని గద్దెదిగాల్సి వచ్చింది. ప్రధాని రాజీనామా చేసినప్పటికీ ఆందోళనకారులు శాంతించకపోవడంతో.. ఆర్మీ సూచన మేరకు సైనిక విమానంలో దేశం విడిచి పారిపోవాల్సి వచ్చింది. ఢాకా నుంచి భారత్ లోని కోల్ కతాకు చేరుకుంటారని భావించగా.. భారత్ వాయుసేన నిఘా నీడలో ఉత్తర్ ప్రదేశ్ సమీపంలోని ఘజియాబాద్ వాయుసేన ఎయిర్ పోర్టులో దిగి.. ఇక్కడి నుంచి ఢిల్లీకి వెళ్లారు.



6లో

## నష్టాల్లో స్టాక్ మార్కెట్లు



5లో

- అమెరికా మాంద్యం భయాలతో కుప్పకూలిన మార్కెట్లు
- రూ.16 లక్షల కోట్ల సంపద ఆవిరి
- సెన్సెక్స్ ఏకంగా 2,222 పాయింట్లు నష్టం
- నిఫ్టీ 662 పాయింట్లతో 24,005 నష్టం




## ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో
# మొదటి స్థానంలో ఉండాలి

- గత ప్రభుత్వ వేధింపులతో రాష్ట్రానికి చెందిన పెట్టుబడిదారులు కూడా పక్క రాష్ట్రాలకెళ్లారు
- పెండింగ్‌లో ఉన్న పోర్టులు, ఫిషింగ్ హార్బర్లు పూర్తి చేయాలి
- రాష్ట్రంలో విద్యుత్ కోతలు కనిపించకూడదు
- కలెక్టర్ల సమావేశంలో ఆయా శాఖలపై సీఎం చంద్రబాబు కామెంట్స్

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

# గత ప్రభుత్వం పాలనను ఛిద్రం చేసింది

- పంచాయతీలను బలోపేతంచేసే దిశగా కూటమి ప్రభుత్వం
- వ్యవస్థలను బలోపేతం చేయడంకోసం దెబ్బలు తిన్నాం
- ధ్వంసమైన వ్యవస్థలను బలోపేతం చేసేందుకే అధికారంలోకి వచ్చాము
- ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్

వ్యవస్థలను బలోపేతం చేయడంకోసం దెబ్బలు తిన్నాం, భరించాం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కూడా ఏనాడూ ఇటువంటి ఇబ్బందులు పడలేదని ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృావిద్ధి, గ్రామీణ నీటి సరఫరా, అటవీ, పర్యావరణం, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖా మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, అన్నారు. సోమ్వారం క్లెక్ట్ర స్మావేశంలో ప్ల్ల ఫ్ల కీల్క వ్యాఖ్య్ చేశారు. ఎన్నికలకు ముందు ఎన్నో అవమానాలు భరించాం. వ్యక్తిగతంగా, కుటుంబ సభ్యులను సైతం గత ప్రభుత్వం అవమానించిందని, .త్మ్ కూటమిని ప్రజలు ఆశీర్వదించారు. అధికారం కట్టబెట్టారు.



2లో

## ఇసుక ఉచితంగా ఇస్తున్నాం



3లో

- గత నాలుగేళ్లలో అక్రమ తవ్వకాలు యథేచ్ఛగా జరిగాయి
- కలెక్టర్ల సదస్సులో గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా

రాష్ట్రంలో ప్రజలకు ప్రభుత్వం ఉచితంగా ఇసుక ఇస్తోందని, ఈ విషయాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా జిల్లా కలెక్టర్లకు సూచించారు.

## వాలంటీర్లూ.. అపోహలొద్దు!



2లో

- ఇచ్చిన మాటకు ఎన్డీయే కట్టుబడే ఉంది
- మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి

వాలంటీర్ల వ్యవస్థపై తెలుగుదేశం పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడే ఉందని సాంఘిక సంక్షేమ శాఖామంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి వెల్లడింరచారు. వాలంటీర్ల వ్యవస్థను ఎన్డీయే ప్రభుత్వం రద్దు చేయనున్నట్టు ప్రచారంలోకి వస్తున్న కథనాలను ఖండిస్తూ.. సోమవారం మంత్రి ఒక ప్రకటన విడుదల చేశారు.

అంతే ఇంతే!




భద్రత కేసుల నుండా లేక మన వాళ్ల నుండా సార్

## గత ప్రభుత్వ ఐదేళ్ల విధ్వంస పాలనతో
# అందరూ నష్టపోయారు

- ఇసుక దోపిడిపై సీఐడీ విచారణ
- ప్రతి నీటి బొట్టును మనం వినియోగించుకోవాలి
- తక్కువ నీటి వినియోగం, ఎక్కువ దిగుబడిని ఇచ్చే పంటలను ప్రోత్సహించాలి
- ప్రతి ఎకరాకు నీరు అందాలి, అదే మన లక్ష్యం
- నదుల అనుసంధానం జరగాలి
- జిల్లా కలెక్టర్ల సమావేశంలో జలవనరుల శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



3లో

## మత్స్యకారుల పడవలకు
# శాటిలైట్ కమ్యూనికేషన్

- రాబోయే 3 నెలల్లో 4,500 పడవలకు ఏర్పాటు
- కలెక్టర్ల సదస్సులో మత్స్యశాఖ కార్యదర్శి ఏ. బాబు



3లో

సచి వాలయం: మత్స్యకారులకు ఉపయోగపడేలా చేపలవేటకు ఉపయోగించే పడవలకు శాటిలైట్ కమ్యూనికేషన్, ట్రాకింగ్ డివైజ్లను ఏర్పాటు చేస్తున్నట్లు మత్స్యశాఖ కార్యదర్శి బాబు, ఏ తెలిపారు. మత్సశాఖ నిర్దేశించుకున్న లక్ష్యాల గురించి ఆయన సచివాలయంలో జరిగిన కలెక్టర్ల సదస్సులో వివరించారు. చేపల వేటకు వెళ్లే మత్స్యకారులకు ఉపయోగపడేలా ఇస్రో సహకారంతో వారి పడవలకు శాటిలైట్ కమ్యూనికేషన్ వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.



# సెప్టెంబర్ 26 నుంచి రాజస్థాన్‌లో బ్రహ్మ కుమారీస్ జాతీయ మీడియా సదస్సు

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: బ్రహ్మకుమారి సంస్థ అందిస్తున్న ఆధ్యాత్మిక సేవలు అమోఘం అని విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే గణ బాబు ప్రశంసించారు. బ్రహ్మ కుమారీ సంస్థ ఆధ్వర్యంలో డాబా గార్డెన్స్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సెప్టెంబర్ 26 నుంచి రాజస్థాన్ మౌంట్ అబూ లో జరిగే జాతీయ మీడియా సదస్సు ను విశాఖ జర్నలిస్టులు జయప్రదం చేయాలి అని కోరారు.పలు అంశాలు మీద శేషణ్లు జరుగుతాయి అన్నారు. విశాఖ పట్నం జర్నలిస్టులు ఈ సదస్సు విజయ వంతం చేయాలి అని కోరారు. అనంతరం నిర్వాహకులు ఆయనను, ఇతర అతిథులను శాలువ జ్ఞాపిక లతో ఘనంగా సత్కరించారు. రాజస్థాన్ లో గల మౌంట్ అబూలో ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరియ విశ్వవిద్యాలయం అంతర్జాతీయ ముఖ్య కేంద్రంలో జాతీయ మీడియా సదస్సు జరుగుతుందని బ్రహ్మ కుమారీస్ సంస్థ ప్రతినిధి రామేశ్వరి తెలిపారు. ఆమె సోమవారం డాబాగార్డెన్స్ ప్రెస్ క్లబ్ లో జరిగిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ ఏడాది సెప్టెంబర్ నెల 26 నుండి 30 వరకు జరగబోయే జాతీయ మీడియా సదస్సుకు విశాఖ జర్నలిస్టులు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా ఆమె కోరారు. దేశం నలుమూలల నుంచి అధిక సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొంటారన్నారు. . దేశంలో మధుమేహం కారణంగా కిడ్నీ తదితర వ్యాధులు ప్రబలుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు అవయవ దానం కోసం ముందుకు రావాలని కోరారు. సింహా చలం దేవస్థానం మాజీ ధర్మ కర్త గంట్ల శ్రీనుభాబు మాట్లాడుతూ, బ్రమకుమారిస్ సంస్థ ఏటా జాతీయ మీడియా సదస్సు నిర్వహించడం అభినందనీయమన్నారు. . ప్రముఖ కొరియోగ్రాఫర్, సీనియర్ జర్నలిస్టు నాగరాజు పట్నాయక్ మాట్లాడుతూ, జర్నలిస్టులకు శిక్షణ కోసం ఏటా బ్రహ్మ కుమారీ సంస్థ సదస్సు నిర్వహించడం అభినందనీయమన్నారు. మీడియా సమావేశంలో బ్రహ్మ కుమారీ సంస్థ సభ్యులు సిద్దు, మురళీకృాఎష్ణ, సునీత, నారాయణ, అనూరాధ తదితరులు పాల్గొన్నారు.

# ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో మొదటి స్థానంలో ఉండాలి

● గత ప్రభుత్వ వేధింపులతో రాష్టానికి చెందిన పెట్టుబడిదారులు కూడా పక్క రాష్ట్రాలకెళ్లారు ● పెండింగ్‌లో ఉన్న పోర్టులు, ఫిషింగ్ హార్బర్లు పూర్తి చేయాలి ● రాష్ట్రంలో విద్యుత్ కోతలు కనిపించకూడదు ● చేనేత వస్త్రాలను ప్రమోట్ చేస్తాం, 7న చీరాలలో చేనేత దినోత్సవం నిర్వహణ ● కలెక్టర్ల సమావేశంలో ఆయా శాఖలపై సీఎం చంద్రబాబు కామెంట్స్




ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పెండింగులో ఉన్న రైల్వే క్రాసింగ్ లు, ఫ్లై ఓవర్ల నిర్మాణంపై దృాఎష్టి పెట్టాలని, 2014-19 మధ్య ఈజ్ ఆఫ్ డూయింగ్ లో మొదటి యేడాది తప్ప మిగతా 4 ఏళ్లు మొదటి స్థానంలో ఉన్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పారు. కలెక్టర్ల సమావేశంలో భాగంగా ఆయన మాట్లాడుతూ...రోడ్ల నిర్మాణానికి సంబంధించి అటవీ శాఖ నుండి ఎక్కువగా కాలయాపన జరుగుతోందని, అడవులు తవ్వుకుపోయినప్పుడు స్తబ్దుగా ఉన్నారని, ఇప్పుడు రోడ్ల నిర్మాణం కోసం ప్రయత్నిస్తుంటే అడ్డుకుంటున్నారని చెప్పారు. పరిశ్రమలకు కేటాయించాల్సిన భూములను ప్రచారం కోసం ఇళ్ల స్థలాల కేటాయించారని, ఏపీఐఐసీలోనూ అక్రమాలు జరిగాయని చెప్పారు. పోర్టుల నిర్మాణంలో టీడీపీ హయాంలో పీపీపీ తీసుకొస్తే గత ప్రభుత్వం ఈపీసీ విధానం తీసుకొచ్చిందని చెప్పారు.పోర్టులు, 9 ఫిషింగ్ హార్బర్లు పూర్తి చేయాలన్నారు. 4 కొత్త పోర్టులు వస్తున్నాయని చెప్పారు. మరో 3 విమానాశ్రయాలు వస్తాయి...మొత్తం 10 ఎయిర్ పోర్టుల నిర్మాణం పూర్తవ్వాలని పేర్కొన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ లో నెంబర్ వన్ గా ఉండాలి. గత ప్రభుత్వ దుర్మార్గ చర్యలతో రాష్ట్రానికి చెందిన వారు కూడా పెట్టుబడులు పెట్టకుండా పక్క రాష్ట్రాలకు వెళ్లిపోయారని, ఏ ప్రాజెక్టైనా ఆసల్యం అయితే ఖర్చు అదనం అవుతుందనే విషయాన్ని అధికారులు గుర్తుంచుకోవాలన్నారు. గతంలో పీపీఏలు రద్దు చేశారని, వాటిని రద్దు చేసినందుకు ఆయా సంస్థలకు డబ్బులు చెల్లించాల్సి వచ్చిందని చెప్పారు. రాష్ట్రంలో విద్యుత్ కోతలు ఉండకూడదు. విద్యుత్ సంస్కరణలు తెచ్చింది టీడీపీనే. కొరత విద్యుత్ ను అధికమించి మిగులు విద్యుత్ సాధించాం. కానీ తర్వాత ప్రభుత్వం తీసుకొచ్చిన విధానాలతో మళ్లీ కోతలు వచ్చాయని వివరించారు. విద్యుత్ ఆదాకు కూడా ప్రాధాన్యం ఉండాలి. పవర్ కొరత ఉన్న చోట్ల సోలార్ ప్లాంట్లు ఏర్పాట్లు చేయాలి. పగటి పూటే రైతులకు విద్యుత్ అందించాలి. విద్యుత్ వాహనాలు వినియోగం పెరగాలనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.గత ప్రభుత్వం ఐదేళ్లలో రోడ్ల నిర్మాణాలు, మరమ్మతులకు నిధులు ఖర్చు చేయలేదు. రోడ్లకు ప్రాధాన్యం ఇవ్వలేదు. రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న జాతీయ రహదారులకు సంబంధించి ఒక్క ఫిర్యాదు కూడా నాకు రాకూడదు. హ్యాండ్లూమ్స్ ను ప్రమోట్ చేయాలి. ఈ నెల 7వ తేదీన చేనేత దినోత్సవాన్ని చీరాలలో నిర్వహిస్తామని చెప్పారు. టాటా సంస్థతో మంగళగిరి చేనేతలు ఒప్పందం కుదుర్చుకుని విక్రయాలు చేస్తున్నారని, అలాంటి మోడల్ రావాలన్నారు.

# ధరల నియంత్రణకు జిల్లాలో ప్రత్యేకాధికారి



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: రాష్ట్రంలో ధరల నియంత్రణ కోసం జిల్లాల్లో ప్రత్యేక అధికారిని (డెడికేటెడ్ ఆఫీసర్) ఏర్పాటు చేసి ఆయా జిల్లాల్లో నిత్యావసరాల ధరలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేలా చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమీషనర్ సిద్ధార్థ్ జైన్ చెప్పారు. కలెక్టర్ల సదస్సులో ఆయన మాట్లాడుతూ దేశంలోనే అతి తక్కువ ద్రవ్యోల్బణం ఉన్న రాష్ట్రంగా ఏపీని నిలపాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో నిత్యావసరాల ధరలపైన నిరంతర పర్యవేక్షణ చేపడుతున్నామని తెలిపారు. జిల్లాల్లో క్షేత్రస్థాయిలో ధరలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి ధరలను నియంత్రణలో పెట్టడం కోసం ప్రత్యేకించి ఒక అధికారిని ఏర్పాటు చేస్తున్నామని దీనికి జిల్లా కలెక్టర్ల సహకారం అవసరమన్నారు. పౌరసరఫరాల శాఖ ఇన్ఫార్మ్, రిఫార్మ్, పెర్ఫార్మ్ విధానంలో ముందుకెళుతున్నట్లు చెప్పారు. దేశవ్యాప్తంగా కందిపప్పు ధర పెరిగినప్పటికీ రాష్ట్రంలో రైతు బజార్ల ద్వారా ప్రజలకు సరసమైన ధరలకే కందిపప్పు అందేలా చూడగలిగామని, కేజీ కందిపప్పు ధర రైతు బజార్లలో రూ.150కి లభించేలా చర్యలు తీసుకొచ్చామన్నారు. పేదవారికి అందించే నిత్యావసరాల కోసం ప్రభుత్వం నెలకు రూ.వెయ్యి కోట్లు ఖర్చు చేస్తోందని ఇందులో అక్రమాలకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. బియ్యం అక్రమ రవాణ కేసులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. గత ఐదు సంవత్సరాల కాలంలో పౌరసరఫరాల శాఖలో పలు లోపాలు నెలకొన్నాయని వాటిని ఇప్పుడు సంస్కరిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 6 వేల చౌక దుకాణాల్లో త్వరలోనే ఖాళీలను భర్తీ చేస్తామని తెలిపారు. ధాన్యం సేకరణ కూడా పారదర్శకంగా నిర్వహిస్తున్నామని, దీనికి క్షేత్రస్థాయిలో కలెక్టర్ల సహకారం అవసరమన్నారు. ధాన్యం సేకరణలో పంట పండించిన కౌలు రైతులకే వారి పంట సొమ్ము దక్కేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

# అక్టోబర్ 2న విజన్ 2047 పత్రం విడుదల

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: అక్టోబర్ 2వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం విజన్ 2047 వికసిత్ ఆంధ్రప్రదేశ్ డాక్యుమెంటును విడుదల చేస్తుందని రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్ తెలిపారు. దీనికి సంబంధించిన కార్యాచరణ గురించి కలెక్టర్ల సదస్సులో ఆయన వివరించారు. ప్రస్తుతానికి ఈ విజన్ డాక్యుమెంటుకు వికసిత్ ఆంధ్రప్రదేశ్ అనుకుంటున్నామని దీనికి ఇంకా మంచి పేరు ఎవరైనా సూచించవచ్చన్నారు. జీరో పావర్టీ, సోషియల్ అండ్ ఫిజికల్ ఇన్ ఫ్రా స్ట్రక్చర్ డెవలప్మెంట్, డెమోగ్రఫిక్ మేనేజ్మెంట్, ఈజ్ ఆఫ్ లివింగ్ అనే నాలుగు అంశాలు ప్రధాన లక్ష్యంగా ఈ డాక్యుమెంటు రూపొందిస్తున్నామని తెలిపారు. ప్రతి జిల్లాలో 15 శాతం వృాఎద్ధి సాధించడమే ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఈ నెల 6 నుంచి 8 వతేదీ వరకు ప్రభుత్వ కార్యదర్శులతో నీతి ఆయోగ్ అధికారులు భేటీ అవుతారని, ఈ నెల 15వ తేదీలోపు ఈ విజన్ డాక్యుమెంటుకు సంబంధించి ఆయా శాఖల అధికారుల నుంచి సూచనలు సలహాలు తీసుకుంటామన్నారు. సెప్టెంబరు 1 నుంచి 15వ తేదీ వరకు ప్రజల నుంచి సలహాలు సూచనలు తీసుకోవడానికి ఈ డాక్యుమెంటును పబ్లిక్ డొమైన్లో పెడతామని చెప్పారు. మొత్తం 12 రకాలు ప్రాధాన్యతా అంశాలతో ఈ డాక్యుమెంటును రూపొందించడం జరుగుతుందని తెలిపారు. అక్టోబరు 2వ తేదీ ఈ విజన్ 2047 డాక్యుమెంటును ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విడుదల చేస్తారని వెల్లడించారు.

# ఏపీ టెట్‌కు వెల్లువెత్తిన దరఖాస్తులు

● మొత్తం 4.27లక్షల దరఖాస్తులు ● షెడ్యూల్ ప్రకారమే పరీక్షలు ● 16,347 టీచర్ పోస్టుల భర్తీకి సన్నాహాలు ● మెగా డీఎస్సీకి సిద్ధమైన ఏపీ



అమరావతి: ఏపీలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) దరఖాస్తులు వెల్లువెత్తాయి. ఆగస్టు 3తో దరఖాస్తుల స్వీకరణకు గడువు ముగియగా.. 4,27,300 మంది దరఖాస్తు చేసుకున్నట్లు పాఠశాల విద్యాశాఖ వెల్లడించింది. సెకండరీ గ్రేడ్ టీచర్ విభాగంలో పేపర్ 1-ఎకు 1,82,609మంది దరఖాస్తు చేసుకోగా.. సెకెండరీ గ్రేడ్‌టీచర్ (ప్రత్యేక విద్య) పేపర్ 1- బికు 2,662 మంది చొప్పున దరఖాస్తు చేసుకున్నారు. స్కూల్ అసిస్టెంట్ టీచర్ విభాగంలో పేపర్ 2-ఎ లాంగ్వేజెస్‌కు 64,036మంది, మ్యాథ్స్ అండ్ సైన్స్‌కు 1,04,788 మంది అప్లై చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఇకపోతే, సోషల్ స్టడీస్‌కు సంబంధించి 70,767మంది, స్కూల్ అసిస్టెంట్ టీచర్ (ప్రత్యేక విద్య) పేపర్ 2- బి విభాగంలో 2,438మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. గతంలో నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారమే (అక్టోబర్ 3 నుంచి 20 వరకు) టెట్ పరీక్షలు పరీక్షలు నిర్వహిస్తామని.. అభ్యర్థులంతా సన్నద్ధం కావాలని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయరామరాజు ఓ ప్రకటనలో వెల్లడించారు.రాష్ట్రంలో 16,347 టీచర్ పోస్టుల భర్తీకి మెగా డీఎస్సీ కి సిద్ధమైన ఏపీ సర్కార్ మరోసారి టెట్ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇందులోభాగంగా జులై 2న టెట్ నోటిఫికేషన్ ఇచ్చిన విద్యాశాఖ ఆగస్టు 3వరకు దరఖాస్తులు స్వీకరించింది. అభ్యర్థుల విజ్ఞప్తి మేరకు టెట్, డీఎస్సీలకు సన్నద్ధమయ్యేందుకు మరింత గడువు ఇస్తూ టెట్ షెడ్యూల్‌లో గతంలో పలు మార్పులు చేసింది. పాత నోటిఫికేషన్ ప్రకారం ఆగస్టు 5 నుంచి 20వరకు టెట్ పరీక్షలు జరగాల్సి ఉండగా.. వాటిని అక్టోబర్ 3 నుంచి 20వరకు నిర్వహించాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. డీఎస్సీలో టెట్‌కు 20శాతం వెయిటేజీ ఉండటంతో ఈ పరీక్షలో స్కోరు పెంచుకొనేందుకు పోటీపడుతున్నవారి సంఖ్య భారీగా ఉంది.

# గత ప్రభుత్వం పాలనను ఛిద్రం చేసింది

● పంచాయతీలను బలోపేతంచేసే దిశగా కూటమి ప్రభుత్వం ● వ్యవస్థలను బలోపేతం చేయడంకోసం దెబ్బలు తిన్నాం ● ధ్వంసమైన వ్యవస్థలను బలోపేతం చేసేందుకే అధికారంలోకి వచ్చాము ● ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: వ్యవస్థలను బలోపేతం చేయడంకోసం దెబ్బలు తిన్నాం, భరించాం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కూడా ఏనాడూ ఇటువంటి ఇబ్బందులు పడలేదని ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృాఎద్ధి, గ్రామీణ నీటి సరఫరా, అటవీ, పర్యావరణం, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖా మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, అన్నారు. సోమ్వారం క్లెక్ట్ర స్మావేశంలో ప్ప్ల ప్ల కీల్క వ్యాఖ్యు చేశారు. ఎన్నికలకు ముందు ఎన్నో అవమానాలు భరించాం. వ్యక్తిగతంగా, కుటుంబ సభ్యులను సైతం గత ప్రభుత్వం అవమానించిందని, .త్మ్ కూటమిని ప్రజలు ఆశీర్వదించారు. అధికారం కట్టబెట్టారు. 164 అసెంబ్లీ స్థానాలు, 21 ఎంపీ స్థానాలతో, మంచి ఓటింగ్ శాతంతో చారిత్రాత్మక విజయం సాధించామ్నారు. వ్యవస్థలను బ్రతికించాలని, వ్యవస్థలను బలోపేతం చేయాలని మేం అధికారంలోకి వచ్చామ్ని, ప్రజాక్షేత్రంలో నిలబడి పోరాడాం. గెలిచామ్ని వెల్లించారు. మంచి పాలన అందించేందుకు మేము సిద్ధంగా ఉన్నామ్ని వెల్లించారు.

రాష్ట్ర విభజన అనంతరం అనేక అవమానాలు ఎదుర్కొన్నామ్ని, రాష్ట్ర సరిహద్దు కు రావాలంటే మమ్మల్ని అడ్డుకున్న పరిస్థితి ఉండేద్ని గుర్తు చేసుకున్నారు. గతంలో ఏపీలో పనిచేయాలంటే ఐఏఎస్, ఐపీఎస్ లు పోటీ పడేవారని, కానీ, గత ఐదేళ్లలో ఏపీలో పనిచేయాలంటే కొంతమంది భయపడిపోయారుని ఆరోపించారు. గత ప్రభుత్వం వ్యవస్థలను నిర్వీర్యం చేసింది. గత ప్రభుత్వం పాలనను ఛిద్రం చేసిందని విమ్రించారు. . ఐఏఎస్, ఐపిఎస్ లను ఆటబొమ్మలు చేయడం బాధ కలిగించిందన్నారు. పతనమైన వ్యవస్థను పటిష్టం చేస్తామ్ని, ఇందుకోసం అధికారులు వేగంగా, నిజాయితీగా పని చేయాలని సూచించారు. . రాష్ట్రంలోని ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు ప్రభుత్వం నుంచి సంపూర్ణ స్వేచ్ఛ ఉంటుందన్నారు.

ఏపీ అనేది ఒకప్పుడు ఆదర్శవంతమైన రాష్ట్రంగా ఉండేది..గత ఐదేళ్లుగా చేసిన విధ్వంసంతో ఇప్పుడు ఒక రాష్ట్రం ఎలా ఉండకూడదో అన్నదానికి ఉదాహరణగా ఏపీ నిలిచిందని వెల్లించారు. రాజ్యాంగాన్ని కాపాడడానికి తాము సిద్ధంగా ఉన్నామ్ని, ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనాదక్షత,అనుభవం, దార్శనికత నేర్చుకోవడానికి మేము సిద్ధంగా ఉన్నామ్న్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్ కోసం తాము కష్టపడుతామ్ని పేర్కొన్నారు. స్వచ్ఛభారత్ మిషన్ ద్వారా మరుగుదొడ్ల నిర్మాణం చేపడతామ్ని, మంచినీరు అన్ని గ్రామాలకు అందించడమే మా లక్ష్యమ్ని, .5,40,000 మంచినీటి కుళాయిలను కుటుంబాలకు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్న్ను తెలిపారు. స్కిల్ సెన్సెస్ కోసం అధికారుల సలహాలు, సూచనలు అవసరమ్ని, . వికసిత ఆంధ్రప్రదేశ్ కోసం అధికారులు సూచనలు చాలా ముఖ్యమ్నారు. జవాబుదారీతనంతో కూడుకున్న ప్రభుత్వం వచ్చిందని, గ్రామసభలు ఏర్పాటు చేస్తాం. గ్రామ పంచాయతీలను బలోపేతంచేసే దిశగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తుందని విర్రించారు. .ఇది ఒక మహత్కార్యమ్ని, పైలట్ ప్రాజెక్టుగా పిఠాపురం నుండి ప్రారంభిస్తామ్ని వెల్లించారు. 4781 కి.మీల రోడ్లు వేయాలని చర్యలు తీసుకుంటున్నామ్నారు. అటవీ శాఖపై ప్రత్యేక దృా ఎష్టిసారించామ్నారు.

**ధ్వంశమైన వ్యవస్థలను బలోపేతం చేసేందుకే అధికారంలోకి వచ్చాము :** ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పరిపాలనా పరంగా రాష్ట్రంలో సమూల మార్పు కోసమే రాష్ట్ర ప్రజలు పూర్తి రావతి, ఆగస్టు 5:మెజారీతో తమ కూటమికి అధికారాన్ని కట్టబెట్టారని, వారి ఆశలు, అభిరుచులకు అనుగుణంగా పనిచేసే ప్రభుత్వానికి జిల్లా కలెక్టర్లు అందరూ పూర్తి స్థాయిలో సహకరించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు పంచాయితీ రాజ్ శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పిలువు నిచ్చారు. సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో జరిగిన జిల్లా కలెక్టర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ పూర్తి స్థాయిలో వ్యవస్థలను ధ్వంశం చేసిందని, ధ్వంశమైనటువంటి వ్యవస్థలను అన్నింటినీ బ్రతికించేందుకు, బలోపేతం చేసేందుకు ఎన్నో ఒడిదుడులు ఎదుర్కొని అధికారంలోకి వచ్చామన్నారు. డా.బాబా సాహెబ్ అంబేద్కర్ రంచించిన బలమైన రాజ్యాంగాన్ని గత పాలకులు అన్ని విధాలుగా నిర్వీర్యం చేస్తూ ఐఎస్, ఐపిఎస్ వ్యవస్థను పూర్తి స్థాయిలో చిధ్రం చేశారని, ఎవరినీ పనిచేయకుండా చేశారన్నారు. ఇటు వంటి పరిస్థితుల్లో ఎంతో అనుభవజ్ఞుడైన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు అనుభవం, ఆయన చేసే దిశా నిర్దేశం, వారి సేవలు ఈ రాష్ట్రానికి ఎంతో అవసరమన్నారు. వారి అపార అనుభవాన్ని, పరిపాలనా విధానాన్ని, దక్షతను నేర్చుకునేందుకు తనతో పాటు మంత్రి వర్గం అంతా సిద్దంగా ఉందన్నారు. 2047 కల్లా భారత దేశం సూపర్ పవర్ కావాలనే లక్ష్యంలో భాగం వికసిత్ ఆంధ్రదేశ్ కూడా ముందుకు వెళ్లాలంటే జిల్లా కలెక్టర్లతో పాటు అన్ని వర్గాల ప్రజలు హకరించాలని ఆయన కోరారు.

రాష్ట్ర చరిత్రలో ఇప్పటి వరకూ ఎవరూ చేయని విధంగా రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృాఎద్ధి శాఖకు సంబందించి ఈ ఏడాది ఒకే రోజు రాష్ట్ర వ్యాప్తంగా 13,326 గ్రామ పంచాయితీల్లో ఉపాధి హామీ పథకం అమలుపై పలు తీర్మానాలు చేస్తూ గ్రామ పంచాయితీలను బలోపేతం చేసే దిశగా తమ ప్రభుత్వం అడుగులు వేస్తున్నట్లు తెలిపారు. అందుకు జిల్లా కలెక్టర్లు అంతా పూర్తి స్థాయిలో సహకించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. 2014-19 మధ్య కాలంలో దాదావు 10 వేల గ్రామ పంచాయితీల్లో ప్రారంభించిన ఘన వ్యర్థాల నిర్వహణ కార్యక్రమాన్ని ముందుకు తీసుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. పిఠాపురం నియోజక వర్గంలో గ్రే వాటర్ మేనేజ్మెంట్ విధానం ద్వారా లిక్విడ్ వేస్టు మేనేజ్మెంట్ విధానాన్ని అధునాత పద్దతిలో పైలెట్ ప్రాజక్టుగా నిర్వహించేందుకు ప్రాధాన్యత నిస్తున్నట్లు తెలిపారు. స్వచ్ఛభారత్ మిషన్, ఇతర పథకాల క్రింద నిర్మించిన వ్యక్తి గత మరుగుదొడ్లను ఓడిఎఫ్ ప్లస్ క్రింద నిర్వహించనున్నట్లు తెలిపారు. జల్ జీవన్ మిషన్ క్రింద ప్రతి గృాఎహానికి సురక్షిత త్రాగు నీటిని సరఫరా చేసేందుకు ఈ నెల 15 నుండి పల్స్ సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఏడాది గ్రామ పంచాయితీల్లో 5 కోట్ల 40 లక్షల ట్యాప్ కనెక్షన్లను ఏర్పాటు చేయాలనే లక్ష్యాన్ని నిర్ధేశించుకోవడం జరిగిందన్నారు. దీనావస్థలో ఉన్న గ్రామీణ రోడ్ల పరిస్థితులను మెరుగుపర్చడంతో పాటు దాదావు 4,729 కి.మి. మేర నూతన రోడ్లను ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఉందన్నారు. రాష్ట్రంలో 29.23 శాతం మేర 37,431 చదరవు కి.మి. నోటిఫైడ్ అటవీ ప్రాంతం ఉందని, ఆ ప్రాంతానికి బయట 10,221 చదరవు కి.మి. పచ్చదనం విస్తరించి ఉన్న ప్రాంతంలో పాటు చెరువు తీరాలు, కొండ ప్రాంతాలు, పంచాయితీ భూములు, పలు సంస్థల భూముల్లో కూడా పచ్చదనాన్ని అభివృాఎద్ధి పర్చేందుకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. గుంటూరు, కర్నూలు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో అటవీ ప్రాంతం చాలా తక్కువ ఉందని, ఆయా ప్రాంతాల్లో అటవీ ప్రాంతాన్ని విస్తరింపచేసేందుకు వ్యూహాత్మంగా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. అందుకు గాను అటవీ ప్రాంతాలను పరిరక్షించడం, ఆక్రమణలను తొలగించడం, చట్టవ్యతిరేక కార్యక్రమాలను నియంత్రించడం తదితర చర్యలు చేపట్టేందుకు జిల్లా కలెక్టర్లు పూర్తి స్థాయిలో సహకరించాలని ఆయన కోరారు.

# గత ప్రభుత్వం వ్యవస్థలను ఆట బొమ్మలుగా మార్చింది

ఏపీ బ్యూరో : 164 శాసనసభ స్థానాలు... 21 లోక్ సభ స్థానాలు... 93 శాతం స్ట్రయికింగ్ రేట్ తో ఎన్డీఏ కూటమిని ప్రజలు ఆశీర్వదించారు. వారు మనపై పెట్టుకున్న నమ్మకానికి న్యాయం చేయాలని ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్పష్టం చేశారు. గత ప్రభుత్వ పాలనలో ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నామని, వ్యవస్థలను బతికించాలనే ఉద్దేశంతోనే అన్నీ తట్టుకొని నిలబడ్డామన్నారు. బలోపేతమైన వ్యవస్థలను గత ప్రభుత్వం ఆటబొమ్మలుగా మార్చిందని చెప్పారు. అత్యుత్తమ పాలనలో ఒకప్పుడు మోడల్ గా ఉన్న రాష్ట్రం... గత ఐదేళ్ల పాలనలో ఎంత దారుణంగా దిగజారిపోయిందో చూశామనీ, గత పాలకుల విధానాల వల్ల పాలన ఎలా ఉండకూడదు అనే విషయానికి రాష్ట్రం మోడల్ గా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు మన రాష్ట్రంలో పనిచేయడానికి పోటీ పడేవారని, మళ్లీ అలాంటి పరిస్థితి తీసుకొద్దామని అన్నారు. ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారి అనుభవం, పాలన దక్షతతో రాష్ట్రానికి పూర్వవైభవం తీసుకొద్దామని పిలువునిచ్చారు. సోమవారం ఉదయం సచివాలయంలో నిర్వహించిన కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ... వ్యవస్థలను బలోపేతం చేయాలని రాజకీయాల్లోకి వచ్చాం. మేము ఈసారి అధికారంలోకి రాకపోయినా ప్రజాస్వామ్యంలో నిలబడి వ్యవస్థను బలోపేతం అయ్యేలా చేసేవాళ్లం. దేవుడి దయవల్ల అధికారంలోకి వచ్చాం. మాది మంచి ప్రభుత్వం.. జవాబుదారీతనం ఉన్న ప్రభుత్వం. పంచాయతీల బలోపేతం దిశగా అడుగులు వేస్తున్నాం పంచాయతీ రాజ్, గ్రామీణాభివృాఎద్ధి, రక్షిత మంచినీటి సరఫరా, అటవీశాఖ, శాస్త్రసాంకేతిక శాఖలను తీసుకున్నాను. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 13,326 గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు ఏర్పాటు చేసి రిజల్యూషన్ చేస్తున్నాం. తద్వారా పంచాయతీలను బలోపేతం చేస్తాం. గ్రామాల్లో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ అమలు చేస్తున్నాం. పిఠాపురం నియోజకవర్గంలో లిక్విడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ను పైలెట్ ప్రాజెక్టుగా ప్రారంభించాం. జలజీవన్ మిషన్ ద్వారా ఈ ఆర్థిక సంవత్సరంలో 5.4 కోట్ల గృాఎహాలకు తాగునీరు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. కొత్త రోడ్లు, ఉన్న రోడ్లు బాగు చేయడం మా ప్రభుత్వ లక్ష్యం. ఈ ఆర్థిక సంవత్సరంలో 4721 కిలోమీటర్ల రోడ్లను మరమ్మత్తు చేయాలని నిర్ణయించుకున్నాం. రాష్ట్ర వ్యాప్తంగా 29.23 శాతం 37,400 చదరవు కిలోమీటర్ల నోటిఫై చేసిన అడవులు ఉన్నాయి. నోటిఫై చేసిన అటవీ పరిధికి అదనంగా 10,221 చదరవు కిలోమీటర్ల గ్రీన్ కారిడార్ ఉంది. చెరువు తీరాలు, ఇనిస్టిట్యూషన్ ల్యాండ్స్, పంచాయతీ ల్యాండ్స్ లో కూడా అటవీకరణను ప్రోత్సహించాల్సి ఉంది. గుంటూరు, కర్నూలు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో అటవీ పరిధి తక్కువగా ఉంది. ఇక్కడ అడవులు పెంచేందుకు కృాఎషి చేయాల్సి ఉంది.

# పేదవాడికి న్యాయం జరిగేలా ఏపీ ల్యాండ్ గ్రాబింగ్ చట్ట సవరణ

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: గత ప్రభుత్వ హయాంలో జరిగిన ల్యాండ్ గ్రాబింగ్ అంశం వునరావృాఎతం కాకుండా ఉండేందుకై పేదవాడికి న్యాయం జరిగేలా ఏపీ ల్యాండ్ గ్రాబింగ్ చట్టాన్ని సవరించనున్నట్లు రాష్ట్ర రెవిన్యూ, రిజిస్ట్రేషన్లు , స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అద్యక్షతన రాష్ట్ర సచివాలయంలో జరిగిన జిల్లా కలెక్టర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1982 ఏపీ ల్యాండ్ గ్రాబింగ్ యాక్టును అనుసరించి ఉండేందుకై పేదవాడికి న్యాయం జరిగేలా ఏపీ ల్యాండ్ గ్రాబింగ్ చట్టాన్ని సవరించనున్నట్లు రాష్ట్ర రెవిన్యూ, రిజిస్ట్రేషన్లు , స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అద్యక్షతన రాష్ట్ర సచివాలయంలో జరిగిన జిల్లా కలెక్టర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1982 ఏపీ ల్యాండ్ గ్రాబింగ్ యాక్టును అనుసరించి గుజరాత్ రాష్ట్రంలో కఠినమైన నియమ నిబంధనలు, జరిమానాలను రూపొందించడం జరిగిందన్నారు. పేద వాడికి ఎటు వంటి అన్యాయం జరుగకుండా ఉండేందుకై వాటి కంటే మరింత కఠినమైన నియమ నిబంధనలు, జరిమానాలతో ఏపీ ల్యాండ్ గ్రాబింగ్ యాక్టును ను సవరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. గత ప్రభుత్వ పాలనలో దాదావు తొమ్మిది లక్షల ఎకరాల ఎస్సైన్డు భూములను ఫ్రీ హోల్డుగా మార్చడమే కాకుండా దాదావు 25 వేల ఎకరాలను రిజిస్ట్రేషన్ కూడా చేయించుకోవడం జరిగిందన్నారు. ఈ అంశంపై జిల్లా కలెక్టర్లు అంతా ప్రత్యేక దృాఎష్టి సారించి సామాన్య మానవుడికి న్యాయం జరిగే విధంగా ఈ వ్యవస్థను గాడిలో పెట్టాలని ఆయన కోరారు.

ముఖ్యమంత్రి తో పాటు పలువురు మంత్రుల వద్దకు వచ్చే విజ్ఞప్తుల్లో 80 శాతం పైగా రెవిన్యూకు సంబందించినవే అన్నారు. ప్రజల హక్కులను కాపాడే విధంగా రెవిన్యూ శాఖను ప్రక్షాళన చేయాలని, అధికారుల అంతా చట్టానికి లోబడి పనిచేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కోరుకుంటున్నారన్నారు. గత పాలకులు చేసిన అరాచకాలు బయట పడకుండా మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఫైళ్లను ధగ్గం చేయడం జరిగిందన్నారు. మదనపల్లి వెళ్లిన రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియాకు కుప్పలు తెప్పలుగా విజ్ఞాపనలు రావడమే గత ప్రభుత్వం చేసిన కుంభకోణాలకు నిదర్శనం అన్నారు.

గత ముఖ్యమంత్రి ఫొటోల పిచ్చితో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ పాస్ పుస్తకాలపై తమ పొటోలను ముద్రించుకోవడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం ప్రారంభించిన రీ-సర్వేను కొనసాగించినా, నిలువుదల చేసినా సమస్యలు ఎన్నో ఎదురవుతున్నాయని, ఈ విషయంలో గ్రామ సదస్సుల నిర్వహించి సమస్యల పరిష్కారానికి కృాఎషి చేసేందుకు జిల్లా కలెక్టర్లు అంతా ప్రత్యేక దృాఎష్టి సారించాలన్నారు. రాష్ట్రంలో 77 లక్షల సరిహద్దుల రాళ్లు ఉన్నాయని, వాటిని కూడా సద్వినియోగం చేసుకునే విధంగా ప్రణాళికా బద్దంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్లను ఆయన కోరారు.

# వాలంటీర్లూ.. అపోహలొద్దు!

● ఇచ్చిన మాటకు ఎన్డీయే కట్టుబడే ఉంది ● మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వాలంటీర్ల వ్యవస్థపై తెలుగుదేశం పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడే ఉందని సాంఘిక సంక్షేమ శాఖామంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి వెల్లడింరచారు. వాలంటీర్ల వ్యవస్థను ఎన్డీయే ప్రభుత్వం రద్దు చేయనున్నట్టు ప్రచారంలోకి వస్తున్న కథనాలను ఖండిస్తూ.. సోమవారం మంత్రి ఒక ప్రకటన విడుదల చేశారు. వాలంటీర్ల భవిష్యత్ విషయంలో ఎన్డీయే ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తుందని మంత్రి ఆ ప్రకటనలో స్పష్టం చేశారు. ఎన్నికలలో ఇచ్చిన ఉద్యోగ భద్రత హామీ, మేనిఫెస్టోలో పొందుపర్చిన అంశాల విషయంలో తెలుగుదేశం పార్టీ వెనకడుగు వేసే ప్రసక్తే లేదన్నారు. వాలంటీర్లు తమ భవిష్యత్‌పట్ల ఎలాంటి భయాందోళనలకూ గురికావాల్సిన పని లేదన్నారు. భయాందోళనలకు గురిచేసే ఎలాంటి తప్పుడు కథనాలనూ వాలంటీర్లు నమ్మవద్దని, కుట్రపూరిత కథనాలతో ఎన్డీయే ప్రభుత్వాన్ని అప్రతిష్టపాల్జేసే దుష్ట చర్యలను ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ప్రభుత్వ సేవల ముసుగువేసి.. వాలంటీర్ వ్యవస్థను రాజకీయంగా వాడుకున్నది వైసీపీ పాలకులేనని దుయ్యబట్టారు. ఏడాది కాలంగా వాలంటీర్ సేవలను రెన్యువల్ చేయకుండా దగా చేసిన గత పాలకులు.. ఇప్పుడు వాలంటీర్ల భవిష్యత్‌నూ దెబ్బకొట్టేందుకు నిరాధార, కుట్రపూరిత కథనాలను ప్రచారంలోకి తేవడం దుర్మార్గ చర్యగా అభివర్ణించారు. అంతేకాదు, ఎన్నికల సమయంలో వైసీపీ రాజకీయ ప్రయోజనాల కోసం వాలంటీర్లచేత బలవంతంగా రాజీనామలు చేయించి దగా చేసిన విషయాన్ని ఇక్కడ మర్చిపోకూడదన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అనేక విధాలుగా వాలంటీర్ వ్యవస్థకు హామీలిచ్చినా.. వైసీపీ పాలకులు మాయచేసి, రెచ్చగొట్టి రాజీనామాలు చేయించి.. వాలంటీర్ల భవిష్యత్‌ను అయోమయంలోకి నెట్టడం వెనుక గత పాలకుల కుట్ర దాగివుందన్న విషయాన్ని వాలంటీర్లు గ్రహించాలన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడివుండే తెలుగుదేశం పార్టీ.. వాలంటీర్లకు ఎలాంటి అన్యాయం చేయదంటూనే, ప్రజా ప్రభుత్వంపై అక్కసుతో వైసీపీ పార్టీ ప్రచారంలోకి తెస్తున్న నిరాధార కథనాలు నమ్మి వాలంటీర్లు భయాందోళనలకు గురికావొద్దని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పులిచింతల ప్రాజెక్టు గేట్లు ఎత్తిన అధికారులు

పల్నాడు: వరదనీరు వస్తుండటంతో పల్నాడు జిల్లాలో పులిచింతల ప్రాజెక్టు గేట్లు తెరుచుకున్నాయి. తొలుత నాలుగు గేట్లు ఎత్తిన అధికారులు.. 26,083 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. అవసరమైతే వరద ప్రవాహాన్ని బట్టి మరిన్ని గేట్లు ఎత్తేందుకు అధికారులు రెడీగా ఉన్నారు. ప్రస్తుతం ఎగువ నుంచి పులిచింతలకు 30,388 క్యూసెక్కులు వరదనీరు వస్తోంది. పులిచింతల పూర్తి నిల్వ సామర్థ్యం 45.77 టీఎంసీలు కాగా... ప్రస్తుతం ప్రాజెక్టులో 3.61 టీఎంసీల నీరు మాత్రమే ఉంది. నాగార్జున సాగర్ గేట్లు ఎత్తి సాగర్ నుంచి లక్ష క్యూసెక్కులకు పైగా నీటిని వదిలారు. ఇవాళ రాత్రి అది పులిచింతల ప్రాజెక్టుకు చేరుకోనుంది. అప్పటికి మరికొన్ని గేట్లు ఎత్తేందుకు అధికారుల ప్రణాళికలు రూపొందించారు. పులిచింతల దిగువ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచించారు. వరద ఇంకా పెరిగే అవకాశం ఉండటంతో ఆ మేరకు అధికారులు సిద్ధమయ్యారు. ప్రాజెక్టులో నీటి నిల్వ లేనప్పటికీ భారీ వరద దృాఎష్ట్యా అధికారులు గేట్లు ఎత్తారు. శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టులకు భారీగా ఇన్ ఫ్లో ఉంది. వరద ఇంకా కొనసాగే అవకాశం ఉండటంతో ఆ ప్రాజెక్టుల నుంచి పులిచింతలకు నీరు రానుంది.



# సెక్యూరిటీ తగ్గించారంటూ హైకోర్టును ఆశ్రయించిన జగన్

- తనకు సీఎం హెూదాలో ఇచ్చే భద్రత కావాలన్న జగన్
- ఇప్పుడు కూడా అదే రీతిలో సెక్యూరిటీ కల్పించాలంటూ జగన్ పిటిషన్

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: తనకు వ్యక్తిగత భద్రత తగ్గించారంటూ వైసీపీ అధినేత జగన్ ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. తనకు ముఖ్యమంత్రిగా ఉన్నప్పటి సెక్యూరిటీని కొనసాగించేలా ఆదేశాలు ఇవ్వాలంటూ జగన్ పిటిషన్ దాఖలు చేశారు. కూటమి ప్రభుత్వం ఏకపక్షంగా తన భద్రతను తొలగించిందని, తనను అంతమొందించే లక్ష్యంతోనే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని జగన్ తన పిటిషన్ లో ఆరోపించారు. తనకు ప్రాణహాని ఉన్న విషయాన్ని పరిశీలించకుండానే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం తగదని పేర్కొన్నారు.
అయితే, జగన్ కు భద్రత తగ్గించారన్న వాదనలను పోలీసు శాఖ, రాష్ట్ర ప్రభుత్వం కొట్టిపారేశాయి. నిబంధన మేరకే జగన్ కు భద్రత కేటాయించామని ప్రభుత్వ వర్గాలు స్పష్టం చేశాయి. జగన్ కు జడ్ ప్లస్ సెక్యూరిటీ కొనసాగుతుందని తెలిపాయి.
ముఖ్యమంత్రి హోదాలో ఉన్నప్పుడు అదనంగా కల్పించే భద్రతనే ఇప్పుడు తగ్గించామని పోలీసు శాఖ వెల్లడించింది. జగన్ కు ఇప్పుడు సీఎం హోదా భద్రత ఇవ్వడం కుదరదని అధికారులు తేల్చిచెప్పారు. కాగా, జూన్ 3వ తేదీ నాటికి తనకు 900 మంది పోలీసులతో భద్రత ఉండేదని, ఇప్పుడు కూడా అదే భద్రత కావాలని జగన్ తరఫు న్యాయవాదులు పేర్కొన్నారు. జగన్ కు కేటాయించిన బుల్లెట్ ప్రూఫ్ వాహనం కూడా సరిగా లేదని తెలిపారు.

## గత ప్రభుత్వ ఐదేళ్ల విధ్వంస పాలనతో

# అందరూ నష్టపోయారు

- ఇసుక దోపిడిపై సీఐడీ విచారణ
- ప్రతి నీటి బొట్టును మనం వినియోగించుకోవాలి
- తక్కువ నీటి వినియోగం, ఎక్కువ దిగుబడిని ఇచ్చే పంటలను ప్రోత్సహించాలి
- ప్రతి ఎకరాకు నీరు అందాలి, అదే మన లక్ష్యం
- నదుల అనుసంధానం జరగాలి
- జిల్లా కలెక్టర్ల సమావేశంలో జలవనరుల శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: నిర్దేశించుకున్న లక్ష్యాలకు అనుగుణంగా అందరూ ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. సోమవారం వెలగపూడి సచివాలయంలో నిర్వహించిన జిల్లా కలెక్టర్ల సదస్సులో సీఎం మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన వివిధ అంశాలపై దిశానిర్దేశం చేశారు. మనం తీసుకునే నిర్ణయాల వల్ల వ్యవస్థలే మారే పరిస్థితి ఉంటుంది. మంచి నిర్ణయాలు తీసుకుంటే భవిష్యత్తు తరాలకు మేలు జరుగుతుంది. మనమంతా కష్టపడితే 2047 నాటికి ప్రపంచంలోనే మనం నంబర్ వన్గా ఉంటాం. ఈ కలెక్టర్ల సదస్సు చరిత్ర తిరగరాయబోతోంది. ప్రజావేదికలో ఆనాటి సీఎం కలెక్టర్ల సదస్సు పెట్టి కూలగొట్టేశారు. విధ్వంసంతో పాటు పనిచేసే అధికారులను పక్కనబెట్టారు.. బ్లాక్ మెయిల్ చేశారు. బ్రాండ్ ఏపీని దెబ్బతీసేలా గత ఐదేళ్ల పాలన సాగింది. ఒకప్పుడు ఆంధ్రా అధికారులంటే దిల్లీలో ఒక గౌరవం ఉండేది. ఇప్పుడు చులకన భావం కలిగే పరిస్థితిని తీసుకొచ్చారు. రాష్ట్ర పునర్నిర్మాణానికి అధికారులంతా అంకితం కావాలి అని చంద్రబాబు పిలుపునిచ్చారు.

**ప్రతి ఎకరాకు నీరు అందాలి. అదే మన లక్ష్యం.,.**
గత ప్రభుత్వ ఐదేళ్ల విధ్వంస పాలనతో అన్ని వ్యవస్థలు దెబ్బతిన్నాయని వెల్లడించారు. మొత్తంగా రాష్ట్రంలోని 26 జిల్లాల్లో 4 కోట్ల ఎకరాల ఆయకట్టు ఉందని,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 5 ముఖ్య నదులైన కృష్ణా, గోదావరి, పెన్నా, నాగావళి, వంశధారలున్నాయి. 35 చిన్న నదులున్నాయి. అదే విధంగా 38,422 మైనర్ ఇరిగేషన్ వనరులున్నాయని తెలిపారు. రిజర్వాయర్లు, చెరువులను నింపేందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలి:ప్రస్తుత వర్షాకాల/ వరద సీజన్ లో ముందుగా వరద నీటిని వృథా కాకుండా మనం రిజర్వాయర్లను, చెరువులను నింపేందుకు సీఈలు, ఎస్ఈలతో సమీక్షించాలన్నారు. వరద నీటిని ఒడిసిపట్టి తక్షణమే ఎగువన ఉన్న రిజర్వాయర్లను నింపాల్సిన అవసరం ఉందని, ఒక్క చుక్క నీటిని కూడా వృథా చేయకూడదు. నీరు సముద్రం పాలు కానీయకూడదని, ప్రతి నీటి బొట్టును మనం వినియోగించుకోవాలని సూచించారు. తక్కువ వ్యయంతో పూర్తయ్యే ఎత్తిపోతల పథకాలను పునరద్ధరించేందుకు వాటిపై సమీక్ష చేయాలన్నారు. . తక్కువ నీటి వినియోగం, ఎక్కువ దిగుబడిని ఇచ్చే పంటలను ప్రోత్సహించేలా వ్యవసాయ శాఖతో కలిసి పనిచేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఏ ఒక్క వ్యక్తి తప్పు చేసినా, విఫలం అయినా ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందన్నారు.

**రైతులకు సాగు ఖర్చు తగ్గించి ఆదాయం పెంచాలి...** భూసార పరీక్షలను గత ప్రభుత్వం విస్మరించిందని తెలిపారు. ...మళ్లీ భూసార పరీక్షలు చేసి పోషకాలు అందించాలన్నారు. పాడి, ఆక్వా రంగాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. . ఇంకా ఆయన ఏమన్నారంటే... రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయానికి ప్రాధాన్యతివ్వాలి. గతంలో పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయానికి ప్రోత్సాహం అందించాం. 20 లక్షల హెక్టార్లకు ప్రకృతి వ్యవసాయ సాగును పెంచాలి. ఆహార అలవాట్లలో మార్పులు వచ్చాయి. హై ప్రొటీన్స్ కు జనం అధిక ప్రాధాన్యం ఇస్తుండటంతో ఎక్కువ డిమాండ్ ఉంటోంది. కేంద్రం కూడా క్లస్టర్ విధానం తీసుకొస్తోంది. హార్టికల్చర్, అగ్రికల్చర్ విధానంలో మరిన్ని మార్పులు తీసుకురావాలి. పాల డైరీలు వ్యవసాయ భూమి లేని వారికి ఆదాయం పెంచుకోవడానికి బాగా ఉపయోగపడుతంది. సాగుకు అయ్యే ఖర్చును తగ్గిస్తే రైతులకు నష్టాలు నివారించగలుగుతాం. అన్ని శాఖలు టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి. 2014-19 మధ్య రైతులకు ఉచితంగా భూసార పరీక్షలు నిర్వహించి ఉచితంగా పోషకాలు అందించాం. కానీ గత ప్రభుత్వం అన్నింటినీ మరుగున పడేసింది. చేపలకు ప్రపంచంలో ఎక్కువ డిమాండ్ ఉంది. ప్రతి ఒక్కరూ చేపలను ఆహారంలో తీసుకుంటున్నారు...మరింత ప్రమోట్ చేయాలి. ప్రజల ఆదాయం పెంచే మార్గాలను అన్వేషించాలి. ఇన్ పుట్, బీమా, మార్కెట్ లింకింగ్ కల్పించాలి. అడవులు అంటే పవన్ కళ్యాణ్ కు చాలా ఇష్టం. అడవుల విస్తీర్ణం పెంచాలి. కొండ ప్రాంతాల్లో ట్రెంచస్, చెక్ డ్యాములు నిర్మించాం. ఇలాంటి జాగ్రత్తలు లేకపోవడం వల్లే కేరళలో విపత్తు సంభవించిందిని వెల్లడించారు.

**ఇసుక దోపిడిపై సీఐడీ విచారణ...** ఇసుక, మైనింగ్ వ్యవహారాల్లో ఇబ్బందులు తొలగించాలని అధికారులకు సీఎం సూచించారు. ఉచిత ఇసుక విధానం అమల్లో ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. కేవలం ఇసుక తవ్వకం, రవాణాకే ఛార్జీలు వసూలు చేయాలి. రవాణా ఛార్జీలు పెరగకుండా అతి దగ్గరగా ఇసుక రీచ్ పెట్టాలి. ఎప్పటికప్పుడు రవాణా ధర ప్రజలకు తెలియాలి. అధికారులెవరైనా సరైన నిర్ణయం తీసుకోకపోతే వారిని అక్కణ్నుంచి తప్పిస్తా.సచివాలయంలో ఇసుక బుకింగ్ చేస్తే రవాణా ఛార్జీలే చెల్లించేలా ఉండాలి. ఇసుక రీచ్ నుంచి ఇంటి వరకు తక్కువ ఛార్జీతో ఇసుక వచ్చేలా ఉండాలి. ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా వ్యవహరించవద్దు. సహజ వనరుగా వచ్చిన ఇసుకను ఇష్టానుసారంగా దోపిడీ చేశారు. సుప్రీం కోర్టు చెప్పినా మభ్యపెట్టే ప్రయత్నం చేశారు. ఇసుక విషయంలో చాలా అక్రమాలు జరిగాయి. వాటిపై సీఐడీ విచారణ చేస్తున్నాం. అని చంద్రబాబు అన్నారు.



## మత్స్యకారుల పడవలకు

# శాటిలైట్ కమ్యూనికేషన్

- రాబోయే 3 నెలల్లో 4,500 పడవలకు ఏర్పాటు
- కలెక్టర్ల సదస్సులో మత్స్యశాఖ కార్యదర్శి బాబు ఏ.



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: సచివాలయం: మత్స్యకారులకు ఉపయోగపడేలా చేపలవేటకు ఉపయోగించే పడవలకు శాటిలైట్ కమ్యూనికేషన్, ట్రాకింగ్ డివైజ్లను ఏర్పాటు చేస్తున్నట్లు మత్స్యశాఖ కార్యదర్శి బాబు, ఏ తెలిపారు. మత్స్యశాఖ నిర్దేశించుకున్న లక్ష్యాల గురించి ఆయన సచివాలయంలో జరిగిన కలెక్టర్ల సదస్సులో వివరించారు. చేపల వేటకు వెళ్లే మత్స్యకారులకు ఉపయోగపడేలా ఇస్రో సహకారంతో వారి పడవలకు శాటిలైట్ కమ్యూనికేషన్ వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. దీనివల్ల మత్స్యకారులకు చేపలు ఏ ప్రాంతంలో ఉన్నాయి అనే సమాచారం ముందుగానే తెలిసే వీలు కలిగి చేపల వేట మరింత సులభతరమవుతుందన్నారు. చేపల వేటకు వెళ్లిన పడవ ఎక్కడ ఉంది, ఏ మార్గంలో వెళ్లింది కూడా తెలుస్తుందని, విపత్తుల సమయంలో ఇది వారికి మరింత ఉపయోగపడుతుందన్నారు. రాబోయే 3 నెలల్లో 4,500 పడవలకు ఈ డివైజ్ను ఏర్పాటు చేసి, మిగిలిన వాటికి దశలవారీగా ఏర్పాటు చేస్తామని చెప్పారు. చేపల ఎగుమతుల్లో రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉందని, ఈ రంగంలో 15 శాతం వృద్ధి సాధించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాష్ట్రంలో 10 ఫిషింగ్ హార్బర్లు నిర్మించబోతున్నామని వాటి నిర్మాణ పనులపైనా జిల్లా కలెక్టర్లు దృష్టి సారించాలని కోరారు. బాపట్లలో ఆక్వా పార్కు, పులికాట్ సరస్సులో రాయదరువు వద్ద సీ మౌత్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: పరిపాలనా పరంగా రాష్ట్రంలో సమూల మార్పు కోసమే రాష్ట్ర ప్రజలు పూర్తి రావతి, ఆగస్టు 5:మెజారీతో తమ కూటమికి అధికారాన్ని కట్టబెట్టారని, వారి ఆశలు, అభిరుచులకు అనుగుణంగా పనిచేసే ప్రభుత్వానికి జిల్లా కలెక్టర్లు అందరూ పూర్తి స్థాయిలో సహకరించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు పంచాయితీ రాజ్ శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పిలువు నిచ్చారు. సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో జరిగిన జిల్లా కలెక్టర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ పూర్తి స్థాయిలో వ్యవస్థలను ధ్వంశం చేసిందని, ధ్వంశమైనటువంటి వ్యవస్థలను అన్నింటినీ బ్రతికించేందుకు, బలోపేతం చేసేందుకు ఎన్నో ఒడిదుడులు ఎదుర్కొని అధికారంలోకి వచ్చామన్నారు. డా.బాబా సాహెబ్ అంబేద్కర్ రంచించిన బలమైన రాజ్యాంగాన్ని గత పాలకులు అన్ని విధాలుగా నిర్వీర్యం చేస్తూ ఐఏఎస్, ఐపిఎస్ వ్యవస్థను పూర్తి స్థాయిలో

## ధ్వంసమైన వ్యవస్థలను..

# బలోపేతం చేసేందుకే అధికారంలోకి వచ్చాము

- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పిఆర్ శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాన్

చిధ్రం చేశారని, ఎవరినీ పనిచేయకుండా చేశారన్నారు. ఇటు వంటి పరిస్థితుల్లో ఎంతో అనుభవజ్ఞడైన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు అనుభవం, ఆయన చేసే దిశా నిర్ధేశం, వారి సేవలు ఈ రాష్ట్రానికి ఎంతో అవసరమన్నారు. వారి అపార అనుభవాన్ని, పరిపాలనా విధానాన్ని, దక్షతను నేర్చుకునేందుకు తనతో పాటు మంత్రి వర్గం అంతా సిద్దంగా ఉందన్నారు. 2047 కల్లా భారత దేశం సూపర్ పవర్ కావాలనే లక్ష్యంలో భాగం వికసిత్ ఆంధ్రదేశ్ కూడా ముందుకు వెళ్లాలంటే జిల్లా కలెక్టర్లతో పాటు అన్ని వర్గాల ప్రజలు హకరించాలని ఆయన కోరారు. రాష్ట్ర చరిత్రలో ఇప్పటి వరకూ ఎవరూ చేయని విధంగా రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబందించి ఈ ఏడాది ఒకే రోజు రాష్ట్ర వ్యాప్తంగా 13,326 గ్రామ పంచాయితీల్లో ఉపాధి హామీ పథకం అమలుపై పలు తీర్మానాలు చేస్తూ గ్రామ పంచాయితీలను బలోపేతం చేసే దిశగా తమ ప్రభుత్వం అడుగులు వేస్తున్నట్లు తెలిపారు. అందుకు జిల్లా కలెక్టర్లు అంతా పూర్తి స్థాయిలో సహకించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. 2014-19 మధ్య కాలంలో దాదావు 10 వేల గ్రామ పంచాయితీల్లో ప్రారంభించిన ఘన వ్యర్థాల నిర్వహణ కార్యక్రమాన్ని ముందుకు తీసుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. పిఠావురం నియోజక వర్గంలో గ్రే వాటర్ మేనేజ్మెంట్ విధానం ద్వారా లిక్విడ్ వేస్టు మేనేజ్మెంట్ విధానాన్ని అధునాత పద్దతిలో పైలెట్ ప్రాజక్టుగా నిర్వహించేందుకు ప్రాధాన్యత నిస్తున్నట్లు తెలిపారు. స్వచ్ఛభారత్ మిషన్, ఇతర పథకాల క్రింద నిర్మించిన వ్యక్తి గత మరుగుదొడ్లను ఓడిఎఫ్ ప్లస్ క్రింద నిర్వహించనున్నట్లు తెలిపారు. జల్ జీవన్ మిషన్ క్రింద ప్రతి గృహానికి సురక్షిత త్రాగు నీటిని సరఫరా చేసేందుకు ఈ నెల 15 నుండి పల్స్ సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఏడాది గ్రామ పంచాయితీల్లో 5 కోట్ల 40 లక్షల ట్యాప్ కనెక్షన్లను ఏర్పాటు చేయాలనే లక్ష్యాన్ని నిర్ధేశించుకోవడం జరిగిందన్నారు. దీనావస్థలో ఉన్న గ్రామీణ రోడ్ల పరిస్థితులను మెరుగుపర్చడంతో పాటు దాదావు 4,729 కి.మి. మేర నూతన రోడ్లను ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఉందన్నారు. రాష్ట్రంలో 29.23 శాతం మేర 37,431 చదరవు కి.మి. నోటిఫైడ్ అటవీ ప్రాంతం ఉందని, ఆ ప్రాంతానికి బయట 10,221 చదరవు కి.మి. పచ్చదనం విస్తరించి ఉన్న ప్రాంతంలో పాటు చెరువు తీరాలు, కొండ ప్రాంతాలు, పంచాయితీ భూములు, పలు సంస్థల భూముల్లో కూడా పచ్చదనాన్ని అభివృద్ది పర్చేందుకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. గుంటూరు, కర్నూలు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో అటవీ ప్రాంతం చాలా తక్కువ ఉందని, ఆయా ప్రాంతాల్లో అటవీ ప్రాంతాన్ని విస్తరింపచేసేందుకు వ్యూహత్మంగా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. అందుకు గాను అటవీ ప్రాంతాలను పరిరక్షించడం, ఆక్రమణలను తొలగించడం, చట్టవ్యతిరేక కార్యక్రమాలను నియంత్రించడం తదితర చర్యలు చేపట్టేందుకు జిల్లా కలెక్టర్లు పూర్తి స్థాయిలో సహకరించాలని ఆయన కోరారు.

# ఇసుక ఉచితంగా ఇస్తున్నాం

- గత నాలుగేళ్లలో అక్రమ తవ్వకాలు యథేచ్ఛగా జరిగాయి
- కలెక్టర్ల సదస్సులో గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: రాష్ట్రంలో ప్రజలకు ప్రభుత్వం ఉచితంగా ఇసుక ఇస్తోందని, ఈ విషయాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా జిల్లా కలెక్టర్లకు సూచించారు. జిల్లా కలెక్టర్ల సదస్సులో ఆయన గనుల శాఖ గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తూ జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. ఇసుక తవ్వకాలు అనేది ప్రభుత్వానికి పెద్ద సవాల్గా మారిందన్నారు. ఉచిత ఇసుక విధాన నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. ప్రభుత్వం ప్రజలకు ఇసుకను పూర్తీ ఉచితంగా ఇస్తోందని చెప్పారు. దీనిపట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఇసుక రవాణ కోసం కొంత అధనవు ఖర్చు అవుతున్నప్పటికీ అది నామమాత్రమేనని చెప్పారు. ప్రజలకు ఎక్కడా కూడా ఇసుక కొరత లేకుండా ఇసుక లభ్యత ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇసుక స్టాక్ యార్డుల్లో దాదావు 33 లక్షల టన్నుల ఇసుక లభ్యత ఉందని చెప్పారు. ఇసుక కోసం వస్తున్నవారు నిజంగా ఇసుక అవసరమున్నవారా లేదా అనే విషయాలు పరిశీలించాలన్నారు.

**గత నాలుగేళ్లలో అక్రమ తవ్వకాలు యథేచ్ఛగా సాగాయి..** గత నాలుగేళ్ల కాలంలో రాష్ట్రంలో ఇసుక అక్రమ తవ్వకాలు యథేచ్ఛగా సాగాయని ముఖేష్కుమార్ మీనా అన్నారు. చివరకు ఈ అక్రమ తవ్వకాల విషయంలో సుప్రీం కోర్టు కూడా జోక్యం చేసుకోవాల్సి వచ్చిందన్నారు. సుప్రీం కోర్టుకు కూడా తప్పుడు నివేదికలు ఇచ్చారని అలాంటి అధికారులపైన చర్యలు తీసుకుంటున్నామని, ఇటీవలే ఒక అధికారిని సస్పెండ్ చేశామని చెప్పారు. కలెక్టర్లు కూడా అక్రమ ఇసుక తవ్వకాలు, గనుల అక్రమ తవ్వకాలపైన దృష్టి సారించి అక్రమ తవ్వకాలు, రవాణ అరికట్టడానికి కఠినంగా వ్యవహరించాలన్నారు. ఏపీ ప్రాంతాల్లో ఖనిజాల అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయనేది గుర్తించామని, దాని ప్రకారం సత్వర చర్యలకుపక్రమించాలని ముఖేష్ కుమార్ మీనా అధికారులకు సూచించారు.

## సచివాలయాల్లో

# ఇసుక బుకింగ్ సదుపాయం

- వినియోగదారుడు అక్కడే డబ్బులు చెల్లించాలి
- రీచ్ నుంచి ఇంటికి ఇసుక తీసుకెళ్లడానికి రవాణా ఛార్జీలు కూడా సచివాలయాల్లోనే చెల్లింపు
- ఇసుక సామాన్యుడి హక్కు
- ఇసుక అక్రమాలపై సీబీసీఐడీ దర్యాప్తు చేయిస్తాం
- కలెక్టర్ల సదస్సులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ఇసుక కావాల్సిన వినియోగదారులు తమ ప్రాంతంలోని సచివాలయంలో ఇసుక బుక్ చేసుకునే విధానం తీసుకొస్తున్నట్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. సచివాలయంలో జరిగిన కలెక్టర్ల సదస్సులో గనుల శాఖ ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్పై మాట్లాడుతూ ఈ విషయం చెప్పారు. ఇసుక ప్రకృతి ప్రసాదించిన సహజ వనరు అని, అది సామాన్యుడి హక్కు అని, దాన్ని ఎవరికి వారు ఇష్టానుసారం దోచుకోవడాన్ని తమ ప్రభుత్వం సహించదన్నారు. సామాన్యులందరికీ ఇసుక ఉచితంగా లభించేలా పూర్తీ పారదర్శకత పాటించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇసుక కావాల్సిన వినియోగదారులు ఇకపైన తనకు ఎంత ఇసుక కావాలో తమ ప్రాంతంలోని సచివాలయంలోనే బుకింగ్ చేసుకునే విధానం తీసుకొస్తున్నామని, ఇసుక రీచ్ నుంచి తన ఇంటికి ఇసుక తీసుకెళ్లడానికి రవాణ ఛార్జీలు కూడా సచివాలయంలోనే చెల్లించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రీచ్ నుంచి ట్రక్కులో ఇసుక వినియోగదారుడి ఇంటికి చేరిన తరువాత, వినియోగదారుడు తనకు ఇసుక చేరిందని చెప్పిన తరువాతే ఆ రవాణ ఖర్చులు ఆ ట్రక్కు యజమానికి రిలీజ్ చేసేలా పద్ధతి తీసుకొస్తామన్నారు. ఇసుక తీసుకెళ్లడానికి ఉపయోగించే ట్రక్కులన్ని కూడా ప్రీపెయిడ్ టాక్సీల తరహాలో ఊబరైజేషన్ చేస్తామని చెప్పారు. రేట్లు కూడా స్టండర్డైజేషన్ చేస్తామన్నారు. పేదలకు, సామాన్యులకు చెందాల్సిన ఇసుక పక్కదారి పట్టించే ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇసుకలో ఉదాసీనంగా వ్యవహరించి ప్రభుత్వానికి చెడ్డపేరు తేవద్దని ఆయన అధికారులకు సూచించారు. **తప్పు చేసినోళ్లు తప్పించుకోలేరు..** గత ప్రభుత్వ హయాంలో ఇసుక అక్రమాలు యథేచ్ఛగా జరిగాయని చివరకు సుప్రీం కోర్టుకు చెప్పినా సరే భయపడని స్థితికి వచ్చారన్నారు. తప్పు చేసినవాళ్లు ఎవరూ కూడా తప్పించుకోలేరని, టెక్నాలజీ ద్వారా ఇన్వెస్టిగేషన్ చేస్తే ఎవ్వరూ తప్పించుకోలేరని సీఎం చెప్పారు. అధికారులు కూడా సుప్రీం కోర్టు అడిగిన దానికి ఎలాంటి దాపరికాలు లేకుండా నిష్పక్షపాతంగా నిజాలు తెలియజేయాలని సూచించారు. ఇసుక అక్రమాలపై సీబీసీఐడీ దర్యాప్తు చేయిస్తామన్నారు. ఖనిజ సంపద ప్రభుత్వానికి ఒక ఆదాయ వనరు అని అందులో అక్రమాలకు తావు లేకుండా చూడాలని ఆయన అధికారులకు సూచించారు.

## కలెక్టర్ల సమావేశంలో

# ఉన్నతాధికారుల అభిప్రాయాలు, సమీక్ష

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: చంద్రన్న సంచార రథం కార్యక్రమం ద్వారా పీహెచ్సీ వైద్యులతో గృహ వైద్యసేవలు.. ఎం. కృష్ణబాబు, ఐఏఎస్, రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని హెల్త్, మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ పరిస్థితి గురించి వివరించారు. మెటర్నల్ మోర్టాలిటీ రేషియో, డెలివరీలు, జననాల వివరాలు వెల్లడించారు. జిల్లాల్లో ఎంసీహెచ్ సర్వీసులు, కమ్యునికేబుల్ డిసీజెస్ అంశాలపై కలెక్టర్లు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. 2027 నాటికి టీబీ నోటిఫికేషన్ 100 శాతం, 2027 నాటికి ఫైలేరియా జీరో కేసులు, 2027 నాటికి లెప్రసీ జీరో కేసులు లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామన్నారు. ఆస్పత్రుల్లో అన్ని మందులు అందుబాటులో ఉంచామని, 13వ తేదీన ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబోతున్నామన్నారు. ఎన్సీడీ మేనేజ్ మెంట్, కార్డియాక్ కేర్, ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ గురించి వెల్లడించారు.

చంద్రన్న సంచార రథం కార్యక్రమం ద్వారా పీహెచ్సీ వైద్యులను గృహ వైద్యసేవలకు పంపిస్తున్నామని, దీనికి ముందు ట్రేస్ చేసిన పిల్లలను పరిశీలించడం, వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. కె. కన్నబాబు,, సాంఘిక సంక్షేమశాఖ కార్యదర్శి, గిరిజన సంక్షేమం, పంచాయతీరాజ్ శాఖ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ప్రి మెట్రిక్ హాస్టల్స్, పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్, రెసిడెంట్ స్కూల్స్ సంఖ్యా వివరాలు వెల్లడించారు. అలాగే 2023 24 ఏడాదికి సంబంధించి అకడమిక్ పెర్ఫార్మెన్స్, 2023 24 ఏడాది అడ్మిషన్లను వివరించారు. ప్రభుత్వ స్కూల్స్, హాస్టల్స్ లో చేపడుతున్న కార్యక్రమాలు, అమలు చేస్తున్న పథకాలను వెల్లడించారు. పి. భాస్కర్, జీఏడీ సర్వీసెస్ అదనపు బాధ్యతలు, ఈడబ్ల్యూఎస్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని బీసీ వెల్ఫేర్ స్థితిగతుల గురించి వివరించారు. ప్రి మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ హాస్టళ్ల వివరాలను తెలిపారు. కె. హర్షవర్ధన్, మైనార్టీ సంక్షేమశాఖ కార్యదర్శి మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ మొత్తం జనాభా 493.87 లక్షలు కాగా వీరిలో 43.46 లక్షలు మైనార్టీలు ఉన్నారన్నారు.

ఎ. సూర్యకుమారి, మహిళా, శిశు సంక్షేమం, దివ్యాంగుల సంక్షేమ కార్యదర్శి మాట్లాడుతూ.. 18 ఏళ్లు నిండక ముందే జరుగుతున్న బాల్య వివాహాలపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. . జన రద్దీ ఉండే బస్టాండులు వంటి ప్రాంతాల్లో తల్లులు పిల్లలకు పాలిచ్చే కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు సిద్ధార్థ్ జైన్, పౌర సరఫరాల శాఖ కమిషనర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని పౌర సరఫరాల శాఖ విధి విధానాలను వెల్లడించారు. ఇన్ఫార్మ్, రిఫార్మ్, పెర్ఫార్మ్ విధానంలో టైమ్, క్వాలిటీ, క్వాంటిటీ లక్ష్యాలను పెట్టుకుని ముందుకు వెళ్తున్నట్టు తెలిపారు. సరసమైన ధరలకే రైతు బజార్లలో బియ్యం, కందిపప్పు విక్రయాలు ప్రారంభించామన్నారు. పంటల ఉత్పిత్తి పెరిగేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు.

## అడవుల

# విస్తీర్ణం పెంచండి

- రూ.13.5 కోట్లతో జిల్లాలో సీడింగ్ కార్యక్రమం
- అటవీశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి. అనంతరామ్

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: అడవుల విస్తీర్ణం పెంపు దిశగా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని అటవీశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి. అనంతరామ్ కోరారు. సచివాలయంలో జరిగిన కలెక్టర్ల సదస్సులో ఆయన మాట్లాడుతూ అడవుల విస్తీర్ణం పెంచాల్సిన ఆవశ్యతకత గురించి వివరించారు. గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా గతంలో మొక్కలు నాటే కార్యక్రమం జరిగేదని, గత నాలుగేళ్లుగా రాష్ట్రంలో ఇది జరగలేదని తెలిపారు. ఇప్పుడు మళ్లీ మొక్కలు నాటే కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించాలన్నారు.

అలాగే వనం-మనం, నీరు చెట్టు, వనం పిలుస్తోంది లాంటి కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేట్టాలన్నారు. రాష్ట్రంలో హరిత ఛత్రం (గ్రీన్ కవర్) విస్తరించడానికి కావాల్సిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. అడవులు పెంచే చర్యల్లో భాగంగా రూ.13.5 కోట్లతో విత్తనాలు వెదజల్లే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ప్రతి జిల్లాలో 50 లక్షల విత్తనాల సీడింగ్ పనులు చేపట్టే కార్యక్రమాలను కలెక్టర్లు పర్యవేక్షించాలన్నారు.

# ఈ-పంటలో పంట డిజిటల్ రికార్డింగ్

- 10 లక్షల మందికి కౌలు రైతు గుర్తింపు కార్డులిస్తున్నాం
- రాబోయే 5 ఏళ్లలో 20లక్షల హెక్టార్లలో ప్రకృతి సేద్యం
- కలెక్టర్ల సదస్సులో వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాజశేఖర్

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ఈ-పంట నమోదు కార్యక్రమంపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ల సదస్సులో వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి. రాజశేఖర్ సూచించారు. ఈ-పంట నమోదులో ఈ సారి నేరుగా రైతులు సాగు చేస్తున్న పొలం వద్దకే వచ్చి వారు సాగు చేస్తున్న పంటను డిజిటల్ రికార్డింగు చేస్తున్నామని తెలిపారు. దీనివల్ల నిజంగా పొలంపైన సాగు చేస్తున్న రైతుకు లబ్ధి చేకూరుతుందన్నారు. కౌలు రైతులకు లబ్ధి చేకూరేలా చేపట్టిన ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించే బాధ్యత జిల్లా కలెక్టర్లపైనే ఉందని చెప్పారు. ఈ-పంట డిజిటల్ రికార్డింగు వల్ల 90 శాతం కౌలు రైతులకు లబ్ధి చేకూరే అవకాశముందన్నారు. 10లక్షల మంది కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా వస్తున్న వాతావరణ మార్పులు వ్యవసాయరంగానికి ప్రతికూలంగా మారతున్నాయని చెప్పారు. కొన్ని చోట్ల రైతులు కేవలం ఒకే పంటకు పరిమితమవుతున్నారని అలాంటి రైతులను గుర్తించి వారిని రెండు, మూడు పంటలు వేసే దిశగా ప్రోత్సహించాలన్నారు. ఇప్పటికీ రాష్ట్రంలో 62 శాతం మంది వ్యవసాయంపైన ఆధారపడుతున్నారని వివరించారు. గత ఐదు సంవ త్సరాల్లో వ్యవసాయరంగం ఆశాజనకంగా లేదని, వ్యవసాయ ఉత్పత్తి పడిపోయిందని, వ్యవసాయ ఉత్పత్తి శాతం పెరిగేలా చేయడంలో జిల్లాలో కలెక్టర్లు కీలక పాత్ర పోషించాలని సూచంచారు.



ఆయా జిల్లాల్లో పంటల సాగు విస్తీర్ణం పెంచడానికి ఏం చేయాలి, ఉత్పత్తులు ఎలా పెంచాలి అనే దానిపై దృష్టి పెట్టాలన్నారు. ఆ జిల్లాలో లేదా ఇతర ప్రాంతాల్లో కొంతమంది రైతులు ఆచరిస్తున్న మంచి వ్యవసాయ పద్దతులను గుర్తించి వాటిని మిగిలిన రైతులూ పాటించేలా చేయాలని చెప్పారు. రాష్ట్రంలో ప్రకృతి సేద్యాన్ని బాగా ప్రోత్సహించాలని ముఖ్యమంత్రి లక్ష్యంగా పెట్టుకున్నారని, ప్రకృతి సాగును ప్రోత్సహించే చర్యలపై కలెక్టర్లు దృష్టి పెట్టాలన్నారు. రాబోయే ఐదు సంవత్సరాల్లో 20 లక్షల హెక్టార్లను ప్రకృతి సేద్యంలోకి తీసుకురావాలనేది ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రాష్ట్రంలో సహకారబ్యాంకులో పూర్తి స్థాయి ఆన్లైన్ సేవలు అందుబాటులోకి తీసుకొస్తున్నామని చెప్పారు.

రెండవ ప్రపంచ యుద్ధం 1సెప్టెంబర్1939 నుండి 2 సెప్టెంబర్ 1945 వరకు జరిగింది. ఈ రెండవ ప్రపంచ యుద్ధంలో అమెరికా జపానుపై లిటిల్ బాయ్ గా పేరు పెట్టబడిన మొదటి అణుబాంబును ఆగస్ట్6,1945 ఉదయం 8:15 గంటలకు, హిరోషిమాపైన,ఫ్యాట్ మ్యాన్ పేరుగల రెండవ అణుబాంబు 9వ తేదీ 11:02 గంటలకు నాగసాకి పైన పడవేసింది. అప్పటి నుండి 6వతేదీను హిరోషిమా దినంగా, 9వ తేదీని నాగసాకి దినంగా పిలుస్తున్నారు. ఇది మానవాళి చరిత్రలో మచ్చగా మిగిలిపోయింది. జపాన్ ఈ యుద్ధంలో తీవ్రంగా నష్టపోయింది. జపానులో అభము శుభము ఎరుగని ప్రజలు వేల సంఖ్యలో మరణించారు. హిరో షిమాలో సుమారుగా 1,40,000 మంది, నాగసాకిలో 2,46,000 మంది మరణించారు. ఈ రెండు నగరాలలో పేలుళ్ల తర్వాత సహాయం అందించడానికి నగరాల్లోకి ప్రవేశించిన వారిలో కొందరు రేడియేషన్ కారణంగా మరణించారు. ఐదు నుండి ఆరు సంవత్సరాల తరువాత కూడా ప్రాణాలతో బయటపడిన వారిలో లుకేమియా, రొమ్ము, ఊపిరితిత్తుల క్యాన్సర్లతో అనేక మంది చనిపోయారు. అణ్వాయుధాలు అపారమైన పేలుడు శక్తిని

## అమెరికా చేసిన పాపం జపాను పాలిట శాపం

ఉత్పత్తి చేస్తాయి. లిటిల్ బాయ్ యురేనియంతోను తయారుచేసిన కేంద్రకవిచ్ఛత్తి బాంబుకాగా,ఫ్యాట్ మ్యాన్ ప్లుటోనియంతో తయారుచేసిన ఒక ఇంప్లోషన్ విచ్ఛిత్తి బాంబు. హిరోషిమాపై వేసిన బాంబులో 64కిలోల యురేనియంని ఉపయోగించారు. ఇది విడుదల చేసిన శక్తి 64కిలో టన్నుల సాంప్రదాయ టి.యన్.టి విడుదల చేసిన శక్తికి సమానం. ఈ పేలుడు అపారమైన వేడిని ప్రాణాంతక అయానీకరణ రేడియేషన్ ను ఉత్పత్తి చేసింది. ఇది సృష్టించిన ఉష్ణ ప్రసరణ ప్రవాహాలు దుమ్ము ఇతర శిధిలాలను గాలిలోకి లాగి, పుట్టగొడుగు ఆకారపు మేఘాన్ని సృష్టించాయి. రేడియోధార్మిక శిధిలాలు వాతావరణంలోకి ఎత్తైన గాలుల ద్వారా తీసుకు వెళ్లబడ్డాయి.తరువాత రేడియో ధార్మిక పతనంగా భూమిపై స్థిరపడ్డాయి.అణుబాంబులు అపారమైన పేలుడు శక్తిని ఉత్పత్తి చేస్తాయి. ఈ బాంబులు రేడియో ధార్మిక మూలకాలైన యురేనియం, ఫ్లుటోనియంతో తయారుచేస్తారు. ఇవి కేంద్రక విచ్ఛత్తి లేదా కేంద్రక సంలీనం చేయడం ద్వారా శక్తిని విడుదల చేస్తాయి.వీటి తయారీలో ఉపయోగించిన సూత్రం ప్రపంచ ప్రఖ్యాత గాంచిన శాస్త్రవేత్త ఆల్బర్ట్ ఐనిస్టీన్ రూపొందించారు. అణు బాంబులను మాత్రం ఆయన తయారు చేయలేదు. ఒట్టహాన్ అనే శాస్త్రవేత్త కనుగొన్నాడు. జపాన్ ఆసియాలో తన సామ్రాజ్యాన్ని విస్తరించడం అమెరికా సహించ లేకపోయింది. తన కంటే ఎక్కువ శక్తి గల దేశంగా జపాన్ బలపడి పోతుందేమోనన్న ఆందోళన, భయం అమెరికాకి ఉంది. దీనితో పాటుగా మిత్ర దేశమైన చైనాకు అప్పటికే సైనిక సహాయాన్ని అందిస్తూ ఉంది. చైనా నుండి జపాన్ వైదొలగాలని అమెరికా కోరుకుంది. గ్రేట్ బ్రిటన్, నెదర్లాండ్స్తో పొత్తు పెట్టుకుంది.ఈ రెండింటికీ ఆగ్నేయాసియాలో జపాన్ బెదిరింపులకు గురైన కాలనీలు ఉన్నాయి. జపానుతో ప్రత్యక్షంగా యుద్ధం చేయాలని లోపల కోరికున్నప్పటికీ అప్పటి అమెరికా అధ్యక్షుడు రూజ్వెల్ట్ యునైటెడ్ స్టేట్స్ మరొక దేశంతో యుద్ధం తనంతట తానుగా ప్రారంభించదని తన దేశాల ప్రజలకు వాగ్దానం చేసున్నాడు.జపానే తనంతట తానుగా అమెరికాపై దాడి చేస్తే తప్పనిసరి పరిస్థితుల్లో జపానుపై సమరం చేయవలసి వచ్చిందని తన ప్రజలకు నమ్మించగలమనే ఒక దురాలోచనతో మంచి సమయం కోసం ఎదురు చూస్తున్నాడు. అప్పట్లో జపాన్ తన చమురు అవసరాలకు ఎక్కువుగా అమెరికాపై ఆధారపడింది. దీనిని రూజ్వెల్ట్ తనకి అనుకూలంగా మార్చుకున్నాడు. జపాన్పై చమురు నిషేధాన్ని విధించాడు. చమురు నిషేధంపై జపాన్ ప్రభుత్వం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. వారు దీనిని యుద్ధ చర్యగా భావించి 7డిసెంబర్ 1941న పెర్ల్ నౌకాశ్రయంపై ఆకస్మిక దాడిని ప్రారంభించడం ద్వారా ప్రతిస్పందించారు. ఈ దాడి యునైటెడ్ స్టేట్స్ను రెండవ ప్రపంచ యుద్ధంలోకి లాగింది.మొదటి లక్ష్యంగా హిరోషిమాని ఎంచుకోడానికి గల కారణాలు ఈ ప్రదేశంలో అమెరికా మిత్రరాజ్యాల యుద్ధ శిబిరాలు లేకపోవడం, ఈ నగరంలో జపాన్ యొక్క సైనిక దళాలు, సైనిక కర్మాగారాలు ఉండడం, ఈ నగరం జనాభా చాలా దట్టంగా ఉండడం, అంతకుముందు జరిపిన వైమానిక దాడులలో ఈ నగరం పెద్దగా దెబ్బతినక పోవడం, అణుబాంబు యొక్క శక్తిని పరీక్షించడానికి అనుకూలంగా భావించబడడం. నాగసాకిని ఎంచుకోడానికి గలకారణం అక్కడ రెండు అతిపెద్ద యుద్ధనౌకలను నిర్మించిన మిత్సుబిషి షిప్యార్డ్ ఉంది. 30జూన్1946న యు.ఎస్.ఎ డిపార్ట్మెంట్ ఆఫ్ వార్ హిరోషిమా, నాగసాకిపై జరిగిన బాంబు దాడుల అధికారిక పరిశోధన ఫలితాలను బహిరంగపరిచింది. హిరోషిమాలో 1,35,000 మంది లేదా దాని జనాభాలో సగానికి పైగా మరణించారని ఈ నివేదిక పేర్కొంది. వీటిలో అత్యధిక సంఖ్యలో బాంబు దాడి జరిగిన వెంటనే సంభవించాయని 1,95,000 జనాభా కలిగిన నాగసాకిలో 64,000 మంది మరణించారని తెలిపింది. హిరోషిమాలో రీన్ఫోర్స్ కాంక్రీట్తో చేసిన భవనాలు మినహా, గ్రౌండ్ జీరోకి 1.6 కి.మీ లోపల ఉన్న అన్ని నిర్మాణాలు పూర్తిగా ధ్వంసమయ్యాయని నివేదిక నిర్ధారించింది. హిరోషిమాలో అంచనా వేయబడిన 90,000 భవనాలలో 60,000 కంటే ఎక్కువ ధ్వంసమయ్యాయని, నాగసాకిలో గ్రౌండ్ జీరో నుండి 2,000 అడుగుల (610 మీటర్లు) దూరంలో ఉన్న 10అంగుళాల (25-సెం.మీ.) గోడలతో కూడిన రీన్ఫోర్స్ కాంక్రీట్ భవనాలు కూలిపోయాయని తెలిపింది. మానవులపై అణుబాంబుల ప్రభావాలు రేడియేషన్ వల్ల కలిగే నష్టాలను నివేదిక పేర్కొంది. హిరోషిమాలో 60 శాతం, నాగసాకిలో 80శాతం మంది కాలిన గాయాల వల్ల మరణించారని,శిధిలాలు పడిపోవడం ఎగిరే గాజుపెంకుల వలన హిరోషిమాలో 30శాతం నాగసాకిలో 14శాతం మరణాలు సంభవించాయని, రేడియేషన్ వల్ల హిరోషిమాలో 10శాతం, నాగసాకిలో 6శాతం మరణాలు సంభవించాయని తెలిపింది. హిరోషిమాకు వెళ్లిన భౌతిక శాస్త్రవేత్త ఫిలిప్ మోరిసన్ హిరోషిమాలోని ఆసుపత్రులు, వైద్యులు మరణించారని, ఎలక్ట్రిక్ పవర్ ప్లాంట్లు, రైలు మార్గాలు, టెలిఫోన్లు, టెలిగ్రాఫ్ లైన్లు అన్నీ నిలిచిపోయాయని తెలిపారు. మోరిసన్ చూసిన దానితో భయాందోళనకు గురై మూడవ బాంబుకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తూ గడిపాడు. ఐన్స్టీన్ 1949లో తన ప్రయోగశాలలో నోబెల్ బహుమతిని గెలుచుకున్న మొదటి జపనీస్ హిడెకీ యుకావాను కలిసి యుకావా చేతిని పట్టుకొని ముఖం మీద కన్నీళ్లు ధారలతో భుజాలు వణుకుతూ క్షమాపణను పదే పదే చెప్పాడు. "నేను అమాయక ప్రజలను బాధపెట్టాను. దయచేసి నన్ను క్షమించండి" అని అన్నాడు. ఐన్స్టీన్ హిరోషిమా మరియు నాగసాకిపై అణు బాంబు దాడులపై తన వేదనను వివరిస్తూ జపాన్ తత్వవేత్తలకు అనేక లేఖలు కూడా పంపాడు. జపాన్పై అమెరికా ఆక్రమణ సమయంలో రెండు నగరాల్లో విస్తృతమైన పునర్నిర్మాణం ప్రారంభమైంది . హిరోషిమాలో 1950లో సమగ్ర ప్రణాళికా పథకం రూపొందించబడింది. నగరం త్వరగా ఈ ప్రాంతానికి పారిశ్రామిక కేంద్రంగా మారింది. మాజ్డా మోటార్ కార్పొరేషన్ యొక్క ప్రధాన కర్మాగారం బాంబు దాడి నుండి బయటపడింది. జపనీస్ ఆటో పరిశ్రమ వృద్ధి హిరోషిమా పునర్జన్మలో చాలా వరకు గొప్ప పాత్రని పోషించింది. నాగసాకిలో బాంబుతో ధ్వంసమైన ఉరకామి బేసిన్ భాగం పునర్నిర్మించబడింది చారిత్రక నగరం యొక్క పెద్ద భాగాలు యుద్ధం నుండి తప్పించుకున్నాయి. ఇప్పుడు ఇవి పర్యాటకులకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నాయి. హిరోషిమా, నాగసాకి రెండూ అణ్వాయుధాలను నిషేధించే ఉద్యమానికి ఆధ్యాత్మిక కేంద్రాలుగా మారాయి. ఇటువంటి అణుయుద్ధాలు జరగకుండా ప్రపంచ దేశాలన్నీ ఒక ఒడంబడికకు రావాలని, ఈ ఒడంబడికకు శాంతి దేశమైన మనదేశం నాయకత్వం వహించగలదని ఆశిస్తూ హిరోషిమా, నాగసాకిలో అసువులు బాసిన వారందరికీ అంజలి ఘటిద్దాం.

# అటు లెబనాన్, ఇటు ఇరాన్ మధ్యలో ఇజ్రాయిల్ - రగులుతున్న పశ్చిమాసియా !

- కన్నెర్ర చేస్తూ యుద్ధానికి కాలుదువ్వుతున్న ఇరు దేశాలు
- హెజ్బొల్లా అనబడే ఉగ్ర సంస్థ దాడులలో చిన్నారుల మరణం
- కౌమార యువ క్రీడాకారులను వదలని దాడులు
- యుద్ధ ఘంటికలు మోగించినట్లుగా నేతన్యాహూ ఆవేశం
- ఇప్పటికీ గాజాపై కొనసాగుతున్న ఇజ్రాయిల్ తీవ్ర దాడులు



డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

శాంతి స్థాపనకు తలుపులు తెరుస్తున్న వేళ పశ్చిమాసియా మళ్లీ నిప్పుల కుంపటిగా యుద్ధమంటూ రగిలి పోతున్నది. లెబననన్పై ఇజ్రాయిన్ గుర్రుగా ఉంది. ఇజ్రాయిల్కు చెందిన ముజదన్ షమ్స్ పట్టణ సమీప డ్రూజ్ గ్రామానికి చెందిన ఫూట్ బాల్ కోర్టుపై లెబనాన్కు చెందిన హెజ్బొల్లా అనబడే ఉగ్ర సంస్థ గత శనివారం చేసిన రాకెట్ దాడిలో 12 మంది చిన్నారులు, కౌమార యువ క్రీడాకారులు చవి పోవడం జరిగింది. ఈ హఠాత్ ఘటనను తీవ్రంగా తీసుకున్న ఇజ్రాయిలీ ప్రధాని బెంజమిన్ నేతన్యాహూ లెబనాన్ పై ప్రతీకార దాడికి తమ భద్రతా దళాలను ఆదేశించారని తెలుస్తున్నది. చిన్నారులను పొట్టన పెట్టుకున్న కారకులు వేల రెట్లకు పైగా భారీ మూల్యం చెల్లించాల్సి వస్తుందని నేతన్యాహూ ఆవేశం వెల్లకక్కడం యుద్ధ ఘంటికలు మోగించినట్లుగా భావించాలని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇజ్రాయిల్ దాడిలో బీరుట్లోని హెజ్బుల్లా కమాండర్ ఫాద్ షుక్ర్, వెంటనే టెహరాన్లో హమాస్ అగ్రనేత ఇస్మాయిల్ హనియాలు మరణించడంతో అటు లెబనాన్, ఇటు ఇరాన్ కన్నెర్ర చేస్తూ యుద్ధానికి కాలుదువ్వుతున్నట్లు తెలుస్తున్నది. ఇజ్రాయిల్పై ప్రత్యక్ష దాడులకు ఇరాన్ సుప్రీమ్ లీడర్ అయతుల్లా ఖమేనీ ఆదేశించినట్లు స్పష్టమైన సమాచారం బయట పడింది. గతంలో సిరియాలోని ఇరాన్ రాయబార కార్యాలయంపై ఇజ్రాయిల్ విరుచుకుపడడం కూడా పరిస్థితులు చేయి దాటడానికి దారి తీస్తున్నట్లు తోస్తున్నది. హమాస్ సైనిక విభాగాధిపతి డెయిఫ్ను కూడా హతమార్చామని ఇజ్రాయిల్ ప్రకటన చేయడం కూడా పరిస్థితులు విషమించడానికి కారణం అవుతున్నది. ఇజ్రాయిల్ దూకుడుతో పశ్చిమాసియాలో ఏ క్షణమైన యుద్ధం జరగవచ్చని తాజా పరిస్థితులు రుజువు చేస్తున్నాయి. ఇదే నిజమైతే రష్యా-ఉక్రెయిన్, ఇజ్రాయిన్-పాలస్తీనా పోరులతో పాటు ఇజ్రాయిల్ - ఇరాన్, ఇజ్రాయిల్ - లెబనాన్ల మధ్య మరో భీకర యుద్ధం కూడా ప్రారంభం కావచ్చని ప్రస్తుత పరిస్థితులు వివరిస్తున్నాయి. హజ్బుల్లా ఇజ్రాయిల్ మధ్య గత రెండు దశాబ్దాలుగా కొనసాగుతున్న వైరం నేడు బయట పడి యుద్ధానికి దారి తీయడం జరుగుతున్నది. బీరూట్ అంతర్జాతీయ ఏయిర్ పోర్ట్ కూడా విమానాలను క్యాన్సిల్ చేయడం కూడా అక్కడి యుద్ధ వాతావరణాన్ని స్పష్టం చేస్తున్నాయి. గతేదాది అక్టోబర్లో ఇజ్రాయిల్పై హమాస్ మెరుపుదాడిలో 1200 మంది ప్రాణాలు కోల్పోవడం, చాలా మందిని బందీలుగా నిర్బంధించడానికి ప్రతీకారంగా ఇజ్రాయిల్ గాజాపై చేస్తున్న భీకర దాడుల్లోఇప్పటి వరకు దాదాపు 40,000లకు పైగా పాలస్తీనియన్లు, అందులో 15,000లకు పైగా పిల్లలు మృత్యువాతపడగా, 91,000లకు పైగా గాయపడ్డారు. ఈ వరుస దాడుల్లో 60 నివాస భవనాలు నేలమట్టం కావడం, లక్షల మంది పాలస్తీనియన్లు నిరాశ్రయులు కావడం అత్యంత బాధాకరం. యెమెన్లో ఇరాన్ ప్రేరేపిత హూతీ ఉగ్రవాదులు ఎర్రసముద్రంలో రవాణా నౌకలను అడ్డుకోవడంతో నిత్యావసరాల సరఫరా గొలుసులు విచ్ఛిన్నం కావడంతో ప్రపంచ దేశాలపై అత్యధిక ఆర్థిక భారం పడుతున్నది. దాడులు శాశ్వతంగా ఆపాలనే గాజా కోరికను ఇజ్రాయిల్ పెడచెవిన పెట్టడంతో యుద్ధం విరమణకు దారులు కనిపించడం లేదు. ఇరాన్ ప్రేరేపిత లెబనాన్కు చెందిన హజ్బొల్లా ఉగ్ర సంస్థపై ప్రతీకారం మాత్రమే తీసుకుంటామని, ఇతర పౌర సమాజానికి ప్రాణ భయమేమీ లేదని ఇజ్రాయిలీ అధికారులు ప్రకటన చేసినప్పటికీ ఏ క్షణమైన ప్రచ్ఛన్న యుద్ధ వాతావరణం బద్దలై ప్రత్యక్ష పోరు ప్రారంభం కావచ్చని తెలుస్తున్నది. ఇప్పటికే పాలస్తీనా - ఇజ్రాయిల్ మధ్య చర్చలు ప్రారంభం కావడంతో ఆయా దేశాల మధ్య జరుగుతున్న భీకర పోరుకు ముగింపు పలకాలని ఇరు పక్షాలకు, ముఖ్యంగా తీవ్ర దాడులు చేస్తున్న ఇజ్రాయిల్ పై ఒత్తిడి పెంచుతూ యుద్ధం శాశ్వతంగా ఆగిపాలని అమెరికాతో పాటు యూరొప్ దేశాలు కూడా సూచిస్తున్న వేళ ఇజ్రాయిల్పై మరో యుద్ధానికి ఇరాన్, లెబనాన్లు శంఖారావం మోగించడం ప్రమాదకర పరిణామమని అర్థం చేసుకోవాలి. లెబనాన్కు చెందిన ప్రధాన మౌళిక వసతులు, బ్రిడ్జిలు, పవర్ ప్లాంట్, పోర్ట్స్, హజ్బొల్లా ఉగ్ర సంస్థ స్థావరాలపై ఇజ్రాయిల్ పరిమిత దాడులు చేయవచ్చని కూడా వార్తలు వెలువడుతున్నాయి. హజ్బొల్లా ఉగ్రవాదులను తుదముట్టిస్తామని ఇజ్రాయిల్ పేర్కొనడం, అది వెంటనే నిజం కావడం గమనార్హం.

**ఇజ్రాయిల్పై లెబనాన్ ప్రతీకార దాడులు:**

ఇజ్రాయిల్ ఆక్రమిత నెబ్లస్లోని 'బాటిల్ శిబిరం'లో దాగిన పాలస్తీనాకు చెందిన ఉగ్రవాదులపై ఇజ్రాయిన్ దాడి చేసి ప్రాణాలు తీయడంతో లెబనాన్ హజ్బుల్లా ఉగ్రవాదులు ప్రతీకార చర్యల్లో భాగంగా రాకెట్ దాడి చేశారని తెలుస్తున్నది. పాలస్తీనాకు చెందిన హమాస్ ఉగ్ర సంస్థకు సహాయంగా హజ్బొల్లా ఉగ్ర సంస్థ ఇజ్రాయిల్-పాలస్తీనా యుద్ధాగ్నికి ఆజ్యం పోస్తున్నట్లుగా ఉందని భావిస్తున్నారు. గాజాపై ఇజ్రాయిలీ తీవ్ర దాడులు శాశ్వతంగా ఆపితేనే చర్చలు సఫలం అవుతాయని కూడా ఉగ్ర సంస్థలు స్పష్టం చేస్తున్నాయి. ఇజ్రాయిల్-లెబనాన్ సరిహద్దుల్లోని వేల సంఖ్యలో ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించడం కూడా మొదలైందని వింటున్నాం. గాజాపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడులకు ముగింపు పలకాలని అమెరికాతో పాటు యూరోపియన్, మిడిల్ ఈస్ట్ దేశాలు ఒత్తిడి చేయడం కొనసాగుతోంది. హనియా, షాద్ షుక్ర్లను ఇజ్రాయిల్ మట్టుబెట్టడంతో దిగజారిన పరిస్థితులను చల్లార్చే మార్గాలు మృగ్యం అయినట్లు స్పష్టం అవుతున్నది. కత్తి మీద సాము వలె నేడు ఇజ్రాయిల్, లెబనానీ హజ్బుల్లాల మధ్య ప్రారంభమైన దాడులు ఏ స్థాయికి చేర్చుతాయో అని ప్రపంచ దేశాలు ఎదురు చూస్తున్నాయి. ఇప్పటికే రష్యా-ఉక్రెయిన్, ఇజ్రాయిల్ - పాలస్తీనా యుద్ధాలు తార స్థాయికి చేరి ప్రపంచ దేశాలపై ప్రతికూల ప్రభావాలను చూపుతున్న వేళ ఇజ్రాయిల్తో ఇరాన్/లెబనాన్ల మధ్య మరో యుద్ధమే ప్రారంభమైతే ప్రపంచ మానవాళి పరిస్థితి పెనెం లోంచి పొయ్యిలో పడినట్లు తోస్తున్నది. ఏ యుద్ధ చరిత్ర చూసినా ఏమున్నది గర్వకారణం, అన్ని యుద్ధాలు శవాల దిబ్బలు, శరణార్థుల మానవ హాహాకారాలు, విధ్వంసమైన ఆవాసాలకు నెలవులు అవుతాయి మాత్రమే. యుద్ధానికి కాలుదువ్వడమంటే అమానవీయ ఊచకోతలకు సిద్ధం అయినట్లే అని గమనించి చర్చలతో యుద్ధ మేఘాలను తరిమేద్దాం, విశ్వశాంతో దీపం కొండెక్కకుండా, శాంతి పావురాలు స్వేచ్ఛగా ఎగిరే రోజులను త్వరలో రావాలని, ప్రపంచార్థికం కుదుట పడాలని ఆశిద్దాం, శాంతికి దారి తీసే చర్చలను ఆహ్వానిద్దాం.

# ఎస్సీ ఎస్టీల ఉపకులాల వారికి లభించిన ఊరట

- కొన్ని దశాబ్దాలుగా కొన్ని కులాలు అణచివేతకు గురి
- సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధికి నోచుకోకపోయాయి
- అసమానతలు లేని సమాజంగా తీర్చిద్దాల్సిన బాధ్యత అందరిదీ
- వెనుకబాటుతనం నిర్మూలనకై ప్రభుత్వాలు కృషి చేయాల్సిందే
- ఉపకులాల అభివృద్ధికి, వారి జనాభా నిష్పత్తి ఆధారంగా ఫలాలు అందించాలి



గోవింద్ గద్వాల్
9392094078.

మన దేశ రాజ్యాంగం రచన నాటికి పూర్వం హిందూమతం లో ఉన్న అదే మతానికి చెందిన అనేక భిన్న వర్గాల జాతుల మధ్య కులాల యొక్క ప్రభావం బలంగా ఉండడం తద్వారా కొన్ని కులాలు అణచివేతకు గురి కావడం, వారికి తగిన అవకాశాలు పొందే వెలులేకపోవడం వలన తరాతరాలు వెనుకబాటుకు గురై సమాజంలో సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధికి నోచుకోకపోవడం, వారు విద్య, ఉద్యోగం, వైద్యం, ఆర్థిక అంశాలతో పాటు ఇంకా అనేక ఇతర అంశాలలో పూర్తిగా నష్టపోవడం జరిగిందని, ఇలా హిందూ సమాజం లో కొన్ని వర్గాల, జాతుల మధ్య అసమానతలు తీవ్రస్థాయిలో ఉండడం వలన ఈ అసమానతలను రూపుమాపి సమాజంలో సమానత్వం తీసుకువచ్చి, భారతీయ సమాజాన్ని అసమానతలు లేని సమాజంగా తీర్చిదిద్దాలి అనే ఒక గొప్ప సంకల్పంతో రాజ్యాంగంలో ఆర్టికల్ 15 లో మతం, జాతి, కులం, లింగం, పుట్టుక ఆధారంగా ఎటువంటి వివక్ష చూపరాదు అని తెలియచేస్తూనే ఆర్టికల్ 15(5) లో ఎస్సీ, ఎస్టీ మరియు ఇతర వెనుకబడిన (ఓబీసీ) వర్గాల ప్రజలకు ప్రభుత్వ విద్యాసంస్థల్లో మరియు ప్రైవేట్ విద్యాసంస్థల్లో ప్రవేశాలకు గాను వారి కేటగిరి ప్రకారం సీట్స్ ను కేటాయించవచ్చు అని పొందుపరిచారు అంతేకాకుండా ఆర్టికల్ 16 లో అన్ని రకాల ప్రభుత్వ ఉపాధి అవకాశాల్లో అందరికి సమాన అవకాశాలు కల్పించాలి అని తెలియచేస్తూనే ఆర్టికల్ 16(4) లో వెనుకబడిన వర్గాల వారికి ప్రభుత్వ ఉపాధి అవకాశాల్లో రిజర్వేషన్స్ కల్పించాలి అని ఈ హక్కులను ప్రాథమిక హక్కుల జాబితాలో చేర్చిన అంబేద్కర్ గారు ఈ ఆర్టికల్స్ ద్వారా భారత సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి, వారి వెనుకబాటుతనం నిర్మూలనకై కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చెయ్యాలి అప్పుడే దేశంలో అనేక అసమానతలు తొలగిపోయి సమాజంలో సమానత్వం చేకూరి దేశం అభివృద్ధి వైపు వేగంగా పురోగతి చెందుతుంది అని సూచించారు. ఏ విధంగా అయితే భారతదేశం చరిత్రలో అంబేద్కర్ గారు ఎస్సీ, ఎస్టీ మరియు ఇతర ఓబీసీ వర్గాల మధ్య సమానత్వం తీసుకురావడం వలన అసమానతలు తొలగించడం కోసం ప్రయత్నం చేసారో అదే తరహాలో ఎస్సీలు 2011 జనాభా లెక్కల ప్రకారం 16.6 శాతం ఉండగా వారికి 15 శాతం రిజర్వేషన్ ఉండడం గమనార్హం ఈ రిజర్వేషన్ అన్ని ఉపకులాల్లో వారి జనాభా నిష్పత్తి ప్రకారం సరైనరీతిలో అమలు కావడం లేదని, ఎస్సీ కులం లో తెలుగు రాష్ట్రాల్లో 59 ఉపకులాలు ఉన్నాయి అదే విధంగా వివిధ రాష్ట్రాల్లో ఆయా రాష్ట్రాల్లో ఉన్న అనేక ఉపకులల్లో వివిధ జాతుల, వర్గాల మధ్య అసమానతలు తీవ్రంగా ఉండడమే కాకుండా కొన్ని జాతుల వర్గాల ప్రజలు అసలు ఎటువంటి ప్రభుత్వ అవకాశాలను పొందనటువంటి పరిస్థితులను గమనించిన మంద కృష్ణ మాదిగ గారు ఈ పరిస్థితులను మార్చాలంటే ఖచ్చితంగా ఒక వర్గ పోరాటం తప్పనిసరిగా చెయ్యాల్సిందే అని నిర్ణయించి మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పియెస్) ని 1994 వ సంవత్సరంలో ఏర్పాటు చేసి దేశ వ్యాప్తంగా ఈ వెనుకబడిన ఉపకులాల అభివృద్ధికి, వారి జనాభా నిష్పత్తి ఆధారంగా వారికి అందవలసిన ప్రభుత్వ ప్రయోజనాలు, ప్రతిఫలాలు వారికి అందించాలనే ఒక గొప్ప ఆశయంతో ఆయన అనేక అవగాహన కార్యక్రమాలు, ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ చెయ్యాలి అనే దిశగా ప్రభుత్వాలను డిమాండ్ చేసే అనేక కార్యక్రమాలు జరిపారు. అప్పటికే పంజాబ్, హరియాణా రాష్ట్రాల్లో ఎస్సీ వర్గీకరణ అమలులో ఉండడం అదే స్ఫూర్తితో అప్పటి ఈ వర్గీకరణ డిమాండ్ ని అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ముందు ఉంచారు దానితో అప్పుడున్న ప్రభుత్వం వర్గీకరణ అంశం పై జస్టిస్ పి. రామచంద్రరాజు తో ఒక కమీషన్ వేశారు ఈ కమీషన్ తన నివేదికలో మాల, ఆది ఆంధ్రుల కంటే మాదిగ మరియు రెల్లి కులాలు తీవ్ర వెనుకబాటుకు గురైనాయి అని 1997 లో ప్రభుత్వానికి సమర్పించారు దీనితో అప్పటి ప్రభుత్వం రెల్లి, మాల, మాదిగ, ఆది ఆంధ్రులు అనే కులాలతో వర్గీకరణ చేపట్టింది ఇదే అంశాన్ని అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హై కోర్ట్ సమర్తించి తీర్పును ఇచ్చింది అయితే ఈ తీర్పును సవాల్ చేస్తూ వర్గీకరణ కు వ్యతిరేకంగా ఇ. వి. చిన్నయ్య సుప్రీం కోర్ట్ లో పిటీషన్ వేశారు అయితే సుప్రీం కోర్ట్ 2005 సంవత్సరంలో ఎస్సీ వర్గీకరణ చెల్లదు అని ఆర్టికల్ 341 లో ఏ జాతి వారు ఎస్సీ లు, ఏ జాతి వారు ఎస్టీ లు అని నిర్ణయించే అధికారం మాత్రమే పార్లమెంట్ కి ఉంది కానీ ఎస్సీ, ఎస్టీ లను వర్గీకరణ చేయవచ్చు అనే నిబంధన ఎక్కడ లేదు కాబట్టి వర్గీకరణ సాధ్యం కాదని సుప్రీం కోర్ట్ తీర్పును ఇవ్వడం జరిగింది ఈ తీర్పును సవాల్ చేస్తూ మంద కృష్ణ మాదిగ, పంజాబ్ హరియాణా రాష్ట్రాలు మరియు ఇతరులు దాదాపు 22 దావాలు వేశారు ఈ కేసులకి సంబంధించి అన్ని వాదనల తర్వాత ఇటీవల 2024 ఆగస్టు 1న సుప్రీం కోర్ట్ ఆర్టికల్ 341లో వర్గీకరణ చేయవచ్చు అనే నిబంధన లేదు కానీ వర్గీకరణ చేయకూడదు అన్న నిబంధన కూడా లేదు అని కానీ వర్గీకరణ అవసరమే అన్న తీర్పును సుప్రీం కోర్ట్ స్పష్టం చేసింది. అంతేకాకుండా జర్నైల్ సింగ్ వెర్సస్ లచ్చిమి నారాయణ గుప్త 2018 కేసు లో పొందుపరిచినట్లుగా ఎస్సీ మరియు ఎస్టీ ల్లో కూడా ఇక క్రీమీ లేయర్ విధానాన్ని అనుసరిచాలి అని సూచించింది. ఏ విధంగా అయితే అంబేద్కర్ గారు దేశంలో అన్ని కులాలు ఎస్సీ, ఎస్టీ మరియు ఓబీసీ ల మధ్య వారి జనాభా ఆధారంగా రిజర్వేషన్స్ ని పొందుపరిచి అందరి అభివృద్ధి సమానత్వనికి ప్రాధాన్యత ఇచ్చారో అదే తరహాలో మంద కృష్ణ మాదిగ గారు ఎస్సీ ల్లోని అనేక ఉపకులాల మధ్య జరుగుతున్న అన్యాయాన్ని ఛేదించడానికి వర్గీకరణ అవసరమే అన్న తీర్పును సుప్రీం కోర్ట్ నుండి తీసుకువచ్చారు ఈవిధంగా అన్యాయాన్ని రూపుమాపి వారి వారి జనాభా రీత్యా వారికి న్యాయం జరిగే విధంగా, అనేక ఉపకులాల మధ్య సమానత్వం దిశగా ఎన్ని రాజకీయ సంఘటనలు మరియు ఇతర ఒడిదుడుకులు ఎదురైనా వాటిని ఎదుర్కొని ఆయన అలుపెరగని పోరాటం చేసి సాధించి ప్రజలకి అంకితం చేశారు ఇలా ఈ ఆయన పోరాటం ఎస్టీ ల్లో ని ఉపకులాలకి కూడా వర్తించడం వారు కూడా లబ్ధి చెందడం జరిగింది ఈవిధంగా ఆయన చేసిన పోరాటం చూసిన ఎస్సీ మరియు ఎస్టీ ల్లోని దేశ వ్యాప్తంగా అనేక ఉపకులాల ప్రజలకు ఆయన ఈ తరం లో మరో అంబేద్కరుడిగా కనిపించడం గమనార్హం.

# దేశాన్ని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్ళడమే మోడీ లక్ష్యం

- దేశాన్ని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్ళడమే మోడీ లక్ష్యం.
- గత 10 సంవత్సరాల కాలంలో అనేక విప్లవాత్మకమైన మార్పులు
- దేశాన్ని శక్తివంతమైన దేశంగా తయారుచేసే దిశగా అడుగులు
- వ్యవసాయ రంగ అభివృద్ధికి కేంద్ర బడ్జెట్ లో పెద్దపీట
- అనేక సంస్కరణలతో యువ రైతులకు భరోసా కల్పిస్తున్న తీరు
- పేదవాడి సొంత ఇల్లు కల నెరవేర్చడమే ధ్యేయంగా ప్రణాళికలు



కేతూరి శ్రీరామ్,
9640300169.

భారతదేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి, ప్రపంచంలోనే భారతదేశాన్ని శక్తివంతమైన దేశంగా తయారుచెయ్యడమే లక్ష్యంగా కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం పనిచేస్తుంది. నరేంద్రమోదీ ప్రభుత్వం స్పష్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్తున్నందుకే దేశంలో గత 10 సంవత్సరాల కాలంలో అనేక విప్లవాత్మకమైన మార్పులు సంభవించాయి. 2024 - 2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన కేంద్ర బడ్జెట్ ను పార్లమెంట్ లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్ ను క్షుణంగా పరిశీలిస్తే భారతదేశాన్ని ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా శాశ్వతంగా నిలిపేందుకు ఈ బడ్జెట్ కీలకంగా మారుతుందని ఒక్క మాటలో చెప్పవచ్చు. భారతదేశం వ్యవసాయ ఆధారిత దేశం కావడంతో వ్యవసాయ రంగ అభివృద్ధికి కేంద్ర బడ్జెట్ పెద్దపీట వేసింది. వ్యవసాయం దాని అనుబంధ రంగాల అభివృద్ధికి 1.5 లక్షల కోట్లను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది. ఇప్పటికే వ్యవసాయ రంగంలో అనేక సంస్కరణలను తీసుకవచ్చి యువ రైతులకు భరోసాను కల్పించింది. నరేంద్రమోదీ నాయకత్వంలో భారత్ నేడు ప్రపంచానికే అన్నపూర్ణగా మారింది. 2047 నాటికి భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా అవతరించాలంటే పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే దేశంలో నరేంద్రమోదీ పాలనలో దాదాపు 25 కోట్ల మంది పేదరికం నుండి బయటకు వచ్చారు. రాబోయే రోజులలో దేశంలో ప్రతి ఒక్క పేదవారికి సొంత ఇళ్లు ఉండాలనే లక్ష్యంతో కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం కృషి చేస్తుంది. అందులో భాగంగానే ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో 3 కోట్ల మంది పేద ప్రజలకు ఇళ్ళను నిర్మించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించుకుంది. నరేంద్రమోదీ ప్రభుత్వం తీసుకుంటున్న కీలక నిర్ణయాలతో రక్షణ రంగంలో నేడు భారత్ తిరుగులేని శక్తిగా అవతరించింది. 2014 నుండి 2024 మధ్య గత పదేళ్ళ కాలంలో దేశ రక్షణ వ్యవస్థలో పేను మార్పులు సంభవించి, ప్రపంచంలోనే బలమైన సైనిక వ్యవస్థ కల్గిన దేశంగా భారత్ ఆవిర్భవించింది. రాబోయే రోజులలో మన దేశ రక్షణ రంగాన్ని మరింత బలోపేతం చెయ్యాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తుంది. అందులో భాగంగానే తాజాగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో సైనిక వ్యవస్థకు 6,21 లక్షల కోట్లను కేటాయించారు. గత సంవత్సరం ప్రవేశపెట్టిన బడ్జెట్ తో పోల్చితే తాజాగా ప్రవేశపెట్టిన బడ్జెట్ లో సైనిక వ్యవస్థకు నిధులను పెంచారని స్పష్టమౌతుంది. ఆత్మనిర్భర్ భారత్ లో భాగంగా మన దేశంలోనే తక్కువ ఖర్చుతో రక్షణ పరికరాలను తయారు చేసి విదేశాలకు మనమే ఎగుమతి చెయ్యడం హర్షించదగ్గ విషయం. నరేంద్రమోదీ నాయకత్వంలో విమాన రంగానికి కేంద్ర ప్రభుత్వం పెద్దపీట వేసి విమాన రంగంలో విప్లవాత్మకమైన మార్పులు సంభవించేలా కృషి చేశారు. 2014 లో దేశంలో 74 విమానాశ్రయాలు ఉండగా, ప్రస్తుతం దేశంలో దాదాపు 150 విమానాశ్రయాలు ఉన్నాయి. నరేంద్రమోదీ ప్రభుత్వం చేపట్టిన సంస్కరణల ఫలితంగా 2021 నాటికే ప్రపంచంలో 3 వ అతిపెద్ద విమానయాన రంగంగా భారత్ చరిత్రను సృష్టించింది. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఉడాన్ పథకంతో చిన్న చిన్న ఎయిర్ లైన్స్ లు తమ కార్యకలాపాలను ప్రారంభించి పలు రికార్డులను సొంతం చేసుకుంటున్నాయి. దాదాపు 60 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో సాధ్యం కానీ ప్రగతిని గత పదేళ్ళలో నరేంద్రమోదీ ప్రభుత్వం చేసి చూపించింది. దేశవ్యాప్తంగా కొత్త రైల్వే లైన్లు, రోడ్ల నిర్మాణాలతో పాటు, అనేక రంగాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం మొదటి నుండి అధిక ప్రాధాన్యతను ఇస్తుంది. పారిశ్రామిక రంగంలో భారతదేశం ప్రధాన కేంద్రంగా మారాలని భావించి నరేంద్రమోదీ ప్రభుత్వం ఆ దిశగా కీలక అడుగులు వేస్తుంది. భారతదేశంలో ప్రపంచ స్థాయి కంపెనీలను స్థాపించాలనే ఆలోచనతో మన ప్రధాని నరేంద్రమోదీ " స్టార్టప్ ఇండియా " కు శ్రీకారం చుట్టారు. ఈ " స్టార్టప్ ఇండియా " ద్వారా దేశంలో ఇప్పటివరకు దాదాపు 80 వేల కంపెనీలను స్థాపించగా, చరిత్రలో ఎప్పుడు లేని విధంగా 10 లక్షలకు పైగా నూతన ఉద్యోగాలను సృష్టించారు.

## దొంగస్వామి ఆక్రమణ భూమిలో శాసనసభ్యుడు పూజలు శిగ్గుచేటు

కొట్లాదిరూపాయల విలువగలిగిన గుడ్లూరుమండలం చేవూరు చెరువుపోరంబోకును , ఆటవీభూమిని ఒకదొంగస్వామి ఆక్రమించి , ఆశ్రమం పేరుతొ మోసం చేస్తుంటే , ప్రిన్సిపల్ సెక్రటరి (రెవిన్యూ )వారు 2021 ఎప్రిల్ నెలలో ఆక్రమణ భూమిని స్వాధీనం చేసుకొవాలని ఆదేశించింది . దాన్ని అమలుపరచవలసినభాద్యత అధికారులపై ఉంది. అమలుపరచకపోతే అనియోజకవర్గ శాసన సభ్యుడు అధికారులను ఎప్పుడు అమలుపరిస్తారని హెచ్చరించాలి .ఈమధ్య కందుకూరి శాసనసభ్యుడిని హేతువాదసంఘం సభ్యులుకలసి ఈదేవిషయమై డిమాండు చెయ్యటం కూడా జరిగింది .
అలాంటప్పుడు ఒకభాద్యతాయుతమైన ప్రజాప్రతినిధి , దొంగస్వామి అక్రమణభూమిలోకి వెళ్లి పూజలుజరపటం ఎమిటి? ప్రభుత్వ ఆదేశాలను వ్యతిరేకిస్తూ , దొంగస్వామి ఆక్రమణకు శాసనసభ్యుడు మద్దతు పలుకుతున్నాడా !! మద్దతుపలికితే శాసనసభ్యుడిగా రాజీనామా చేసిఆపనిచేస్తేబాగుంటుంది. ఇలాచేయటం చాలా సిగ్గుచేటైన విషయం . శాసనభ్యుడు దొంగలను సపోర్టు చెయ్యకూడదు. దొంగలనుపట్టుకొని జైల్లోపెట్టాలి. మాజీ శాసనభ్యుడు మహీధరరెడ్డి ఈదొంగస్వామి కి వ్యతిరేకంగా చాలా కృషిచేశాడు. ఏనాడూ ఆశ్రమానికివెళ్ళి పూజలుచెయ్యలేదు.కనుక ఇప్పటికయినా కందుకూరి శాసనభ్యుడు ప్రిన్సిపల్ సెక్రటరి అదేశాలు అమలుపరచేవిదంగా , దొంగస్వామిని అక్కడనుండి తరిమేసి , ఆక్రమణ భూమిని స్వాధీనము చేసుకోనేచర్యలు చెప్పట్టాలని హేతువాద సంఘం డిమాండుచేస్తుంది.

నార్నెవెంకటసుబ్బయ్య- 9290617819

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

సూర్య

విజయవాడ
మంగళవారం
6 ఆగస్టు 2024



# కోచింగ్ సెంటర్లపై సుప్రీం సీరియస్

● విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నాయని ఆగ్రహం
● భద్రతా ఏర్పాట్లు చేయకపోతే వాటిపై చర్యలు తీసుకోవాలని ఆదేశాలు

ఢిల్లీ : ఢిల్లీలోని ఓల్డ్ రాజేంద్ర నగర్లో జూలై 27న ఘోర ప్రమాదం జరిగింది. కోచింగ్ సెంటర్ బేస్మెంట్ నీటమునిగింది. ఇందులో ఐఏఎస్ పరీక్షకు సిద్ధమవుతున్న ముగ్గురు విద్యార్థులు మరణించారు. దీని కారణంగా ఢిల్లీ మొత్తం కలకలం రేపింది. నిర్లక్ష్యానికి సంబంధించిన కేసు సంచలనం రేపింది. ఆ తర్వాత ఈ అంశంపై సుప్రీంకోర్టు సోమవారం చర్య తీసుకుంది. ఈ కేసును సుమోటోగా తీసుకుంటామని కోర్టు తెలిపింది. ఢిల్లీలో ముగ్గురు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయిన ఈ ఘటన కళ్లు తెరిపించేలా ఉందని కోర్టు పేర్కొంది. భద్రతా నిబంధనలను పాటించకపోతే ఏ సంస్థను నడిపించడానికి అనుమతించకూడదు. కోచింగ్ సెంటర్ కేసులో సుప్రీంకోర్టు స్వయంగా విచారణ చేపట్టి కేంద్ర, ఢిల్లీ ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసి సమాధానం కోరింది. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థుల జీవితాలతో కోచింగ్ సెంటర్ ఆడుకుంటోందని కోర్టు పేర్కొంది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఉజ్జల్ భుయాన్లతో కూడిన ధర్మాసనం ఈ వ్యాజ్యాన్ని విచారించింది. అలాంటి కోచింగ్లో అన్ని భద్రతా ఏర్పాట్లు చేయకపోతే వాటిపై చర్యలు తీసుకోవాలని కోర్టు తెలిపింది. ఈ విషయంపై ఢిల్లీ హైకోర్టులో విచారణ కూడా కొనసాగుతోంది. ఫైర్ సేఫ్టీ నిబంధనలను అనుసరించడానికి సంబంధించిన హైకోర్టు ఆదేశాలపై కోచింగ్ ఫెడరేషన్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. హైకోర్టును సవాల్ చేస్తూ దాఖలైన అప్పీల్ను సుప్రీంకోర్టు తిరస్కరించడంతో పాటు పిటిషనర్కు రూ.లక్ష జరిమానా కూడా విధించింది. ఢిల్లీలో జరిగిన ఈ ఘటనలో ముగ్గురు విద్యార్థులు మృతి చెందారు.



# బంగ్లాదేశ్‌లో సైనిక పాలన

● కుప్పకూలిన ప్రజాస్వామ్య ప్రభుత్వం ● కోటా దెబ్బకు వణికిపోయిన సర్కార్
● దేశం విడిచి పారిపోయిన ప్రధాని షేక్ హసీనా ● బంగ్లా నుంచి భారత్.. ఇక్కడి నుండి లండన్‌కు?
● తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నట్లు ఆర్మీ ప్రకటన

ఢాకా: ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా కొన్ని నెలల క్రితం శాంతియుతంగా మొదలైన నిరసనలు.. ఊహించని పరిణామాలకు దారితీశాయి. దేశవ్యాప్తంగా చెలరేగిన హింసాత్మక ఘటనలతో షేక్ హసీనా ప్రభుత్వం వణికిపోయింది. వందలాది మంది ప్రాణాలు కోల్పోవడంతో చివరకు దేశ ప్రధాని గద్దెదిగాల్సి వచ్చింది. ప్రధాని రాజీనామా చేసినప్పటికీ ఆందోళనకారులు శాంతించకపోవడంతో.. ఆర్మీ సూచన మేరకు సైనిక విమానంలో దేశం విడిచి పారిపోవాల్సి వచ్చింది. ఢాకా నుంచి భారత్ లోని కోల్ కతాకు చేరుకుంటారని భావించగా.. భారత్ వాయుసేన నిఘా నీడలో ఉత్తర్ ప్రదేశ్ సమీపంలోని ఘజియాబాద్ వాయుసేన ఎయిర్ పోర్టులో దిగి.. ఇక్కడి నుంచి ఢిల్లీకి వెళ్లారు. బంగ్లాదేశ్లో చోటుచేసుకున్న హింసాత్మక ఘటనలతో పరిస్థితి చేజారడంతో సైన్యం రంగంలో దిగింది. దేశం మొత్తాన్ని నియంత్రణలోకి తీసుకుంది. దేశ వ్యాప్తంగా కర్ఫ్యూ విధించడంతోపాటు 3 రోజులు సెలవులు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆర్మీ చీఫ్ వాకర్-ఉజ్-జమాన్ దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ.. త్వరలో తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. నిరసనకారులు



హింసామార్గాన్ని విడనాడాలని పిలువునిచ్చారు. దీనికి ముందు షేక్ హసీనాకు ఆర్మీ అల్టిమేటం ఇచ్చినట్లు తెలుస్తోంది. ఆమె పదవి నుంచి దిగిపోయేందుకు 45 నిమిషాల సమయం ఇచ్చినట్లు పలు వార్తా కథనాలు పేర్కొన్నాయి. ఈ క్రమంలోనే రాజీనామా చేసి.. భారత్ మీదుగా సురక్షిత ప్రాంతానికి వెళ్లిపోయినట్లు సమాచారం. ఢిల్లీ నుంచి లండన్కు వెళ్లనున్నారని సమాచారం.

**షేక్ హసీనా విమానం ఘజియాబాద్ లో ల్యాండింగ్..** బంగ్లాదేశ్ ప్రధానమంత్రి షేక్ హసీనా(76) తన పదవికి రాజీనామా చేసిన వెంటనే ఆ దేశం విడిచి సైనిక విమానంలో భారత్కు చేరుకున్నారు. హసీనా తన సోదరి షేక్ హనాతో కలిసి బంగ్లాదేశ్ వాయుసేనకు చెందిన లాక్హీడ్ సీ-130జే హెర్క్యులస్ విమానంలో సోమవారం సాయంత్రం 5.36 గంటలకు ఉత్తరప్రదేశ్లోని ఘజియాబాద్లో ఉన్న హిండాన్ వైమానిక స్థావరంలో ల్యాండ్ అయ్యారు. అక్కడ ఆమెను ఎయిర్ ఆఫీసర్ కమాండింగ్ (ఏఓసీ) సంజయ్ చోప్రా రిసీవ్ చేసుకున్నారు. బంగ్లాదేశ్ సరిహద్దుల నుంచి గజియాబాద్కు చేరుకునే వరకు హసీనా విమానం కదలికలను భారత వాయుసేన, భద్రతా సంస్థలు నిశితంగా పరిశీలించాయి. అంతకుముందు షేక్ హసీనా బెంగాల్లో ల్యాండ్ అవుతారనే ప్రచారం జరిగింది. ఆమె విమానం జార్ఖండ్ మీదుగా వెళ్లిందని జాతీయ మీడియాలో కథనాలు వచ్చాయి. చివరకు ఆమె ఘజియాబాద్లో ల్యాండ్ అయ్యారనే విషయంపై క్లారిటీ వచ్చింది. తదుపరిగా భారత్ నుంచి షేక్ హసీనా లండన్కు వెళ్తారనే ప్రచారం జరుగుతోంది. తీవ్ర ఆందోళనలతో బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలో షేక్ హసీనా ప్రాణాలకు ముప్పు ఉన్న నేపథ్యంలో సురక్షిత ప్రాంతానికి వెళ్లిపోవాలని అక్కడి ఆర్మీ సూచించడంతో ఆమె ఆగమేఘాల మీద దేశం విడిచి భారత్కు చేరుకున్నట్లు తెలుస్తోంది.



**భారత సరిహద్దులో అలర్ట్..** బంగ్లాదేశ్లో రాజకీయ సంక్షోభం నేపథ్యంలో భారత బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బీఎస్ఎఫ్) అలర్ట్ అయింది. భారత్-బంగ్లాదేశ్ సరిహద్దు వెంట హై అలర్ట్ ప్రకటించింది. సరిహద్దు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ముందుజాగ్రత్త చర్యలు చేపట్టేందుకు బీఎస్ఎఫ్ డీజీ కోల్కతాకు చేరుకున్నారు. బంగ్లాదేశ్లో అన్ని రైళ్ల సేవలను నిలిపివేసినట్లు భారత రైల్వే ప్రకటించింది. రిజర్వేషన్ల కోటా అంశంపై ఆందోళనకారులు, అధికార పార్టీ శ్రేణుల మధ్య తీవ్ర ఘర్షణలతో బంగ్లాదేశ్ అట్టుడికిపోతున్న వేళ ఆ దేశంలో శరవేగంగా కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ప్రధానమంత్రి పదవికి రాజీనామా చేసిన షేక్ హసీనా సి-130 ఎయిర్క్రాఫ్ట్లో ప్రయాణించి భారత్లో అడుగుపెట్టారు. న్యూఢిల్లీకి సమీపంలోని ఉత్తరప్రదేశ్లో ఉన్న హిండన్ ఎయిర్ఫోర్స్ బేస్లో ఆమె దిగారు. అనంతరం ఆమె దేశ రాజధాని న్యూఢిల్లీకి బయలుదేరారు. అక్కడి నుంచి నేరుగా ఆమె లండన్ వెళ్లనున్నారని బంగ్లాదేశ్ ప్రధానమంత్రి కార్యాలయ వర్గాలు చెబుతున్నాయి. హింస చెలరేగడంతో ఆమె ఢాకాలోని అధికారిక నివాసాన్ని ఖాళీ చేశారని, ప్రస్తుతం ఆమె ఆచూకీ తెలియరాలేదని ఓ సీనియర్ అధికారి పేర్కొన్నారు. ఢాకాలో ప్రస్తుత పరిస్థితులు అత్యంత సున్నితంగా ఉన్నాయని, ప్రధానమంత్రి నివాసాన్ని ఒక సమూహం చుట్టుముట్టిందని సదరు అధికారి వివరించారు.

**పార్లమెంట్లోకి చొరబడి.. ఆకతాయిల్లా..** అధికార నివాసంలోకి బలవంతంగా ప్రవేశించిన ఆందోళనకారులు ఇంట్లో ఉన్న వస్తువులను అందిన కాడికి దోచుకొనిపోయారు. చీరలు, దుప్పట్లు, పాత్రలు ఇతర వస్తువులను ఎత్తుకుపోయారు. మరోవైపు కొంతమంది ఇంట్లో ఉన్న ఖరీదైన కుర్చీలు, మంచాలపై సెల్ఫీలు దిగుతూ ఎంజాయ్ చేశారు. మరికొంత మంది అప్పుడే కిచెన్లో ఆహారం రెడీగా ఉండడంతో కొందరు భోజనాలు ఎగబడి చేశారు. మరోవైపు బంగ్లాదేశ్ పార్లమెంట్లోకి కూడా నిరసన కారులు చొరబడి సెల్ఫీలు తీసుకుంటున్నారు. స్మోక్ బాంబులు విసిరారు. కొందరు కుర్చీల్లో కూర్చొని ప్రమాణస్వీకారం చేస్తున్నట్లు వీడియోలు తీసుకున్నారు.

**శ్రీలంక.. లాంటి ఘటనలే..** ఈ వీడియోలు వైరల్ కావడంతో నెటిజన్లు స్పందిస్తున్నారు. శ్రీలంకలో సంక్షోభం ఏర్పడటం వల్ల అధ్యక్షుడు గొటబాయ రాజపక్స పదవి నుంచి దిగిపోవాలని ఆగ్రహం వ్యక్తం చేసిన ప్రజలు అధ్యక్ష భవనాన్ని చుట్టుముట్టారు. దీంతో ఆయన దేశం విడిచి పోవాల్సి వచ్చింది. ఆ సమయంలోనూ నిరసనకారులు అధ్యక్ష భవనం కిచెన్లోకి ప్రవేశించి అక్కడి



ఆహార పదార్థాలను తింటూ కనిపించారు. కొందరు భవనంలోని స్విమ్మింగ్పూల్లో ఈత కొట్టారు. సెల్ఫీలు దిగారు. మరోవైపు అఫ్గానిస్తాన్లో కూడా తాలిబన్లు ఇలానే అక్కడ తిరుబాటు చేసిన ఘటనలను నెటిజన్లు గుర్తుచేసుకుంటున్నారు. అఫ్గానిస్తాన్, శ్రీలంక, మయన్మార్ పరిస్థితులను నెటిజన్స్ గుర్తుచేసుకున్నారు.

**10 బిలియన్ల డాలర్ల నష్టం..** ఆదివారం సాయంత్రం నుంచి 6 గంటల నుంచి బంగ్లాదేశ్ హోంశాఖ నిరవధిక కర్ఫ్యూ విధించింది. అలాగే ఫేస్బుక్, మెసెంజర్, వాట్సప్, ఇన్స్టాగ్రాం సేవలనూ నిలిపేయాలంటూ ఆదేశాలు జారీ చేశారు. 4జీ మొబైల్ ఇంటర్నెట్ను ఆపేయాలంటూ మొబైల్ ఆపరేటర్లను ఆదేశించారు. ప్రజా భద్రతను పరిగణనలోకి తీసుకుని సోమవారం నుంచి మూడు రోజుల పాటు సెలవులు ప్రకటించారు. కర్ఫ్యూను దాటుకొని నిరసనకారులు ప్రధాని నివాసాన్ని ముట్టడించారు. వరుసగా అన్ని కార్యకలాపాలకు అంతరాయం ఏర్పడటంతో బంగ్లా ఆర్థిక వ్యవస్థకు 10 బిలియన్ల డాలర్ల నష్టం వాటిల్లినట్లు అంచనా.

**నిరసనలు ఎందుకు..?** 1971లో బంగ్లాదేశ్ స్వాతంత్ర్యం కోసం పోరాడిన వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో 30 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ హసీనా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం తీవ్ర వివాదాస్పదమైంది. ప్రభుత్వ నిర్ణయం వివక్ష పూరితంగా ఉందని, స్వాతంత్ర్య పోరాటంలో కీలకంగా వ్యవహరించిన ఆవామీ లీగ్ పార్టీ (హసీనా నేతృత్వంలోని) మద్దతుదారులకే అది ప్రయోజనం చేకూరుస్తుందనే వాదన మొదలైంది. దీంతో.. రిజర్వేషన్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు ఆందోళన బాట పట్టారు. ఇవి దేశవ్యాప్తంగా వ్యాపించడం, ఈ క్రమంలో చోటుచేసుకున్న ఘర్షణల్లో వందల మంది ప్రాణాలు కోల్పోయారు.

**సుప్రీంకోర్టు తీర్పుతో..** దేశంలో హింస తారస్థాయికి చేరుకున్న తరుణంలో.. వీటిపై బంగ్లా సుప్రీం కోర్టు కీలక తీర్పు వెలువరించింది. ప్రభుత్వం కల్పించిన 30 శాతం రిజర్వేషన్లను ఐదు శాతానికి కుదించాలని ఆదేశించింది. న్యాయ స్థానం ఆదేశాలను హసీనా ప్రభుత్వం కూడా అంగీకరించింది. దీంతో పరిస్థితులు సద్దుమణుగుతాయని భావించినప్పటికీ.. ఆందోళనకారులు మాత్రం వెనక్కి తగ్గలేదు. దేశంలో హింసకు కారణమైన ప్రధానమంత్రి షేక్ హసీనా రాజీనామా చేయాలనే డిమాండ్తో ప్రదర్శనలు కొనసాగాయి. ఇటీవల జరిగిన ఘర్షణలతో సహా మొత్తంగా 300 మంది ఈ ఆందోళనల్లో చనిపోయారు.

**నిరసనకారులు కాదు.. ఉగ్రవాదులు: షేక్** దేశంలో తాజా పరిణామాలపై స్పందించిన ప్రధాని షేక్ హసీనా.. ఆందోళనకారులు విధ్వంసం సృష్టిస్తున్నారని ఆరోపించారు. విధ్వంసాలకు పాల్పడేవారు నిరసనకారులు కారని.. ఉగ్రవాదులని ఘాటుగా వ్యాఖ్యానించారు. వారిని సంకెళ్లతో బంధించాలన్నారు. దేశంలో ఆందోళనలు తీవ్రమవడానికి ప్రధాన ప్రతిపక్షమైన బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీతోపాటు ఇటీవల నిషేధానికి గురైన జమాతే ఇస్లామి పార్టీ కారణమని అధికార పార్టీ ఆరోపిస్తోంది. ఈ పార్టీలే హింసకు ఆజ్యం పోశాయని దుయ్యబట్టింది.

విపక్షాలు మాత్రం.. ఆందోళనలకే మద్దతు ఇచ్చామని, అశాంతికి తాము కారణం కాదని పేర్కొంటున్నాయి. ఆందోళనకారులు బంగ్లాదేశ్ జెండాలు ఊపుతూ ఢాకాలోని ప్రధాని అధికారిక నివాసం గణభవన్ను చుట్టుముట్టారు. ఈ సందర్భంగా నిరసనకారులకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్గా మారాయి.

## భారత్ - బంగ్లా మధ్య రైళ్లు, విమానాల రద్దు

● బంగ్లాదేశ్ అస్థిరత భారత్‌లోని పలు ప్రాంతాలపై ప్రభావం ● పరిస్థితిని మోడీకి వివరించిన మంత్రి జైశంకర్ ● హసీనాకు ఆశ్రయమివ్వడానికి భారత్ ససేమిరా?



ఢిల్లీ: బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా రాజీనామా చేసి సోమవారం ప్రత్యేక విమానంలో ఢిల్లీలోని హిండన్ ఎయిర్బేస్కు చేరుకున్నారు. ఈ క్రమంలో బంగ్లాదేశ్లోని ప్రస్తుత పరిస్థితిని కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ ప్రధాని మోడీకి వివరించారు. బంగ్లాదేశ్లోని అశాంతి భారతదేశంలోని కొన్ని ప్రాంతాల్లో అస్థిరతకు దారితీస్తుందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆ దేశంలో అస్థిరత భారత్లోని పలు ప్రాంతాలపై ప్రభావం చూపుతుందని మాజీ విదేశాంగ కార్యదర్శి హర్ష్ వర్ధన్ ష్రింగ్లా హెచ్చరించారు. బంగ్లాదేశ్ ప్రయోజనాలను రక్షించడానికి అన్ని పార్టీలు సహకరించాలని ఆయన కోరారు. ఇక బంగ్లాలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో కేంద్రం కీలక నిర్ణయం తీసుకున్నది. బంగ్లాదేశ్కు వెళ్లే అన్ని రైళ్లను రద్దు చేసినట్లు భారతీయ రైల్వే అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు. బంగ్లాదేశ్ పరిణామాల నేపథ్యంలో భారత్ నుంచి బంగ్లాదేశ్ వెళ్ళే ఎయిర్ ఇండియా విమాన సర్వీసులను రద్దు చేస్తున్నట్లుఎయిర్ ఇండియా ప్రకటించింది. ప్రయాణికులు సహకరించాలని కోరింది.

**కేబినెట్ సబ్ కమిటీ భేటీ..** బంగ్లాదేశ్లో పరిణామాల నేపథ్యంలో భారత భద్రతా వ్యవహారాల కేబినెట్ ఉప సంఘం అత్యవసరం భేటీ అయ్యింది. ప్రధాని మోదీ అధ్యక్షతన ఈ భేటీ జరుగుతోంది. పొరుగు దేశంలో తాజా పరిస్థితులు, దేశంలో ముందస్తుగా చేపట్టాల్సిన భద్రతా చర్యలపై సమీక్షించనున్నారు. ప్రధాని మోదీ నివాసంలో జరుగుతున్న ఈ భేటీలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్, జైశంకర్, అజిత్ ధోవల్ పాల్గొన్నారు.

**ఎల్ఐసీ మూసివేత.. హసీనాకు భారత్ షాక్..**

బంగ్లాదేశ్లో ఉద్రిక్తత పరిస్థితులు ఉండటంతో అక్కడి భారతీయ జీవిత బీమా సంస్థ తమ కార్యాలయాలను మూసేస్తున్నట్లు సోమవారం ప్రకటించింది. ఆగస్టు 7 వరకు తమ కార్యాలయాలు మూసేస్తున్నట్లు వెల్లడించింది. కాగా.. బంగ్లా ప్రభుత్వం సోమవారం నుంచి ఆగస్టు 7 వరకు దేశవ్యాప్త కర్ఫ్యూ విధించిన విషయం తెలిసిందే. రాజీనామా అనంతరం భారత్కి వచ్చిన షేక్ హసీనాకు కేంద్ర ప్రభుత్వం షాకిచ్చినట్లు తెలుస్తోంది. బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు తాత్కాలికంగా సహాయం, రక్షణ కల్పించేందుకు భారత్ సిద్ధంగా ఉంది. కానీ షేక్ హసీనాకు పూర్తి స్థాయిలో ఇక్కడే ఆశ్రయం కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం నిరాకరించినట్లు సమాచారం. నరేంద్ర మోదీ ప్రభుత్వం హసీనాకు రక్షణ కల్పించి, ఆశ్రయం ఇచ్చేందుకు సిద్ధంగా లేదని జాతీయ మీడియా సంస్థల్లో కథనాలు వస్తున్నాయి. దాంతో షేక్ హసీనా భారత్ నుంచి యూరప్ దేశాలకు వెళ్లున్నారట. ఆమె ఫిన్లాండ్ లేక స్విట్జర్లాండ్కి వెళ్తారని వార్తలు వెలువడుతున్నాయి.

# తెలంగాణలో నాలుగో ఫ్యూచర్ సిటీ

● అత్యధిక పెట్టుబడులు ● తీసుకురావడంలో భాగస్వాములు కావాలని పిలుపు
● న్యూజెర్సీలో జరిగిన ఎన్నారైల ఆత్మీయ సమ్మేళనంలో సిఎం రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రానికి అత్యధిక పెట్టుబడులు తీసుకురావాలనే లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనకు వెళ్లారు. అందులో భాగంగా ఆదివారం అమెరికాలోని న్యూజెర్సీలో జరిగిన ఎన్నారైల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రానికి అత్యధిక పెట్టుబడులు తీసుకురావడంలో భాగస్వాములు కావాలని తెలుగు రాష్ట్రాల ప్రవాసులకు పిలువునిచ్చారు. తెలంగాణ మీ జన్మభూమి, మీ దేశంలో మీరు పెట్టిన ప్రతి పెట్టుబడికి తప్పకుండా ప్రయోజనం ఉంటుంది. అంతకు మించిన అత్యుత్తమ ప్రతిఫలం ఉంటుంది. మన ప్రాంత అభివృద్ధిలో భాగస్వామ్యం పంచుకుంటే అంతకు మించిన సంతృప్తి బోనస్ గా లభిస్తుంది. గత సంవత్సరం టీపీసీసీ అధ్యక్షుని హోదాలో అమెరికాకు వచ్చాను. పదేండ్ల పాటు సాగిన దుష్పరిపాలనకు, విధ్వంసాలకు విముక్తి పలికి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే మళ్లీ వస్తానని చెప్పాను. నేను ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాను అని సీఎం రేవంత్ ఎన్నారైలకు గుర్తు చేశారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని తమ ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని సీఎం స్పష్టం చేశారు. ఇప్పటికే రైతులు, మహిళలు, యువకుల సంక్షేమం, అభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీతో పాటు, ఇన్ పుట్ సబ్సిడీగా రైతు భరోసా, నిరుద్యోగులకు ఉద్యోగాలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కు వంట గ్యాస్ సిలిండర్, నిరుపేదలకు 200 యూనిట్ల ఉచిత గృహజ్యోతి విద్యుత్తు, ఉపాధ్యాయులకు పదోన్నతులు, విద్యార్థులకు నాణ్యమైన విద్య పథకాలను అమలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఇది ప్రారంభం మాత్రమే అని.. భవిష్యత్తు ప్రణాళికలతో తమ ప్రభుత్వం ముందుకు వెళుతుందని రేవంత్ తెలిపారు. తమ పరిపాలనపై ఎలాంటి అపోహలు, ఆందోళనలకు తావు లేదని, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని సమ్మిళిత ఆర్థిక వృద్ధిని వేగంగా సాధించే తమ ప్రభుత్వం కొత్త పారిశ్రామిక విధానాన్ని తీసుకు వస్తుందని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. నిధుల సమీకరణతో పాటు ఎక్కువ మందికి ఉపాధి కల్పన, నైపుణ్యాల వృద్ధికి అందులో సమానమైన ప్రాధాన్యమిస్తామని హామీ ఇచ్చారు.ఎన్నికల ముందు మాపై ఎంతో విష ప్రచారం జరిగింది.. గిట్టని వాళ్లందరూ అసలు కాంగ్రెస్ అధికారంలోకి రాదని అన్నారు. వచ్చినా అది ఉండనే ఉండదన్నారు. ఇప్పుడు రాష్ట్రంలో అభివృద్ధి మందగిస్తుందంటూ లేని పోని అపోహలు కల్పించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే వాళ్లకు తగిన బుద్ధి చెప్పాం. అబద్ధాలకోరుల మాటలు తప్పు అని మరోసారి నిరూపిస్తాం. హైదరాబాద్ ను భారతదేశంలోనే కాదు.. ప్రపంచంలోనే అగ్రగామి నగరంగా అభివృద్ధి చేసేందుకు పోటీ పడతాం అని సీఎం వెల్లడించారు.మీ నైపుణ్యాలు, మీ ప్రతిభా పాటవాలతో అమెరికాను పటిష్టంగా, సంపన్నంగా మార్చారని ప్రవాసులను ముఖ్యమంత్రి అభినందించారు. ఇకపై తెలంగాణకు మీ సేవలు అందించాలని స్వాగతించారు. తెలంగాణలో మెట్రో కోర్ అర్బన్ తో పాటు, సెమీ అర్బన్, రూరల్ క్లస్టర్లుగా విభజించి పెట్టుబడులకు ప్రత్యేకమైన వ్యవస్థలను రూపొందిస్తున్నామని చెప్పారు. ఈస్ట్ కోస్ట్ ఇండియన్ కమ్యూనిటీకి చెందిన పలువురు ముఖ్యులతో సీఎం మాట్లాడుతూ.. హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ తరహాలో నాలుగో నగరంగా ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. ప్రపంచ స్థాయి మాస్టర్ ప్లాన్ తో హైదరాబాద్ ను అత్యున్నత స్థాయి నగరంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. హైదరాబాద్ ను అభివృద్ధి చేసేందుకు మీరందరూ కలిసి రావాలని ప్రవాసులకు సీఎం పిలువునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన ఓవర్సీస్ కాంగ్రెస్ పార్టీ అమెరికా అధ్యక్షుడు మొహిందర్ సింగ్ గిల్జియాన్ మాట్లాడుతూ మిమ్మల్ని ముఖ్యమంత్రిగా చూడాలన్న మా కోరిక నెరవేరింది. ఇప్పుడు రాహుల్ గాంధీని భారత ప్రధానిని చేయడానికి మనమందరం కష్టపడాలి... అన్నారు. సాఫ్ట్వేర్, ఫార్మా, వ్యాక్సిన్లు, హెల్త్కేర్, ఆర్టిఫిషియల్ రంగాల్లో తెలంగాణ బలమైన స్థావరంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలనే ప్రచారంలో ప్రభుత్వంతో కలిసి పాల్గొంటామని సీఎం కి ఎన్నారైలు హామీ ఇచ్చారు. అంతకుముందు తెలంగాణ సంస్కృతిని చాటి చెప్పే పాటలు, నృత్యాలతో కూడిన భారీ ప్రదర్శనను చిన్నారులతో ఏర్పాటు చేశారు.

**తెలంగాణ స్కిల్స్ యూనివర్సిటీ చైర్పర్సన్గా ఆనంద్ మహీంద్రా: సీఎం రేవంత్ రెడ్డి**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ స్కిల్స్ యూనివర్సిటీ చైర్పర్సన్గా ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ విషయాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్వయంగా వెల్లడించారు. అమెరికా పర్యటనలో న్యూజెర్సీలో ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పీపీపీ మోడల్ లో స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామని తెలిపారు. దీనికి చైర్పర్సన్గా ఉండాలని ఆనంద్ మహీంద్రాను తాను రిక్వెస్ట్ చేశానని, రెండు రోజుల్లో ఆయన బాధ్యతలు చేపడతారని వెల్లడించారు. ప్రపంచంలో నైపుణ్యానికి చాలా డిమాండ్ ఉందని, అందుకే తెలంగాణలో స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామని వివరించారు. ఇందులో ఐటీ, వైద్య, క్రీడా రంగాలతో పాటు పలు అంశలపై శిక్షణనిస్తామని తెలిపారు. తెలంగాణలో పెట్టుబడులకు తమ ప్రభుత్వం రెడ్ కార్పెట్ తో స్వాగతం పలుకుతుందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. పెట్టుబడులు తీసుకొచ్చేందుకు ఎన్నారైలు సహకరించాలని ఆయన కోరారు. తమ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే ఇన్వెస్టర్లకు ప్రభుత్వం తరవున పూర్తి సహకారం అందిస్తామని హామీయిచ్చారు. హైదరాబాద్ లో పెట్టుబడులకు మంచి అవకాశాలున్నాయని.. ప్రపంచంతోనే తెలంగాణ పోటీ పడుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడంలో ఎన్నారైలు కీలకపాత్ర పోషించారని ప్రశంసించారు. బీఆర్ఎస్ ఓటమితో తెలంగాణకు స్వేచ్ఛ లభించిందని, పదేళ్ల పాలనలో వందేళ్ల విధ్వంసం జరిగిందని సీఎం రేవంత్ విమర్శించారు. ఎన్నారైల సహకారంతో అధికారంలోకి వచ్చిన ప్రజా ప్రభుత్వంలో 90 రోజుల్లో 30 వేల ఉద్యోగాలకు నియామకపత్రాలు ఇచ్చిందని తెలిపారు. మరో 35 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చిందని చెప్పారు. ఈసారి అసెంబ్లీ సమావేశాలు సజావుగా జరిగాయని.. బీఆర్ఎస్ చర్చల్లో పాల్గొనకుండా తప్పించుకునే ప్రయత్నం చేసిందన్నారు. కాగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటన సందర్భంగా అంతకుముందు న్యూజెర్సీలో కాంగ్రెస్ అభిమానులు భారీ కార్ ర్యాలీ నిర్వహించారు.

# మధిరలో ఆగ్రో ఇండస్ట్రీస్ కేంద్రం

● రింగ్ రోడ్ల నిర్మాణాకి ప్రణాళికలు ● మధిరను పెద్ద నగరంగా తయారు చేస్తాం ● డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



తెలంగాణ బ్యూరోప్రతినిధి: మధిర చుట్టూ రింగ్ రోడ్ల ను ఏర్పాటుచేసి నగరాన్ని అభివృద్ధి చేస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఖమ్మం జిల్లా మధిరలో 25 ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్క్ నిర్మాణానికి ఉప ముఖ్యమంత్రి బట్టి బట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సభలో బట్టి విక్రమార్క మాట్లాడుతూ.. రెండు రాష్ట్రాలకి సరిహద్దుగా ఉన్న మధిర పట్టణం ఇండస్ట్రియల్ పార్కు ద్వారా ఇంకా నగర స్థాయిలోకి అభివృద్ధి చేస్తామన్నారు. ఇటు జాతీయ రహదారులు, రాష్ట్రీయ రహదారులకి జంక్షన్ గా మదిర కేంద్రాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. మదిరని పెద్ద నగరంగా తయారు చేయడానికి కృషి చేస్తామన్నారు. మధిర చుట్టూ రింగ్ రోడ్ల ను ఏర్పాటుచేసి నగరాన్ని అభివృద్ధి చేస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. దీనికోసం ఒక కార్యాచరణ ప్రణాళిక కూడా సిద్ధం చేస్తున్నామని తెలిపారు. విద్యా వైద్య పరంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి పెడుతున్నామని తెలిపారు. ఆగ్రో ఇండస్ట్రీస్ కేంద్రాన్ని కూడా మధిరలో ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. కోల్డ్ స్టోరీ నిర్మాణం చేపడతామన్నారు. పరిశ్రమల శాఖ ప్రత్యేక దృష్టిని సారించాలని అధికారులను కోరుతున్నామన్నారు. స్వశక్తిగా వ్యాపారం చేసుకునేందుకు 84 ఎకరాల్లో 45 కోట్లతో ఇండస్ట్రియల్ పార్క్ నిర్మాణం ఏర్పటు చేస్తున్నట్లు వెల్లడించారు. మధిర నియోజకవర్గం వ్యవసాయం రంగంతో పాటు పారిశ్రామికగా అభివృద్ధి చెందాలన్నారు. రాష్ట్రంలో యువత, మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేందుకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని తెలిపారు. లక్ష కోట్ల రుణాలు అందించేందుకే ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. మధిరలో బైపాస్ రోడ్లు నిర్మించేందుకు ప్రణాళికలు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు

## సాగర్ నీటితో ఎడమ కాలువ కింద ఉన్న చెరువులన్నిటిని నింపాలి

● ఈనెల 3 లోపు లిఫ్ట్ ఇరిగేషన్ల మరమ్మతులు పూర్తి చేయాలి ● కోదాడ,హుజూర్ నగర్ నియోజకవర్గాలలో ఇరిగేషన్, ఆర్అండ్బి ● పంచాయతీరాజ్, విద్య, వైద్య శాఖలపై అధికారులతో సమీక్ష ● అలసత్వం వహిస్తున్న అధికారులపై ఆగ్రహం ● హుజూర్‌నగర్ ఇరిగేషన్ డిఈని సస్పెండ్ చేయాలని కలెక్టర్‌కు ఆదేశం

కోదాడ ఆగస్టు 5 (మేజర్ న్యూస్ ) : నాగార్జునసాగర్ ప్రాజెక్టు నీటితో ఎడమకాలువ కింద ఉన్న చెరువులన్నీటిని నింపాలని, అందుకు అధికారులు తగు చర్యలు తీసుకోవాలని భారీ నీటిపారుదల, సివిల్ సప్లై శాఖ మంత్రి నల్ల మాధఉత్తంకుమార్ రెడ్డి ఆదేశించారు. సోమవారం కోదాడలోని కాశీనాథం ఫంక్షన్ హాల్ లో కోదాడ,హుజూర్ నగర్ నియోజకవర్గాల పరిధిలోని ఇరిగేషన్ శాఖకు సంబంధించిన లిఫ్టుల నిర్వహణ, ఆర్ అండ్ బి పంచాయత్ రాజ్ విద్య వైద్య శాఖలపై మంత్రి సమీక్ష జరిపారు. ఎడమ కాలువ కింద మేజర్ కాలువలకు పూర్తిస్థాయిలో నీటిని విడుదల చేయాలని ఆదేశించారు. ముందుగా ఇరిగేషన్ శాఖ పై సమీక్ష చేసిన మంత్రి రెండు నియోజకవర్గాలలోని లిఫ్టుల మరమ్మత్తుల పనులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అధికారులు చెప్పిన సమాధానాలకు సంతృప్తి చెందని మంత్రిఅగ్ర వ్యక్తం చేశారు.

గత నెల రోజుల క్రితం వే శాఖలపై చేసిన సమీక్షకు ఇప్పటికి ఏమీ తేడా లేకపోవడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. ఈనెల 30వ తేదీ వరకు నియోజకవర్గాలలోని లిఫ్టుల మరమ్మత్తులు 90 శాతం పూర్తి చేసి రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించారు. ఒకొక్క లిఫ్ట్ పై సమీక్ష చేసిన మంత్రి హుజూర్నగర్ నియోజకవర్గంలోని లిఫ్ట్ పై డి ఈ నవీకాంత్ ఇచ్చిన అసంతృప్తి సమాధానానికి ఆగ్రహం వ్యక్తం చేసిన మంత్రి నవీకాంత్ను సస్పెండ్ చేయాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. అంతకుముందు అధికారులు నివేదిక చెప్పుతుండగా అడ్డు తగిలిన రైతులు జరగని పనులను జరిగినట్టుగా చెబుతున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఆర్ అండ్ బి శాఖలపై సమీక్షించిన మంత్రి రెండు నియోజకవర్గాల్లో జరుగుతున్న సంబంధిత పనులనుసమీక్షించారు. అదేవిధంగా కొత్తగా మంజూరైన వాటికి టెండర్లను త్వరగా పిలవాలని అధికారులను ఆదేశించారు. విద్య పై సమీక్ష జరుగుతుండగా కెఆర్ఆర్ ప్రభుత్వ ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేయాలని



పలువురు మంత్రిని కోరారు. 24 గంటలు వైద్య సదుపాయం అందేలా ఆదేశించాలని పలువురు కోరారు.

నాలుగు శాఖలపై జరిగిన సమీక్షలో ఆదేశించిన విధంగా అన్ని పనులు త్వరగా పూర్తి కావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు, మాజీ ఎడమ కాలువ చైర్మన్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా కలెక్టర్, ఎస్పీలు, డి ఈ లు , ఏఈలు రెండు నియోజకవర్గాల్లోని రైతులు నాయకులు పాల్గొన్నారు.

### వికారాబాద్ జిల్లాలో రూ.185.92 కోట్లతో

## పలు అభివృద్ధి పనులను శంకుస్థాపన

● దీంట్లో స్పీకర్ మంత్రులు శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డిలున్నారు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్ (ఆగస్టు 05): వికారాబాద్ జిల్లాలో రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, అసెం బ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్ తో కలిసి 185. 92 కోట్ల రూపా యలతో పలు అభివృద్ధి పనులకు సోమవారం శంకుస్థాపన, ప్రారం భోత్సవాలు చేశారు. వికా రాబాద్ నియోజ కవర్గంలో రాష్ట్ర శాసనసభ సభా పతి గడ్డం ప్రసాద్ కుమార్, రెవెన్యూ, గృహ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లు 60 కోట్ల నిధులతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఆలం పల్లి నుండి రాళ్లచిట్టంపల్లి వరకు డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు 12 కోట్ల వ్యయంతో, వికారాబాద్ జిల్లా కేంద్రంలో 4 సూటెడ్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నిర్మాణానికి 6 కోట్ల వ్యయంతో, మర్పల్లి నుండి కోట్ పల్లి వరకు వివిధ అనుసంధాన రోడ్ల నిర్మాణానికి 42 కోట్ల రూపాయలతో నిర్మాణ పనుల శంకుస్థాపనలు చేశారు.ముందుగా జిల్లా పర్యటనకు విచ్చేసిన శాసనసభ సభాపతి, మంత్రికి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమ్మాల్లో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, రోడ్లు భవనాల శాఖ కార్యదర్శి హరిచందన, ఇంజనీర్ ఇన్ చీఫ్ మోహన్ నాయక్, ఎస్ఈ వసంత నాయక్ , ఇంచార్జ్ ఇఇ శ్రీధర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, వైస్ చైర్మన్ శంషాద్ బేగం, వివిధ శాఖల అధికారులు , ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.అనంతరం తాండూరు నియోజకవర్గంలో సోమవారం రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, రెవెన్యూ, గృహ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తాండూర్ శాసనసభ్యుడు బుయ్యని మనోహర్ రెడ్డి తో కలిసి వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. పెద్దేముల్ మండలం, మన్నాన్ పల్లి వద్ద తాండూర్ నుండి వికారాబాద్ వరకు మొదటి వరుస నుండి రెండు వరుసల రోడ్డుగా నిర్మాణం గావించి పటిష్ట పరచేందుకు 48 కోట్ల 80 లక్షల వ్యయంతో చేపట్టే పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా తాండూర్ పట్టణ కేంద్రంలో అమృత్ 2.0 నీటి పథకం ద్వారా నీటి సరఫరా అభివృద్ధికై 27.50 కోట్ల వ్యయంతో చేపట్టే పనులు, తాండూర్ మండలం గొల్లచెరువు సుందరీకరణ, మురుగు నీటి మళ్లింపులకు బాక్స్ డ్రైన్ నిర్మాణ పనులకు 488 లక్షల వ్యయంతో, ముర్షాదర్గా జంక్షన్ నుండి సీసీ రోడ్డు, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు 1.60 కోట్ల వ్యయంతో చేపట్టే పనులకు శిలాఫలక శంకుస్థాపనలు చేపట్టారు.

# గోదావరి నీరు వృథాగా సముద్రంలోకి

● కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ధ్వజం

తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః ఎల్లంపల్లి నుంచి కేవలం 11 టీఎంసీల నీరు మాత్రమే వచ్చిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. మిడ్ మానేరు, లోయర్ మానేరు నుంచి ఒక్క చుక్క నీరు రాలేదని స్పష్టం చేశారు. సోమవారం నాడు ఢిల్లీ వేదికగా గంగుల కమలాకర్ మీడియాతో మాట్లాడుతూ... కన్నెపల్లి నుంచి నీటిని లిఫ్ట్ చేయమని తాము సూచిస్తున్నా ప్రభుత్వం వినడం లేదని ధ్వజమెత్తారు. వరద వస్తేనే నీటిని ఇస్తామని ప్రభుత్వం చెప్పడం అన్యాయమని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆందోళన వ్యక్తం చేశారు. గోదావరి నీరు వృథాగా సముద్రంలోకి పోతోందని చెప్పారు. ఎస్సారెస్పీ నుంచి నీళ్లు లేవని చెప్పారు. కన్నెపల్లి నుంచి నీటిని ఎందుకు లిఫ్ట్ చేయరని ప్రశ్నించారు. చాలా జిల్లాల్లో తాగు, సాగు నీరు లేకుండా పోయిందని విమర్శించారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ సాకు చూపుతూ నీటిని లిఫ్ట్ చేయడం లేదని మండిపడ్డారు. తెలంగాణ ప్రజల గొంతు ఎండిపోయేలా చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా కన్నేపల్లి పంప్ ఆన్ చేసి మిడ్ మానేరు నింపాలని గంగుల కమలాకర్ డిమాండ్ చేశారు. అన్నారం, మేడిగడ్డ ద్వారా వివిధ రిజర్వాయర్లు నింపితే వచ్చే నీరు పాత మెదక్ జిల్లాకు చేరేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. మల్లన్న సాగర్ నింపి కూడవెల్లి వాగు ద్వారా గజ్వేల్ నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు నీరు అందేదని చెప్పారు. మొత్తంగా 3 లక్షల ఎకరాలకు నీరు అందించే అవకాశం ఉందన్నారు.





## ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో

# వర్సిటీ నిర్వహణ

● యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ చైర్మన్‌గా ఆనంద్ మహీంద్రా
● అమెరికాలో ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరో్ప్రతినిధి: అగ్రరాజ్యం అమెరికా పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. తెలంగాణ ఏర్పాటు చేయబోతున్న యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి చైర్మన్గా మహీంద్రా అండ్ మహీంద్రా గ్రూప్ చైర్మన్ ఆనంద్ మహీంద్ర పేరును ప్రకటించారు. ఆనంద్ మహీంద్రాను ఈ మేరకు నియమించబోతున్నట్టు అమెరికాలో సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఈ మేరకకు త్వరలోనే అధికారికంగా ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉంది. కాగా యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని సీఎం రేవంత్ రెడ్డి ఇటీవలే అసెంబ్లీ వేదికగా ప్రకటించారు. ఈ మేరకు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్బాబు స్కిల్ వర్సిటీ బిల్లును శాసనసభలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లుపై చర్చ జరిగింది. వర్సిటీలో 17 కోర్సులు ప్రవేశపెట్టి, ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. యువత వద్ద కేవలం సర్టిఫికెట్లు మాత్రమే ఉంటే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దొరకడం కష్టంగా మారిందనే విషయాన్ని గుర్తించిన తెలంగాణ ప్రభుత్వం.. పోటీ ప్రపంచానికి అనుగుణంగా నైపుణ్యాలు పెంపొందించడమే లక్ష్యంగా ఈ యూనివర్సిటీని ఏర్పాటు చేయబోతోంది. యూనివర్సిటీలో యువతకు సాంకేతిక నైపుణ్యాలు నేర్పించనున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంలో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని నిర్వహించనున్నారు. సర్టిఫికెట్ కోర్సులను మూడు రకాలుగా అందించనున్నారు. కొత్తగా ఏర్పాటు చేయనున్న స్కిల్ వర్సిటీలో డిగ్రీ పట్టా ఇవ్వాలని నిర్ణయించారు. ఫీజు ఏడాదికి రూ.50 వేలుగా నిర్ణయించినట్టు ప్రభుత్వం అసెంబ్లీలో పేర్కొంది. ఇక రీయింబర్స్మెంట్, హాస్టల్ వసతి కల్పిస్తామని తెలిపింది. తాత్కాలికంగా హైదరాబాద్లోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీలో 1500 మందికి, నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ (నాక్)లో 500 మందికి 6 కోర్సుల్లో తరగతులు ప్రారంభిస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఆ తర్వాత క్రమక్రమంగా యూనివర్సిటీని భవిష్యత్తులో జిల్లాలకూ విస్తరిస్తామని తెలంగాణ ప్రభుత్వం చెప్పింది. రాష్ట్రంలో 20 లక్షల మందికి పైగా యువత ఉపాధి అవకాశాల కోసం ఎదురుచూస్తున్నారని, అందరికీ ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించడం సాధ్యం కాదు కాబట్టి వీలైనన్ని అవకాశాలను కల్పించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని చెప్పారు. 2 లక్షల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామని, ఇందుకోసం త్వరలోనే జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని మంత్రి శ్రీధర్ బాబు చెప్పిన విషయం తెలిసిందే. ఆరోగ్యం, ఔషధాలు, కృత్రిమ మేధ, లైఫ్ సైన్సెస్, బ్యాంకింగ్, యానిమేషన్ వంటి 12 రంగాలకు చెందిన బోధన ఉంటుందన్నారు. వర్సిటీ కోసం ముచ్చర్లలో 57 ఎకరాల భూమిని కేటాయించామని, అక్కడ శాశ్వత క్యాంపస్ ఏర్పాటవుతుందని మంత్రి శ్రీధర్బాబు అసెంబ్లీ ప్రకటించిన విషయం తెలిసిందే.



# సుప్రీం కోర్టులో కేసు వేస్తాం

● పార్టీ మారిన ఎమ్మెల్యేలపైన అనర్హత వేటు తప్పదు
● ఢిల్లీలో ప్రముఖ న్యాయ కోవిదులతో సమావేశం
● కేటీఆర్ ఆధ్వర్యంలో సీనియర్ నాయకుల బృందం చర్చలు



:తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత విషయంలో న్యాయపరమైన చర్యలు తీసుకునేందుకు బీఆర్ఎస్ ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఈ మేరకు ఢిల్లీలోని పలువురు ప్రముఖ న్యాయ కోవిదులతో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో సీనియర్ నాయకుల బృందం చర్చలు జరిపింది. అటు రాజ్యాంగ నిపుణులతోనూ ఇవాళ పార్టీ ప్రతినిధి బృందం సమావేశమైంది. ఇప్పటికే పార్టీ ఫిరాయింపుల విషయంలో మణిపూర్కు సంబంధించిన ఎమ్మెల్యే సహా సుప్రీంకోర్టు పలు తీర్పులు ఇచ్చిందని రాజ్యాంగ నిపుణులు చెట్పట్ ఆర్యమా సుందరం పార్టీ బృందానికి తెలిపారు. గతంలో మాదిరిగా అనర్హత వేటు విషయంలో సుదీర్ఘ కాలం పాటు నిర్ణయం తీసుకోకుండా స్పీకర్ ఈ అంశాన్ని నాన్చలేరని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ముగ్గురు ఎమ్మెల్యేల అనర్హత వేటుకు సంబంధించి హైకోర్టులో వేసిన పిటిషన్తో పాటు, పార్టీ మారిన ఎమ్మెల్యేలపైన స్పీకర్కు చేసిన ఫిర్యాదు విషయాన్ని, వాటికి సంబంధించిన పత్రాలను న్యాయ నిపుణులకు బీఆర్ఎస్ నేతలు అందించారు. ఈ విషయంలో ప్రస్తుతం సుప్రీంకోర్టు మార్గదర్శకాలు స్పష్టంగా ఉన్నందున హైకోర్టు సైతం ఎక్కువ కాలం వాయిదా వేసే అవకాశం లేదని న్యాయ నిపుణులు తెలిపారు. హైకోర్టు నిర్ణయం త్వరగా ప్రకటించకుంటే సుప్రీంకోర్టుకు వెళ్లే అవకాశం ఉందన్నారు. సుప్రీంకోర్టు తీర్పులతోపాటు న్యాయ కోవిదులు, రాజ్యాంగాన్ని నిపుణులు చెబుతున్న సలహాలు, సూచనల మేరకు న్యాయపోరాటం కొనసాగిస్తామని కేటీఆర్ తెలిపారు. త్వరలోనే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామన్నారు. హైకోర్టు లేదా సుప్రీంకోర్టు ద్వారా నెల రోజుల్లో పార్టీ మారిన ఎమ్మెల్యేలపైన అనర్హత వేటు అంశం తేలిపోతుందని కేటీఆర్ విశ్వాసం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఉప ఎన్నికలు తప్పవని పార్టీ మారిన ఎమ్మెల్యేలకు ప్రజాక్షేత్రంలోనే బుద్ధి చెప్తామన్నారు. ఒకవైపు జాతీయ స్థాయిలో పార్టీ ఫిరాయింపులపైన సుద్దపూస ముచ్చట్లు చెబుతూ తెలంగాణ రాష్ట్రంలో రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసేలా కాంగ్రెస్ పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తుందని కేటీఆర్ మండిపడ్డారు. త్వరలోనే కోర్టుల సహాయంతో కాంగ్రెస్కు సరైన గుణపాఠం చెబుతామన్నారు. రాజ్యాంగ నిపుణులు, న్యాయ కోవిదులతో జరిగిన సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు ఎమ్మెల్యేలు హరీష్ రావు, జగదీష్ రెడ్డి, గంగుల కమలాకర్, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర సహా పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# యథా రాజా తథా ప్రజా

● దళిత మహిళపై ఇంత దాష్టీకమా? ● ఇదేనా ఇందిరమ్మ పాలన? ఇదేనా ప్రజాపాలన?
● దొంగతనం ఒప్పుకోవాలంటూ థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తారా ● దళిత మహిళపై దాడిని ఖండించిన కేటీఆర్

తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః దళిత మహిళపై పోలీసుల దాడిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. పోలీసుల తీరుపై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ఎమ్మెల్యే స్పందిస్తూ.. దళిత మహిళపై ఇంత దాష్టీకమా? ఇదేనా ఇందిరమ్మ పాలన? ఇదేనా ప్రజాపాలన? దొంగతనం ఒప్పుకోవాలంటూ థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తారా? మహిళా అని కూడా చూడకుండా ఇంత అమానవీయంగా ప్రవర్తిస్తారా? నిక్కర్ తొడిగి, బూటు కాళ్లతో తన్నటమా..! ఇంత కర్కశత్వమా... సిగ్గు సిగ్గు..! కొడుకు ముందే చిత్ర హింసలా? అంటూ మండిపడ్డారు. రక్షించాల్సిన పోలీసులతోనే రక్షణ లేని పరిస్థితా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏం జరుగుతోంది ఈ రాష్ట్రంలో... మహిళలంటే ఇంత చిన్నచూపా అని ప్రశ్నించారు. ఓ వైపు మహిళలపై అత్యాచారాలు, అవమానాలు.. మరోవైపు దాడులు, దాష్టీకాలు..! యథా రాజా తథా ప్రజా అన్నట్లు ముఖ్యమంత్రే స్వయంగా ఆడబిడ్డలను అవమానిస్తుంటే.. పోలీసులు మాత్రం మేమేమీ తక్కువ అన్నట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు గుప్పించారు. ఆడబిడ్డలపై లాఠీ ఛార్జీలు, దాడులకు తెగబడుతున్నారన్నారు. ఆడబిడ్డల ఉసురు ఈ ప్రభుత్వానికి మంచిది కాదన్నారు. వాళ్లను గౌరవించకపోయినా ఫర్వాలేదని... ఇలా దౌర్జన్యాలు మాత్రం చేయవద్దని హితవుపలికారు. షాద్నగర్లో దళిత మహిళపై పోలీసులు వ్యవహరించిన తీరు అత్యంత నీచమన్నారు. ఈ ఘటనను బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు.

వెంటనే ఈ దాడికి పాల్పడిన పోలీసులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని... బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత మహిళలకు న్యాయం చేయాలన్నారు. దళిత వ్యతిరేక.. మహిళా వ్యతిరేక కాంగ్రెస్ సర్కారును తెలంగాణ సమాజం ఎప్పటికీ క్షమించదని కేటీఆర్ ట్వీట్ చేశారు. కాగా..బంగారం, నగదు అపహరించిందనే నెపంతో పోలీసులు ఓ దళిత మహిళను విచక్షణా రహితంగా కొట్టారు. దెబ్బలకు తాళలేక ఆమె స్పృహ కోల్పోవడంతో.. ఫిర్యాదుదారు కారులో ఇంటికి పంపించారు. రంగారెడ్డి జిల్లా షాద్నగర్లో జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. షాద్నగర్లోని అంబేద్కర్ కాలనీలో ఉంటున్న నాగేందర్.. తన ఇంట్లో 26 తులాల బంగారం, రూ. 2లక్షల నగదు చోరీకి గురైందని జూలై 24న షాద్నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. తమ ఇంటి సమీపంలో ఉండే సునీత, భీమయ్య దంపతులపై అనుమానం ఉందని చెప్పాడు. దీంతో డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ రామిరెడ్డి అదే రోజున సునీత, భీమయ్య దంపతులతో పాటు వారి 13 ఏళ్ల కుమారుడిని పోలీస్ స్టేషన్కు తీసుకెళ్లి విచారించారు. అనంతరం భీమయ్యను పంపించారు. ఆ తర్వాత నేరం ఒప్పుకోవాలని ఇన్స్పెక్టర్ తనను విచక్షణా రహితంగా కొట్టారని సునీత ఆరోపించింది. మగ పోలీసులు తనపై ఎక్కడపడితే దాడి చేశారని, తన కుమారుడిని లాఠీతో కొట్టారని తెలిపింది. తాను స్పృహ కోల్పోవడంతో నాగేందర్ కారులో తనను ఇంటికి పంపించారని వెల్లడించింది. అయితే, దొంగతనం కేసులో సునీతపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేసి 13 రోజులు గడుస్తున్నా.. ఆమెను ఎందుకు అరెస్టు చేయలేదన్న ప్రశ్నలు వస్తున్నాయి. ఆమెను కొట్టారని.. అరెస్టుకు ముందు ఆస్పత్రికి తీసుకువెళితే గాయాలు కనిపిస్తాయనే అరెస్టు చేయలేదన్న విమర్శలు వెల్లువెత్తారు.

# కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలి

● జాతీయ బిసి కమిషన్ చైర్మన్‌తో బీసీ సంఘం నేతల చర్చలు ● కేంద్రం బడ్జెట్‌లో బీసీల అభివృద్ధికి రెండు లక్షల కోట్లకు పెంచాలి ● ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మాదిరిగా హాస్టళ్ళు గురుకుల పాఠశాలల పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వాలి ● స్కాలర్ షిప్ పథకం దేశమంతటా అమలు చెయ్యాలని రాజ్యాంగ బద్ధమైన సంస్థగా సిఫార్స్ చెయ్యాలి
● బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, కేంద్ర ప్రభుత్వం బీసీల సంక్షేమానికి రెండు లక్షల కోట్ల బడ్జెట్ కేటాయించి ఆర్థిక, విద్య, ఉద్యోగ, శిక్షణ, అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని రాజ్యాంగ బద్ధమైన సంస్థగా జాతీయ బి.సి కమిషన్ కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని కోరారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు జాతీయ బీసీ కమిషన్ చైర్మన్ హంసరాజ్ గంగారాం ను ఢిల్లీలో లో కలిసి చర్చలు జరిపారు. ఈ చర్చలలో ఆర్.కృష్ణయ్య, బి.సి సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, గుజ్జ సత్యం, మురలి, సురేశ్, కిరణ్,శివ, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు. స్వాతంత్ర వచ్చి 76 సంవత్సరాలు గడిచిన 56% జనాభా గల బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయకపోవడం ఈ కులాల అభివృద్ధి జరగడం లేదు అన్నీ సామాజిక వర్గాలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ లు యున్నవి. కానీ బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయకపోవడం వలన అన్యాయం కాదాయని జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశంలోని 75 కోట్ల మంది బీసీలకు 2 వేల కోట్లు కేటాయించి 56 శాతం జనాభా ను అవమానించారని అన్నారు. కేంద్ర బడ్జెట్ 45 లక్షల 50 వేల కోట్లు ఉంటే 56 శాతం జనాభా గల బీసీలకు కేవలం 2 వేల కోట్లు కేటాయించారు. ఇది ఏ మూలకు సరిపోతుంది ప్రశ్నించారు. రాజ్యాంగ బద్ధమైన మండల్ కమిషన్ బిసి అభివృద్ధికి 40 సిఫార్సులు చేస్తే అందులో ఆర్థికాభివృద్ధికి 16 సిఫార్సులు చేశారు. కానీ ఇంతవరకు ఒక్క సిఫార్సు కూడా అమలు చేయలేదు. కేంద్ర ప్రభుత్వం బీసీలకు విద్యా ఉద్యోగ రంగాలలో 27 శాతం రిజర్వేషన్లు పెట్టారు వీటికి అనుబంధంగా ఆర్థికపరమైన రాయితీలు స్కాలర్ షిప్ లు, ఫీజు రియంబర్స్ స్కీము మంజూరు, హాస్టల్స్, గురుకుల పాఠశాలలు, నవోదయ పాఠశాలలు, మంజూరుకు బడ్జెట్ కేటాయించడం లేదు. ప్రత్యేక హాస్టళ్ళు విద్యా సంస్థలు లేకపోతే బి.సి లు ఎలా చదువుకుంటారని ప్రశ్నించారు. విద్యా సంబంధమైన రాయితీలు స్కాలర్ షిప్ లు ఫీజులు, హాస్టళ్ళు లేకపోతే ఆర్థికంగా అత్యంత వెనుక బడిన కులాలు ఎలా చదువుకుంటారని ప్రశ్నించారు. ఐ.ఐ.టి – ఐ.ఐ.యం – నీట్ లాంటి ముఖ్యమైన కోర్సులు చదివే బీసీ విద్యార్థులకు ఈ కోర్సుల ఫీజులు చాలా ఎక్కువగా ఉన్నవి. ఒక లక్షా 30 వేల నుండి ఒక లక్షా 70 వేల వరకు ఫీజులు ఉన్నవి. పైగా బీసీలకు క్రిమిలేయర్ ఆర్థిక పరిమితి విధించారు అత్యంత వెనకబడిన కులాల వారు సీట్లు పొందినప్పటికీ ఫీజు కట్టే సోమత లేక చదువు మానుకుంటున్నారని చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. రెండు తెలుగు రాష్ట్రాలు. విద్యా రంగంకు అత్యంత ప్రాదాన్యత ఇచ్చి ఉచిత విద్యా 3వ తరగతి నుండి పి.జి వరకు ఇస్తున్నారు. ఆరోగ్య స్పృహ ఎక్కువగా వస్తుంది. దీని మూలంగా ప్రభుత్వం వైద్య, ఆరోగ్యం పై పెట్టె బడ్జెట్ ఖర్చు తగ్గుతుంది. అలాగే శాంతిభద్రతలు కూడా చక్కగా ఉండడంతో పోలీసు శాఖపై పెట్టే ఖర్చు కూడా తగ్గుతుంది. ఇలా ఒకదాని పై ఒకటి ప్రత్యక్షంగా, పరోక్షంగా సమాజంలో విప్లవాత్మకమైన మార్పులు వస్తాయి.

విద్య ద్వారానే మనుషులలో నైతిక, సామాజిక, మానవ విలువలు పెరుగుతాయి. అప్పుడే సమాజం సజావుగా కొనసాగుతుంది. సమాజంలో కనిపిస్తున్న అత్యాచారాలు, హత్యలు, దోపిడీలు విద్య ద్వారానే నిర్మించగల. సమాజంలో ఉన్న దోపిడీ, పీడన, వివక్ష, అసమానతలు, అణచివేతలకు విద్య ద్వారానే పరిష్కారం లభిస్తుందని, అజ్ఞానం అమాయకత్వం, విద్య ద్వారానే నిర్మించగల. భారత దేశాన్ని పట్టి పీడిస్తున్న అనేక సమస్య లకు విద్య ద్వారానే పరిష్కారం లభిస్తుంది. రాకెట్ స్పీడ్ తో వెలుగుతున్న ఆధునిక విజ్ఞాన ప్రపంచంలో విద్య ద్వారానే భారత్ పోటీని ఇవ్వగలుగుతుంది. భవిష్యత్తులో మానవ మనుగడకు ఎదురవుతున్న సవాళ్లను, వాతావరణ కాలుష్యం, పర్యావరణ పరిరక్షణ విద్య ద్వారానే జాతిని జాగృతం చేయగలుగుతాం. ఒక వ్యక్తి నిర్మాణం కుటుంభ నిర్మాణం సమాజ నిర్మాణం విద్యా ద్వారానే జరుగుతుంది. విద్య ఒక్కటే మానవ వికాసానికి మార్గం. విద్య ద్వారానే బడుగు వర్గాలకు సాంఘీక సమానత్వం సామాజిక న్యాయం దక్కుతుంది. ప్రపంచంలో నేడు అగ్రదేశాలుగా చలామణి అవుతున్న అమెరికా, ఇంగ్లాండ్, చైనా, జపాన్, రష్యా, ఇటలీ, ఫ్రాన్స్, జర్మనీ 100% విద్య వలననే అగ్రదేశాలుగా గుర్తించబడ్డాయి. విద్యా ద్వారానే భారతదేశంలోనే శక్తి వంతమైన దేశంగా రూపొందుతుంది. పరిశ్రమలు రావడం, యాంత్రీకరణ చెందడం మూలంగా కులవృత్తులు – చేతివృత్తులు దెబ్బతిన్నాయి. దీనితో ఈ కుల వృత్తుల వారు వృత్తులు కోల్పోయి ఆకలి చావులకు గురవుతున్నారు. అలాగే రాజీవ్ ఫెలో షిప్ పథకం కింద అర్హులైన ్రా స్కాలర్స్ అందరికీ స్టై ఫండు మంజూరు చేయాలని, గురుకులపాఠశాల, హాస్టల్ భవనాల నిర్మాణాలకు బడ్జెట్ కేటాయించాలని కోరారు. పారిశ్రామిక పాలసీలలో, కాంట్రాక్టుల కేటాయింపులో బీసీలకు 50 శాతం కోటా ఇవ్వాలని కోరారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాలు అమలు చేసే బీసీ పథకాలకు 60 శాతం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వాలని కోరారు. కేంద్రానికి సిఫార్సు చేస్తామని హామీ :బీసీల డిమాండ్లు న్యాయమైనవని ఈ డిమాండ్లు పరిశీలించి కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేస్తామని చైర్మన్ హంసరాజ్ గంగారాం హామీ ఇచ్చారు . తెలుగు రాష్టాలు అమలు చేస్తున్న ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్ షిప్ లు, హాస్టళ్ళు, గురుకుల పాఠశాలలు దేశమంతా అమలు చేయడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# 16 లక్షల మంది రైతులకే రుణమాఫీ

● మరి మిగతా రైతుల సంగతి ఏంటి..?
● కాంగ్రెస్ సర్కార్‌ను నిలదీసిన నిరంజన్ రెడ్డి



తెలంగాణ బ్యూరో్ప్రతినిధి : తెలంగాన రాష్ట్రం కోసం జరిగిన మలిదశ ఉద్యమానికి కేంద్ర బిందువు తెలంగాణ వ్యవసాయం అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి గుర్తు చేశారు. వ్యవసాయానికి కావాల్సిన సాగునీరు, కరెంట్ ఇచ్చి రైతాంగాన్ని నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ గట్టెక్కించారని తెలిపారు. ఇక 1 లక్షలోపు రుణం ఉన్న రైతులు మా ప్రభుత్వంలో 39 లక్షల మంది రైతులు ఉంటే, ఆ సంఖ్య ఇప్పటికీ పెరిగి 45 లక్షలు అయింది. కానీ ఈ ప్రభుత్వం మొదటి, రెండు విడతల్లో కలిపి కేవలం 16 లక్షల మంది రైతులకే రుణమాఫీ చేసింది మరి మిగతా రైతుల రుణమాఫీ సంగతి ఏంటి..? అని నిరంజన్ రెడ్డి కాంగ్రెస్ సర్కార్ను నిలదీశారు. వ్యవసాయం మీద ఆధారపడి బతికే రైతులు గుండె మీద చేయి వేసుకుని నిద్రపోయే పరిస్థితిని నాటి సీఎం కేసీఆర్ తీసుకొచ్చారు. సహజ వనరులైన భూములను, వాటికి అవసరమైన జలాలు, కరెంట్, పెట్టుబడి వంటి సంపూర్ణ రక్షణ వలయాన్ని ఏర్పాటు చేశారు కేసీఆర్. దేశంలోని ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా తెలంగాణ వ్యవసాయాన్ని కీర్తించాయి. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ కూడా తెలంగాణ వ్యవసాయం గొప్పగా ఉందని ప్రశంసించారు. నేను కలల కన్నట్లు తెలంగాణ వ్యవసాయం ఉందని స్వామినాథన్ అన్నారని నిరంజన్ రెడ్డి గుర్తు చేశారు. భారతదేశంలోనే తొలిసారి సాహసం చేసి.. వ్యవసాయాన్ని గట్టెక్కిస్తే వారే పది మందికి ఉపాధి కల్పిస్తారనే మదనపడి తన మేధస్సును కరిగించి తెలంగాణ వ్యవసాయాన్ని బాగు చేశారు కేసీఆర్. అందులో భాగంగానే కేసీఆర్ రైతుల రుణాలను మాఫీ చేశారు. రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలు ప్రవేశపెట్టారు. 39 లక్షల మంది రైతులకు రుణాలు మాఫీ చేశాం. మిగిలిన వారికి ఎన్నికల తర్వాత చేస్తామన్నాం కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. తెలంగాణ రైతాంగానికి ఎన్నికలు, ఓట్ల కోసం హోల్ సేల్ అబద్దాలు చెప్పింది కాంగ్రెస్ పార్టీ. వారి మేనిఫెస్టోలో కూడా 2 లక్షల రుణమాఫీ డిసెంబర్ 9నాడు చేసి తీరుతామని చెప్పారు. అవసరమైతే రైతులు రుణాలు అర్జంట్గా తెచ్చుకోండని నేటి సీఎం రేవంత్ రెడ్డి నాడు చెప్పారు. ముందేమో రైతు రుణాలు రూ. 40 వేల కోట్లు అని చెప్పి, చివరకు పత్రికా ప్రకటనల్లో రూ. 31 వేల కోట్లు అని ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ డిసెంబర్ 9న రుణాలు మాఫీ చేస్తామని చెప్పి.. జులై నెలలో కేవలం 6 వేల కోట్లు మాత్రమే మాఫీ చేశారు. రైతుబీమా వచ్చిన తర్వాత సమిష్టిగా ఉండే కుటుంబాల్లో భూములు పంచుకుని వ్యవసాయం చేశారు. తెలంగాణ సర్కార్ దిగిపోయే నాటికి రైతుబంధు ఖాతాలు 69 లక్షల పైచిలుకు ఉంటే రుణాల తీసుకున్న సంఖ్య 60 లక్షల పైచిలుకు ఉంది. మరి ఈ 60 లక్షల పైచిలుకు రుణాలు పొంది ఉన్న రైతుల్లో 5 ఎకరాల్లోపు భూమి ఉన్న రైతుల సంఖ్య ఎక్కువ. తొంభై రెండున్న శాతం భూమి 5 ఎకరాల్లోపు ఉన్న రైతుల చేతుల్లో ఉంది. అటువంటప్పుడు లక్ష లోపు రుణం కలిగిన ఉన్న రైతుల సంఖ్య 39 లక్షలు ఉంటే.. ఇప్పుడు అది 40 నుంచి 45 లక్షల మధ్యలో ఉండాలి. మరి కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి విడతలో 11 లక్షలు, రెండో విడతలో 5 లక్షల మంది రైతులకు మాత్రమే రుణాలు మాఫీ చేసింది. మరి మిగతా రైతులు ఎటు పోయారు..? రుణమాఫీకి అర్హులైన రైతుల సంఖ్యను జిల్లాలవారీగా ఎందుకు ఇవ్వడం లేదు. ఎందుక గోప్యంగా ఉంచుతున్నారు. మొదటి, రెండో విడత కలిపి మీరు ఇచ్చినటువంటి డబ్బు రూ. 12 వేల కోట్ల చిల్లర మాత్రమే. మీరు చేసిన ఘనకార్యం ఏందన్నట్టు..? అని నిరంజన్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం నీళ్లు ఇవ్వట్లేదు

● తెలంగాణలో పంటలు ఎండిపోతున్నాయి
● మాజీమంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి



తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః తెలంగాణలో గత 8 నెలలుగా పరిపాలన పడకేసిందని మాజీమంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి ఆరోపించారు. ప్రతిపక్షంపై రాజకీయ విమర్శలు, దాడులు తప్ప మరేమీ లేదని విమర్శించారు. మరీ ముఖ్యంగా సాగునీటి రంగంలో ఘోరంగా విఫలమైందని ఆరోపణలు చేశారు. సోమవారం నాడు ఢిల్లీ వేదికగా జగదీశ్వర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... గత యాసంగి (రబీ) పంటకు కాంగ్రెస్ ప్రభుత్వం నీళ్లు అందించ లేకపోయిందని మండిపడ్డారు. గతంలో కేసీఆర్ పాలనలో యాసంగిలోనే భారీగా దిగుబడి వచ్చిందని తెలిపారు. గోదావరి, కృష్ణా నదుల నుంచి లక్షలాది టీఎంసీల నీరు వృథాగా సముద్రం పాలవుతోందని చెప్పారు. ఆ నీటిని కాలువల ద్వారా చెరువులు నింపే అవకాశం ఉందని కానీ ఈ ప్రభుత్వం ఆ పని ఎందుకు చేయడం లేదని జగదీశ్వర్ రెడ్డి ప్రశ్నించారు. శ్రీశైలం, నాగార్జున సాగర్కు నీళ్లు వస్తాయన్న సమాచారం తమకు ఉందని అన్నారు. ఆ నీటిని సద్వినియోగం చేసుకోవాలన్న సోయి ప్రభుత్వానికి లేదన్నారు. మహబూబ్నగర్, నల్గొండ జిల్లాల్లో వర్షాభావం కారణంగా కరవు పరిస్థితులు కనిపిస్తున్నాయని చెప్పారు. నాగార్జున సాగర్ ఎడమ కాల్వకు నీటిని విడుదల చేసి అన్ని రిజర్వాయర్లు, చెరువులు నింపాలని డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లా పాలేరు కూడా ఖాళీగా ఉందని.. ఆ రిజర్వాయర్ సహా దాని కింద ఉన్న చెరువులు నింపాల్సిన అవసరం ఉందని తెలిపారు. కృష్ణా నది నీటిని కిందికి వదిలి సముద్రం పాలు చేస్తున్నారని జగదీశ్వర్ రెడ్డి ధ్వజమెత్తారు. కాళేశ్వరం మోటార్లతో నీటిని ఎత్తిపోసి సూర్యాపేట వరకు నీటిని తీసుకురావాలని కోరారు. ఎస్సారెస్పీ ద్వారా నీళ్లు ఇవ్వవచ్చు అని కాంగ్రెస్ నేతలు అన్నారని మరి ఎస్సారెస్పీ నుంచి ఎందుకు సూర్యాపేటకు నీరు ఇవ్వడం లేదు? అని నిలదీశారు. సుందిళ్ల, అన్నారం బ్యారేజీలపై కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్ను బద్నాం చేస్తున్నారని ధ్వజమెత్తారు. రైతులకు నీళ్లు ఇవ్వలేక నిందను, నెపాన్ని కాళేశ్వరంపైకి నెట్టేస్తున్నారని విమర్శించారు. సుందిళ్ల, అన్నారం ద్వారా ఎల్లంపల్లి నింపాలి. తద్వారా వరంగల్, సూర్యాపేటకు నీళ్లు ఇవ్వాలని జగదీశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేల అనర్హత అంశంపై సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాదులతో చర్చించామని అన్నారు. పార్టీ ఫిరాయింపుల చట్టాన్ని తీసుకొచ్చిన కాంగ్రెస్ ఫిరాయింపులను ప్రోత్సహిస్తుందని మండిపడ్డారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను కలిసేందుకు సమయం అడిగామని జగదీశ్వర్ రెడ్డి తెలిపారు

# పూడూరులో యువకుడి దారుణ హత్య



సూర్య కొడిమ్యాల / ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి: జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం లోని పూడూరు గ్రామంలో యువకుడు దారుణ హత్య కు గురయ్యాడు. పూడూరు గ్రామానికి చెందిన కందుల రాజశేఖర్ (27) అనే యువకుడిని గుర్తు తెలియని దుండగులు గ్రామంలోని బీరప్ప దేవాలయం దగ్గరలో కర్రలతో కొట్టి తీవ్రంగా గాయపరిచారు. అనంతరం పెట్రోల్ పోసి నిప్పంటించి దారుణంగా హత్య చేశారు.స్థానికుల సమాచారంతో సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని పరిశీలించి క్లూస్ టీం డాగ్ స్క్వాడ్ తో తనిఖీలు నిర్వహించారు. మృతుడి తల్లి ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై సందిప్ తెలిపారు. హత్య జరిగిన సంఘటన స్థలాన్ని డిఎస్పీ రఘు చందర్, సీఐ నీలం రవి, ఎస్సై సందీప్, పోలీస్ సిబ్బంది పూర్తి స్థాయిలో పరిశీలించారు. హత్య జరిగిన ప్రాంతంలో గత కొన్ని రోజులుగా కొంత మంది యువకులు గంజాయి తాగుతున్నారని, గంజాయి తాగటానికి అడ్డాగా చేసుకున్నారని స్థానికులు తెలిపారు.

# నాగార్జునసాగర్ 13, 14 గేట్లు ఎత్తివేత



తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు భారీగా వరద నీరు వచ్చిచేరుతోంది. వరద నీరు అధికంగా పోటెత్తడంతో గేట్లు ఎత్తాలని అధికారులు నిర్ణయించారు. అనుకున్నదే తడవుగా ఈరోజు ఉదయం సాగర్ గేట్లను ఎత్తివేశారు. ప్రాజెక్ట్ వద్దకు చేరుకున్న కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ప్రాజెక్టుకు సంబంధించి 13, 14 గేట్లను ఎత్తివేశారు. ఈ రెండు గేట్లను దాదాపు ఐదు అడుగుల మేర ఎత్తేవేసి నీటిని విడుదల చేశారు. ఒక్కో గేటు నుంచి 5 నుంచి 10 వేల క్యూసెక్కుల నీటిని అధికారులు దిగువకు విడుదల చేస్తున్నారు. అలాగే వరద ఉధృతి ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ఈరోజు సాయంత్రానికి మరికొన్ని గేట్లు ఎత్తనున్నట్లు సమాచారం. దాదావు 6 నుంచి 8 గేట్ల వరకు గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేసే అవకాశం ఉంది. ప్రస్తుతం సాగర్ ఇన్ ఫ్లో 2, 79,000 క్యూసెక్కులు కాగా.. ఔట్ ఫ్లో 30, 000 క్యూసెక్కులుగా ఉంది. పూర్తి స్థాయి నీటిమట్టం 590.00 అడుగులకు గాను ప్రస్తుత నీటి మట్టం 580 అడుగులకు చేరుకుంది. అలాగే సాగర్ పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 312.50 టీఎంసీలు కాగా ప్రస్తుత నీటి నిల్వ సామర్థ్యం 280 టీఎంసీలుగా కొనసాగుతోంది. నేటి మధ్యాహ్నం 2 గంటలకు ప్రాజెక్టు 6 క్రస్ట్ గేట్లను ఎత్తి సుమారు 2 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేయనున్నట్లు నల్లగొండ జిల్లా (తెలంగాణ)కు చెందిన సీఈ నాగేశ్వరరావు తెలిపారు. 2 లక్షల క్యూసెక్కులను విడుదల చేసి అనంతరం ఇన్ ఫ్లోను బట్టి పెంచే అవకాశం ఉంది. కృష్ణా లోతట్టు పరివాహక ప్రాంతాల ప్రజలను జిల్లా అధికారులు అప్రమత్తం చేశారు. వరద పెరిగితే ఆయా ప్రాంతాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ, పోలీసు అధికారులను కలెక్టర్ అరుణ్బాబు, ఎస్పీ శ్రీనివాసరావు ఆదేశించారు. సాగర్ జలాశయానికి 4,27,711 క్యూసెక్కుల నీరు ఇన్ఫ్లోగా వచ్చి చేరుతోంది.



### విశ్వాదరణ దేశాధినేతగా

# మోడీదే అగ్రస్థానం

## రెండో స్థానంలో మెక్సికో అధ్యక్షుడు లోపెజ్ ఒబ్రేడర్

**ప్రపంచ వ్యాప్తంగా అత్యంత ప్రజాదరణ కలిగిన నేతగా ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి అగ్రస్థానంలో నిలిచారు. అమెరికాకు చెందిన మార్నింగ్ కన్సల్ట్ అనే సంస్థ ఈ సర్వేను నిర్వహించింది. ఈ సర్వే ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ కలిగిన 25 మంది నేతల జాబితాను రూపొందించింది. భారత ప్రధాని నరేంద్ర మోదీ 69శాతం ఓట్లతో ప్రథమ స్థానంలో నిలిచాడు. గతంలో వెలువడిన సర్వేల్లోనూ ప్రధాని మోదీ ఈ జాబితాలో అగ్రస్థానంలో నిలిచాడు. ప్రస్తుతం వెలువడిన జాబితాలో మోదీ తరువాతి స్థానాల్లో మెక్సికో అధ్యక్షుడు లోపెజ్ ఒబ్రేడర్, అర్జెంటీనా అధ్యక్షుడు జేవీయర్ మిలి, స్విట్జర్లాండ్ అధ్యక్షుడు వియోల్ అమ్హెర్డ్, ఐర్లాండ్ ప్రధాని సైమన్ హారిస్ నిలిచారు.**

ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్లో, వరసగా మూడోసారి ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలోని బీజేపీ కూటమి అధికారంలోకి వచ్చింది. ప్రతిపక్ష పార్టీలన్నీ జట్టు కట్టి ఇండియా కూటమి పేరుపై పోటీ చేసినప్పటికీ, బీజేపీ సీట్లు తగ్గించారే కానీ అధికారంలోకి రాకుండా అడ్డుకోలేకపోయారు. మరోవైపు ప్రధాని మోడీ అంతర్జాతీయ పరిణామాలపై కూడా తనదైన ముద్ర వేస్తున్నారు. ఏకకాలంలో ఇటు రష్యాతో పాటు అటు అమెరికాతో స్నేహ సంబంధాలని కలిగి ఉన్నారు.

ప్రస్తుతం ఇజ్రాయిల్-హమాస్, ఉక్రెయిన్-రష్యా యుద్ధాలు జరుగుతున్న ఈ సమయంలో విడుదలైన గ్లోబల్ లీడర్స్ అప్రూవల్ రేటింగ్స్లో, ప్రజాదరణలో ప్రధాని నరేంద్రమోడీకి ఎదురులేదని మరోసారి నిరూపితమైంది. తాజాగా విడుదలైన జాబితాలో ప్రపంచ దేశాధినేతల్లో మోడీ తొలిస్థానంలో నిలిచారు. నరేంద్ర మోడీ మరోసారి 69 శాతం ఆమోదం రేటింగ్లతో అత్యంత ప్రజాదరణ పొందిన గ్లోబల్ లీడర్గా అవతరించారని మార్నింగ్ కన్సల్ట్ ఇటీవల సర్వే పేర్కొంది. అమెరికాకు చెందిన మార్నింగ్ కన్సల్ట్ అనే సంస్థ సర్వేను నిర్వహించగా.. గ్లోబల్ డెసిషన్ ఇంటెలిజెన్స్ సంస్థ ర్యాంకింగ్లను విడుదల చేసింది. సర్వేలో 69 శాతం ఓట్లతో భారత ప్రధాని మొదటి స్థానంలో నిలవగా.. మెక్సికో అధ్యక్షుడు లోపెజ్ ఒబ్రేడర్ 63 శాతంతో రెండో స్థానంలో ఉన్నారు. అంటే దేశ జనాభాలో 69 శాతం మంది మోదీని నాయకత్వాన్ని ఆమోదిస్తున్నట్లు తేలింది. మోస్ట్ పాపులర్ గ్లోబల్ లీడర్గా ఆయన తొలి స్థానం దక్కించుకున్నారు. ఈ ఏడాది జులై 8-14 మధ్య ప్రతి దేశంలోనూ ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించి మార్నింగ్ కన్సల్ట్ సర్వే సంస్థ ఈ జాబితాను విడుదల చేసింది.

### ఎక్స్ లోనూ మోడీయే

ప్రధాని నరేంద్ర మోదీ అరుదైన ఫీట్ సాధించారు. మైక్రో బ్లాగింగ్ సైట్ ఎక్స్లో ఆయన్ను అనుసరిస్తున్న వారి సంఖ్య 100 మిలియన్ల (10 కోట్లు) దాటింది. గతంలో తనను ఫాలోవర్స్ విషయంలో కొత్త రికార్డు నెలకొల్పిన మోదీ, ఇప్పుడు ఆ రికార్డును ఆయనే బద్దలుగొట్టారు. దీనిపై ప్రధాని మోదీహర్షం వ్యక్తం చేశారు. ఎక్స్లో ఉండటం, ఈ సామాజిక మాధ్యమం వేదికగా చర్చలు, ప్రజల ఆశీర్వాదాలు, నిర్మాణాత్మక విమర్శలు తదితర వాటికి ఆదరణ లభిస్తుండటం సంతోషంగా ఉందని చెప్పారు. భవిష్యత్తులోనూ కొనసాగిస్తానని పోస్ట్ చేశారు. 2009లో గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మోదీ ట్విటర్ వినియోగించడం ప్రారంభించారు. అనతికాలంలోనే 2010లో ఆయన లక్ష మంది ఫాలోవర్లను సంపాదించుకున్నారు. ప్రస్తుత ప్రపంచ నేతల్లో ఎవరికీ ఈ స్థాయి ఆదరణ లేదు.ఇతర భారతీయ రాజకీయ నేతలను ప్రధాని మోదీతో పోల్చి చూస్తే, ప్రధాని మోదీ ఎక్కడో ఉన్నారు. మిగతా వాళ్లు చాలా వెనకబడి ఉన్నారు. లోక్సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి 26.4 మిలియన్ ఫాలోవర్స్ ఉండగా.. ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్కి 27.5 మిలియన్లు, సమాజ్వాదీ పార్టీకి చెందిన అఖిలేష్ యాదవ్కు 19.9 మిలియన్లు, పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీకి 7.4 మిలియన్లు ఉన్నారు. ఆర్జేడీకి చెందిన లాలూ ప్రసాద్ యాదవ్కు 6.3 మిలియన్లు, తేజస్వి యాదవ్కు 5.2 మిలియన్ల మంది ఫాలోవర్లు ఉండగా, ఎన్సీపీ అధినేత శరద్ పవార్కు 2.9 మిలియన్ల మంది ఫాలోవర్లు ఉన్నారు. ఇండియాలోనే కాదు.. ప్రపంచంలోనూ మోదీ చాలా ముందుకి దూసుకెళ్లిపోయారు. ప్రస్తుతం అమెరికా అధ్యక్షుడు జో బిడెన్ 38.1 మిలియన్ల ఫాలోవర్లను కలిగివుండగా.. ప్రస్తుత దుబాయ్ పాలకుడు హెచ్హెచ్ షేక్ మహ్మద్ (11.2 మిలియన్లు), పోప్ ఫ్రాన్సిస్ (18.5 మిలియన్లు) వంటి ప్రపంచ నాయకుల కంటే ప్రధాని మోదీ చాలా ముందున్నారు.

### 25 మందితో జాబితా

25 మందితో రూపొందిన ఈ జాబితాలో జపాన్ ప్రధాని పుమియో కిషిదా చిట్టచివరి స్థానంలో నిలిచారు. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్కు 39 శాతం జనామోదం లభించింది. గతంలో వెలువడిన సర్వేల్లోనూ ప్రధాని మోదీ ఈ జాబితాలో అగ్రస్థానంలో నిలవడం గమనార్హం. ఈ ఏడాది జులై 8-14 మధ్య ప్రతి దేశంలోనూ ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించి సర్వే సంస్థ ఈ జాబితాను విడుదల చేసింది. . గతంలో పలు గ్లోబల్ రేటింగ్స్లోనూ ప్రధాని మోదీ అగ్రస్థానంలో నిలవడం విశేషం.

కొద్దిరోజుల కిందట దేశంలో లోక్ సభకు జరిగిన ఎన్నికల్లో ప్రధాని మోడీ నేతృత్వంలోని భారతీయ జనతా పార్టీ, ఎన్డీఏ కూటమి అధికారానికి కావలసిన ఎంపీ స్థానాలను గెలుచుకొని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. తొలిసారి 2014లో ప్రధానిగా నరేంద్ర మోడీ బాధ్యతలను స్వీకరించారు. అప్పటి నుంచి ఆయన ప్రధానిగా కొనసాగుతూ వస్తున్నారు. 2019లో విజయం సాధించిన తర్వాత రెండోసారి ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన మోడీ.. తాజాగా మూడోసారి భారతదేశానికి ప్రధానిగా ఎన్నికయ్యారు. తొలిసారి ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ప్రపంచంలోనే అనేక దేశాల్లో ఆయన పర్యటనలు సాగించారు. ప్రపంచ వ్యాప్తంగా కీలక దేశాలతో భారత్ కు సన్నిహిత సంబంధాలను ఏర్పాటు చేయడంలో ప్రధాన మోడీ కీలకంగా వ్యవహరిస్తూ వచ్చారు. ఈ క్రమంలోనే ఆయన అంతర్జాతీయ నేతగా పేరుగాంచారు. తాజాగా నిర్వహించిన సర్వే కూడా ఆయనకు మరోసారి ఆ స్థాయిలో ప్రతిష్టను తీసుకువచ్చింది. 69 శాతం మంది ప్రజల మద్దతుతో ప్రపంచంలోనే పాపులారిటీ కలిగిన అత్యంత కీలకమైన నేతగా మోడీ నిలిచారు. దీనిపట్ల భారతదేశంలోని మోదీ అభిమానులు, బిజెపి కార్యకర్తలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రపంచానికి భారత్ ను దిశా, నిర్దేశం చేసే దిశగా దేశాన్ని నిలుపుతున్న ఘనత ప్రధాని మోడీకి దక్కుతుందని పలువురు పేర్కొంటున్నారు. ఆయన చరిష్మా రోజురోజుకు పెరుగుతోందనడానికి ఈ తాజా సర్వే నిదర్శనంగా పలువురు పేర్కొంటున్నారు.


కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో (29)


అమెరికా అధ్యక్షుడు-జోబైడెన్ (39)


ఇటలీ ప్రధాని జార్జియా మెలోని (40)


స్పెయిన్ ప్రధాని-పెడ్రో శాంచెజ్ (40)


ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోని అల్బనీస్ (42)


పోలాండ్ ప్రధాని-డొనాల్డ్ టస్క్ (45)


యూకే ప్రధాని కీర్ స్టార్మర్ (45)


ఐర్లాండ్ ప్రధాని సైమన్ హారిస్ (47)


స్విట్జర్లాండ్ అధ్యక్షుడు వియోల్ అమ్హెర్డ్ (52)


అర్జెంటీనాఅధ్యక్షుడు జేవియర్ మిలి (60)


మెక్సికో అధ్యక్షుడు-లోపెజ్ ఒబ్రేడర్ (63)



# క్రికెట్ ప్రపంచంలో విషాదం!

- ఇంగ్లాండ్ దిగ్గజ బ్యాటర్ గ్రాహం థోర్ప్ కన్నుమూత
- ఇంగ్లాండ్ తరుపున 100 టెస్టులు ఆడిన గ్రాహం థోర్ప్
- అనారోగ్యంతో కన్నుమూసినట్టుగా ప్రకటించిన ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు

క్రికెట్ ప్రపంచంలో విషాదం నెలకొంది. ఇంగ్లాండ్ మాజీ క్రికెటర్, దిగ్గజ బ్యాటర్ గ్రాహం థోర్ప్.. అనారోగ్యంతో కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న గ్రాహం థోర్ప్ వయసు 55 ఏళ్లు.. ఇంగ్లాండ్ తరువున 1993లో అంతర్జాతీయ అరంగ్రేటం చేసిన గ్రాహం థోర్ప్, 100 టెస్టులు, 82 వన్డేలు ఆడాడు. తన కెరీర్లో 16 టెస్టు సెంచరీలు చేసిన గ్రాహం థోర్ప్, 6744 టెస్టు పరుగులు చేశాడు. అలాగే 82 వన్డేల్లో 21 హాఫ్ సెంచరీలతో 2380 పరుగులు చేశాడు. 2004లో గ్రాహం థోర్ప్ ఆడిన 8 టెస్టుల్లోనూ ఇంగ్లాండ్ గెలిచింది.. 2005లో 100 టెస్టులు పూర్తి చేసుకున్న గ్రాహం థోర్ప్, ఆ తర్వాత అంతర్జాతీయ క్రికెట్ నుంచి తప్పుకుంటున్నట్టుగా ప్రకటించాడు. రిటైర్మెంట్ తర్వాత న్యూ సౌత్ వేల్స్, సుర్రే క్లబ్లకు కోచ్గా బాధ్యతలు నిర్వర్తించాడు గ్రాహం థోర్ప్. దుబాయ్ టూర్లో కలిసిన నికోలా అనే యువతిని 1995లో పెళ్లి చేసుకున్నాడు గ్రాహం థోర్ప్. వీరికి 1996లో ఓ అబ్బాయి, 1999లో ఓ అమ్మాయి జన్మించారు. అయితే 2001లో ఈ ఇద్దరూ విడాకులు తీసుకుని, వేరు పడ్డారు. విడాకులు తీసుకున్న తర్వాత న్యూజిలాండ్తో మ్యాచ్లో 200 పరుగులు చేసి నాటౌట్గా నిలిచాడు గ్రాహం థోర్ప్.

# హాకీలో భారత్ అద్భుత విజయం

- 10మందితోనే అద్వితీయ పోరాటం
- సగర్వంగా సెమీఫైనల్‌కు హర్మన్‌ప్రీత్ సేన
- షుటౌట్‌లో బ్రిటన్‌పై గెలుపు



క్రికెట్లో ఒక ఫీల్డర్ తక్కువైతే జట్టుకెలా ఉంటుంది? ఒక్కసారి ఊహించండి. హాకీలో అంతకన్నా చాలా చాలా కష్టం. అయిదు నిమిషాలైనా ప్రత్యర్థి దాడిని కాచుకోవాలంటే ఎంతో శ్రమించాలి. ఎంతో ఒత్తిడిని తట్టుకోవాలి. కానీ భారత జట్టు అద్భుతమే చేసింది. జట్టులో ఒకరు తగ్గినా అద్వితీయ పోరాటంతో ఒలింపిక్స్ సెమీఫైనల్కు దూసుకెళ్లింది. అమిత్ రోహిదాస్ రెడ్ కార్డుతో నిష్క్రమించడంతో పది మందికే పరిమితమైన మన జట్టు.. దాదావు 40 నిమిషాల పాటు బ్రిటన్ దాడులకు ఎదురొడ్డి, క్వార్టర్స్లో అపూర్వ విజయాన్నందుకుంది. గోల్కీపర్ శ్రీజేశ్.. భారత్ హీరో. సేవ్ల మీద సేవ్లతో ఆద్యంతం గోడలా నిలిచిన అతడు.. షూటౌట్లో సర్వశక్తులూ ఒడ్డాడు. అయితే పారిస్లో నాలుగో పతకం కోసం భారత్ నిరీక్షణ కొనసాగుతూనే ఉంది. బ్యాడ్మింటన్లో నిరాశ తప్పలేదు. ఎన్నో ఆశలు రేపిన లక్ష్యసేన్ సెమీస్లో భంగపడ్డాడు. అయితే అతడు కాంస్య పతకానికి రేసులో ఉండడం ఊరట.



**పారిస్ :** భారత వురుషుల హాకీ జట్టు వరుసగా రెండో ఒలింపిక్ పతకానికి మరింత చేరువైంది. ప్రతికూల పరిస్థితుల్లో అసాధారణ పోరాట పటిమను ప్రదర్శించిన ఆ జట్టు పారిస్ క్రీడల్లో సెమీఫైనల్కు దూసుకెళ్లింది. ఆదివారం ఉత్కంఠభరితంగా సాగిన క్వార్టర్ఫైనల్లో షూటౌట్లో భారత్ 4–2తో బ్రిటన్ను ఓడించింది.

బ్రిటన్ ఆటగాడికి స్టిక్ తగిలించినందుకు కీలక డిఫెండర్ అమిత్ రోహిదాస్ ఎర్రకార్డు అందుకుని మైదానాన్ని వీడడంతో భారత్కు రెండో క్వార్టర్ ఆరంభం నుంచే పది మంది ఆటగాళ్లతో ఆడాల్సివచ్చింది. అయినా ఎటాకింగ్తో బ్రిటన్ను సమర్థంగా ఎదుర్కొంది. 22వ నిమిషంలో హర్మన్ప్రీత్ భారత్ను ఆధిక్యంలోకి తీసుకెళ్లగా.. 27వ నిమిషంలో లీ మోర్టన్ గోల్తో బ్రిటన్ స్కోరు సమం చేసింది. నిర్ణీత సమయానికి రెండు జట్లు 1–1తో సమంగా నిలవడంతో ఆట షూటౌట్కు దారి తీసింది. షూటౌట్లో శ్రీజేశ్ సూపర్ సేవ్లతో భారత్ విజయాన్నందుకుంది. మరో క్వార్టర్ ఫైనల్లో జర్మనీ 3–2 తేడాతో అర్జెంటీనాపై విజయం సాధించింది. దీంతో సెమీస్లో భారత్–జర్మనీ మధ్య మంగళవారం రాత్రి 10.30 గంటలకు పోరు జరగనుంది.

**పోరాడారిలా:** క్వార్టర్ఫైనల్ ఆరంభంలో బ్రిటన్దే దూకుడు. అయిదో నిమిషంలోనే ఆ జట్టు పెనాల్టీ కార్నర్ను సాధించింది. ఆ కార్నర్, వెంటనే బ్రిటన్కు లభించిన మరో కార్నర్ను భారత్ సమర్థంగా అడ్డుకుంది. భారత్ 11వ నిమిషంలో తొలిసారి గోల్ ప్రయత్నం చేసింది. అయితే బ్రిటన్ పోస్ట్పై అభిషేక్ స్ట్రైక్ను ఆ జట్టు గోల్కీపర్ ఒలీ పేన్ అడ్డుకున్నాడు. రెండో క్వార్టర్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఆ క్వార్టర్ ఆరంభంలో అమిత్ స్టిక్.. ప్రత్యర్థి ఆటగాడు కాల్నన్ తలకు తగిలింది. అమిత్ ఉద్దేశపూర్వకంగానే కొట్టాడన్న కారణంతో అతడికి రిఫరీ ఎర్రకార్డు చూపించాడు. ఫలితంగా అమిత్ మైదానాన్ని నిష్క్రమించడంతో భారత జట్టు పదిమందికే పరిమితమైంది. ఒక్కసారి అమిత్ నిష్క్రమించాక బ్రిటన్ దాడులను తీవ్రతరం చేసింది. భారత్ ఇబ్బందిపడుతూనే ప్రత్యర్థిని కాచుకుంది. పదిమందికి పరిమితమైనప్పటి నుంచి డిఫెండ్ చేసుకోవడమే భారత్ పని కాగా.. బ్రిటన్ నిరంతరం దాడులూ చేస్తూనే సాగింది. ఓ పెనాల్టీ కార్నర్తో బ్రిటన్ గోల్ కోసం ప్రయత్నించగా.. శ్రీజేశ్ సేవ్ చేశాడు. అయితే ఓ ఆటగాడు తక్కువున్నా మొదట ఆధిక్యంలోకి వెళ్లింది భారత జట్టే. ఓ బలమైన డ్రాగ్ఫ్లిక్తో హర్మన్ప్రీత్.. పెనాల్టీ కార్నర్ను సద్వినియోగం చేశాడు. అయితే ఆ ఆధిక్యం ఎంతో సేపు నిలువలేదు. అయిదు నిమిషాల తర్వాత మోర్టన్ గోల్తో బ్రిటన్ స్కోరును సమం చేసింది. రెండో అర్ధభాగంలోనూ ఒత్తిడి పెంచడానికి బ్రిటన్ ఎంతో ప్రయత్నించింది. కానీ ఆ ప్రయత్నాలను భారత డిఫెన్స్ సమర్థంగా తిప్పికొట్టింది. 56వ నిమిషంలో బ్రిటన్ ఆధిక్యం సంపాదించినంత పని చేసింది. కానీ కాల్నన్ షాట్ను శ్రీజేశ్ గొప్పగా అడ్డుకున్నాడు. భారత అద్భుత డిఫెన్స్ కొనసాగడంతో మ్యాచ్ షూటౌట్కు దారితీసింది.

**షూటౌట్లో..**

షూటౌట్లో మొదట అల్బెరీ స్కోరుతో బ్రిటన్ 1–0తో నిలవగా.. హర్మన్ప్రీత్ విజయవంతం కావడంతో భారత్ 1–1తో స్కోరును సమం చేసింది. ఆ తర్వాత వాలేస్, సుఖ్జీత్లు స్కోరు చేయడంతో జట్లు 2–2తో నిలిచాయి. కానీ మూడో ప్రయత్నంలో బ్రిటన్ గురి తప్పింది. పోస్టు ముందు చురుకుగా కదిలిన శ్రీజేశ్ అడ్డంగా ఉండడంతో కాన్ విలియమ్సన్ బయటికి కొట్టాడు. వెంటనే లలిత్ డ్రిబిల్ చేస్తూ తెలికగా బ్రిటన్ గోల్కీపర్ను బోల్తా కొట్టించడంతో భారత్ 3–2 ఆధిక్యంలో నిలిచింది. బ్రిటన్ నాలుగో ప్రయత్నాన్ని కూడా శ్రీజేశ్ అడ్డుకున్నాడు. ఆ తర్వాత రాజ్కుమార్ పాల్ స్కోర్ చేయడంతో 4–2తో భారత్ విజయం సాధించింది.



## క్వార్టర్స్‌కు భారత టేబుల్ టెన్నిస్ జట్టు

### 3–2 తేడాతో రొమేనియాపై విజయం

పారిస్: ఒలంపిక్స్ టేబుల్ టెన్నిస్ టీమ్ ఈవెంట్లో భారత్ క్వార్టర్స్కు చేరింది. ప్రిక్వార్టర్స్లో 3–2 తేడాతో రొమేనియాపై విజయం సాధించింది. దీంతో మనికా బాత్రా, ఆకుల శ్రీజ, అర్చనా కామత్లతో కూడిన భారత త్రయం ఒలంపిక్స్లో టేబుల్ టెన్నిస్ మహిళల టీమ్ ఈవెంట్లో క్వార్టర్ ఫైనల్కు చేరుకున్న తొలి భారత జట్టుగా చరిత్ర సృష్టించింది. తొలుత డబుల్స్లో ఆకుల శ్రీజ, అర్చనా కామత్ జోడీ అద్భుతంగా ఆడి మూడు గేమ్లోనూ ఆధిక్యంలో నిలిచింది. 11–9, 12–10, 11–7తో దయాకోను, సమర ఎలిజబెటాను ఓడించడంతో భారత్ ఆధిక్యంలోకి వెళ్లింది. ఆ తర్వాత సింగిల్స్ మొదటి మ్యాచ్లో మనికా బాత్రా చెలరేగిపోయింది. 11–5, 11–7, 11–7తో బెర్నాడెట్టేను మట్టికరిపించింది. తర్వాత రొమేనియా వుంజుకుంది. వరుసగా రెండు మ్యాచ్లో నెగ్గి 2–2తో స్కోరును సమం చేసింది. హోరాహోరీగా సాగిన సింగిల్స్ రెండో మ్యాచ్లో శ్రీజ 11–8, 4–11, 11–7, 6–11, 8–11 ఎలిజబెటా చేతిలో పోరాడి ఓడింది. మూడో మ్యాచ్లో అర్చనా కామత్ 5–11, 11–8, 7–11, 9–11 బెర్నాడెట్టే చేతిలో పరాజయం చవిచూసింది. ఫలితాన్ని తేల్చే ఐదో మ్యాచ్లో దయాకోనుపై తొలి గేమ్లో మనికా 11–5తో సునాయసంగా గెలిచింది. రెండో గేమ్లో ప్రత్యర్థి నుంచి గట్టి పోటీ ఎదురైనా 11–9తో నెగ్గింది. కీలకమైన మూడో గేమ్లో మనికా 0–2తో వెనుకబడినా 8–5తో ఆధిక్యంలో నిలిచింది. తర్వాత ప్రత్యర్థి జోరు పెంచడంతో విజయంపై ఉత్కంఠ నెలకొంది. చివరకు మనికా 11–9తో మూడో గేమ్ను సొంతం చేసుకోవడంతో భారత్ క్వార్టర్స్కు దూసుకెళ్లింది.

## భారత్‌కు మరో కాంస్యం దక్కే ఛాన్స్

- మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో భారత షుటర్ల ముందడుగు
- మహేశ్వరి చౌహాన్, అనంత్‌జిత్ సింగ్



పారిస్: ఒలంపిక్స్ షూటింగ్లో భారత్కు మరో కాంస్య పతకం సాధించే అవకాశం వచ్చింది. స్కీట్ మిక్స్ టీమ్ ఈవెంట్లో భారత షూటర్లు మహేశ్వరి చౌహాన్, అనంత్జిత్ సింగ్ కాంస్య పతక పోరుకు అర్హత సాధించారు. మూడు రౌండ్లలో కలిపి భారత్ 146 పాయింట్లు దక్కించుకుని నాలుగో స్థానంలో నిలిచింది. చైనా జోడీ (జియాంగ్, జియాన్లిన్) కూడా 146 పాయింట్లు సాధించి మూడో ప్లేస్లో నిలిచింది. ఇవాళ (ఆగస్టు 5న) సాయంత్రం 6: 30 గంటలకు చైనాతో కాంస్య పతక పోరు జరగనుంది. మూడు రౌండ్లలో మహేశ్వరి వరుసగా 24, 25, 25 (మొత్తం 74).. అనంత్ 25, 23, 24 (మొత్తం 72) సాధించారు. మరోవైపు, అథ్లెటిక్స్ మహిళల 400మీ పరుగు తొలి రౌండ్లో కిరణ్ పహాల్ మెరుగైన ప్రదర్శన చేసింది. హీట్ 5లో 52.51 సెకన్లలో పరుగు పూర్తి చేసి ఏడో స్థానంలో నిలిచింది. దీంతో సెమీ ఫైనల్స్కు అర్హత సాధించేందుకు రేపిచేంజ్ రౌండ్ రూపంలో మరో అవకాశం దక్కించుకుంది. రేపిచేంజ్ రౌండ్ ఆగస్టు 6న మధ్యాహ్నం 2:50 గంటలకు ప్రారంభమవుతుంది.

## వివాదాస్పదంగా మారిన హాకీ మ్యాచ్

- రెడ్ కార్డుతో భారత ప్లేయర్‌పై వేటు
- 10మందితోనే ఆడిన టీమిండియా
- బ్రిటన్ గోల్‌కీపర్ వద్ద ఐపాడ్
- హీరోగా మారిన భారత గోల్ కీపర్ శ్రీజేశ్



పారిస్: ఒలంపిక్స్లో భారత్ సెమీస్కు దూసుకుపోయింది. క్వార్టర్ ఫైనల్లో బ్రిటన్పై సగం మ్యాచ్ను కేవలం 10 మందితోనే ఆడిన టీమ్ఇండియా.. షూటౌట్లో విజేతగా నిలిచింది. భారత గోల్ కీపర్ శ్రీజేశ్ హీరోగా మారిపోయాడు. ప్రత్యర్థి ప్లేయర్లు గోల్స్ చేయకుండా అడ్డుకోవడంలో కీలక పాత్ర పోషించాడు. ఈ మ్యాచ్లో బ్రిటన్ గోల్ కీపర్ ఓలీ పైనె వివాదంలో చిక్కుకున్నాడు. దీంతో అతడిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్లు వస్తున్నాయి. రెడ్ కార్డుతో భారత ప్లేయర్ అమిత్ రోహిదాస్పై వేటు వేసిన అంతర్జాతీయ హాకీ సంఘం, ఒలంపిక్ సంఘం ఇప్పుడు స్పందించకపోవడంపై పలువురు మండిపడుతున్నారు. నిర్ణీత సమయంలోగా భారత్, బ్రిటన్ 1–1తో సమంగా నిలిచాయి. దీంతో షూటౌట్ తప్పనిసరైంది. అక్కడా టీమ్ఇండియా దూకుడుగా ఆడింది. 4–2 తేడాతో విజేతగా నిలిచింది. షూటౌట్ జరుగుతున్నప్పుడే బ్రిటన్ గోల్ కీపర్ ఓలీ వద్ద ఐపాడ్ ఉన్నట్లు భారత సిబ్బంది గమనించారు. వెంటనే అడ్డుకొని సంబంధిత రిఫరీకి ఫిర్యాదు చేశారు. కానీ, ఇంగ్లాండ్ గోల్ కీపర్పై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఈ ఘటనపై హాకీ ఇండియా అధ్యక్షుడు దిలీప్ టిర్కీ తీవ్రంగా స్పందించారు. ఇలాంటి ఘటనలతో ఆటగాళ్లు ఏకాగ్రతను కోల్పోతారని, పెద్ద టోర్నీల్లో కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రిఫరీతోపాటు అంపైర్ రివ్యూలపైనా ఇప్పటికే ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. నిబంధనల ప్రకారం.. షూటౌట్ సమయంలో ఎవరి వద్దా నోట్పాడ్లు ఉండకూడదు. అవన్నీ ఆటగాళ్లకు ఆటంకంగా ఉంటాయి. ఇలాంటి కీలక మ్యాచుల్లో అఫైరింగ్ చాలా జాగ్రత్తగా చేయాలి అని టిర్కీ పేర్కొన్నారు. భారత సహాయక సిబ్బందిపై ఒలింపిక్ పతక విజేత గగన్ నారంగ్ ప్రశంసలు కురిపించాడు. ప్రత్యర్థిని అనుక్షణం గమనిస్తూ.. నిబంధనలకు విరుద్ధంగా ఏమైనా జరిగితే పసిగట్టే నైపుణ్యం ఉన్న నిపుణులు మనకు ఉన్నారు. షూటౌట్ సమయంలో ఆటగాళ్లంతా గేమ్పైనే దృష్టిపెడతారు. సహాయక సిబ్బంది శివేంద్ర సింగ్ మాత్రం ప్రత్యర్థి వద్ద ఉన్న ఐపాడ్ను గుర్తించడం అభినందనీయం అని నారంగ్ పోస్టు పెట్టాడు.

## పతక పోరులో ఓడిన లక్ష్యసేన్

### రెండు కాంస్య పతకాలను చేజార్చుకున్న భారత్



పారిస్: ఒలంపిక్స్లో భారత్ రెండు కాంస్య పతకాలను చేజార్చుకుంది. బ్యాడ్మింటన్ వురుషుల సింగిల్స్ కాంస్య పతక పోరులో లక్ష్యసేన్ 21–13, 16–21, 11–21తో జియా లీ (మలేసియా) చేతిలో ఓటమి పాలయ్యాడు. తొలి సెట్ ఆరంభంలో లక్ష్యసేన్ దూకుడుగా ఆడి 15–9తో భారీ ఆధిక్యంలో నిలిచాడు. తర్వాత కూడా ప్రత్యర్థికి ఎక్కువ అవకాశం ఇవ్వకుండా సెట్ను సొంతం చేసుకున్నాడు. రెండో గేమ్లో భారత షట్లర్ 8–5తో ఆధిపత్యం చెలాయించాడు. తర్వాత మలేసియా క్రీడాకారుడు వుంజుకుని వరుసగా పాయింట్లు రాబట్టి 17–15తో ఆధిక్యం సంపాదించాడు. ఈ క్రమంలో లక్ష్యసేన్ మోచేతి నుంచి రక్తం వచ్చింది. దీంతో వెంటనే వైద్య బృందం చికిత్స చేసింది. తర్వాత ఆట యథావిధిగా కొనసాగింది. ప్రత్యర్థి జోరు ముందు నిలవలేక లక్ష్యసేన్ రెండో గేమ్ను చేజార్చుకున్నాడు. మూడో సెట్లోనూ ఒత్తిడికి గురైన భారత షట్లర్ 2–8తో వెనకబడ్డాడు. ఈ క్రమంలో పలుమార్లు లక్ష్యసేన్ గాయంతో ఇబ్బంది పడ్డాడు. దీన్ని అవకాశంగా తీసుకున్న జియా లీ దూకుడుగా ఆడి గేమ్తోపాటు మ్యాచ్ను సొంతం చేసుకున్నాడు.

ఒక్క పాయింట్తో.. స్కీట్ మిక్స్ టీమ్ ఈవెంట్ కాంస్య పతక పోరులో భారత్ ఒక్క పాయింట్ తేడాతో పతకం మిస్ చేసుకుంది. భారత షూటర్లు మహేశ్వరి చౌహాన్, అనంత్జిత్ సింగ్ ద్వయం 43–44 చైనా జోడీ (జియాంగ్, జియాన్లిన్) చేతిలో పరాజయాన్ని చవిచూసింది. ఆరు సిరీస్లో 24 షాట్లు (ఒక్కో సిరీస్లో 4 షాట్లు) ఉండగా.. చైనా మహిళా షూటర్ జియాంగ్ 20, భారత షూటర్ మహేశ్వరి 21 సాధించారు. అనంత్ ఆరు సిరీస్లో 24కు 22 షూట్లు సరిగ్గా పేల్చాడు. చైనా షూటర్ జియాన్లిన్ 24కి 24 షూట్లు సరిగ్గా పేల్చడంతో భారత్కు పతకం చేజారింది. క్వార్టర్స్కు చేరిన నిశా దహియా.. మరోవైపు, రెజ్లింగ్ మహిళల ఫ్రిస్టైల్ 68 కేజీల విభాగంలో నిశా దహియా క్వార్టర్స్కు చేరింది. ప్రిక్వార్టర్స్లో ఆమె 6–4తో టెటియానా సోవా రిజ్కో (ఉక్రెయిన్)పై విజయం సాధించింది. తొలుత 1–4తో వెనుకబడిన నిశా.. తర్వాత గొప్పగా వుంజుకుని అద్భుతమైన విజయాన్ని సాధించింది. నిశా దహియా క్వార్టర్స్లో ఉత్తర కొరియాకు చెందిన సోల్ గమ్తో తలపడనుంది.

## క్వార్టర్స్‌లో ఓడిన రెజ్లర్ నిశా దహియా

- గాయంతో కన్నీటి పర్యంతమైన భారత మహిళా రెజ్లర్



పారిస్: ఒలంపిక్స్లో భారత మహిళా రెజ్లర్ నిశా దహియా ఫ్రిస్టైల్ 68 కేజీల క్వార్టర్ ఫైనల్స్లో ఓడింది. 8–10 తేడాతో సోల్ గమ్ (ఉత్తర కొరియా) చేతిలో ఓటమి చవిచూసింది. బౌట్ ఆరంభం నుంచి దూకుడు ప్రదర్శించిన నిశా తొలి రౌండ్లో ఆధిక్యంలో నిలిచింది. రెండో రౌండ్లో ఆరంభంలోనూ నాలుగు పాయింట్లు సాధించి 8–2తో నిలిచి సునాయసంగా విజయం సాధించేలా కనిపించింది. కానీ, తర్వాత నిశా తీవ్రంగా గాయపడింది. వైద్య బృందం వచ్చి చికిత్స అందించినా ప్రయోజనం లేకపోయింది. నొప్పితో విలవిల్లాడి కన్నీటి పర్యంతమైన నిశా బౌట్ను కొనసాగించింది.

కానీ, నిశా కనీస పోటీ కూడా ఇవ్వలేని స్థితిలో ఉండటంతో ప్రత్యర్థి చకచకా పాయింట్లు సాధించి విజేతగా నిలిచింది. అంతకుముందు ప్రిక్వార్టర్స్లో నిశా 6–4తో టెటియానా సోవా రిజ్కో (ఉక్రెయిన్)పై విజయం సాధించింది. తొలుత 1–4తో వెనుకబడిన నిశా.. తర్వాత గొప్పగా వుంజుకుని అద్భుతమైన విజయాన్ని అందుకుంది.

## షుటింగ్‌లో రోబోలు మెడల్స్ కొడతాయా ?





- ఎలాన్ మస్క్‌ను షుటర్ యూసఫ్ ప్రశ్న
- వైరల్ అవుతున్న మస్క్ సమాధానం

తుర్కియే: పారిస్ ఒలంపిక్స్లో సంచలనం సృష్టించిన తుర్కియే షూటర్ యూసఫ్ డికెక్ తాజాగా ప్రముఖ బిలియనీర్ ఎలాన్ మస్క్కు యూసఫ్ ఓ ప్రశ్న సంధించాడు. సంచలన విజయంతో అందరి దృష్టిని ఆకర్షించిన యూసఫ్ 51 ఏళ్ల వయసులో ఎలాంటి పరికరాలు లేకుండానే షూటింగ్లో పాల్గొని తన టీమ్కు కాంస్యం అందించాడు. తాజాగా సోషల్ మీడియా వేదికగా యూసఫ్ సంధించిన ప్రశ్నకు.. ఎలాన్ మస్క్ సంధించి ఇచ్చిన సమాధానం ఇప్పుడు వైరల్గా మారింది.

యూసఫ్: హాయ్, ఎలాన్ మస్క్.. ఒలింపిక్స్లో భవిష్యత్తు రోబోలు తమ చేతులను జేబులో పెట్టుకొని పతకాలను సాధించగలవని మీరు అనుకుంటున్నారా?

మస్క్: రోబోలు ప్రతిసారి సరిగ్గా సెంటర్ను చూసే కొడతాయి

యూసఫ్: సాంస్కృతిక రాజధాని ఇస్తాంబుల్లో దీని గురించి చర్చించుకోవడం ఎలా ఉంటుంది? అని ఎలాన్ మస్క్ను యూసఫ్ అడుగుతూ పోస్టు పెట్టాడు.

మస్క్: మున్ముందు తప్పకుండా ఇస్తాంబుల్ను సందర్శిస్తా. ప్రపంచంలోనే అత్యంత గొప్ప నగరాల్లో అదొకటి. 2008లో వచ్చి.. యూసఫ్ డికెక్ తొలిసారి 2008 బీజింగ్ ఒలింపిక్స్లో తలపడ్డాడు. అయితే, ఇప్పుడు పారిస్ వేదికగా జరిగిన 10 మీ. ఎయిర్ పిస్టల్ టీమ్ ఈవెంట్లో పతకం సాధించాడు. ఇదే అతడికి తొలి మెడల్ కావడం విశేషం. తుర్కియేలో 1973లో జన్మించిన యూసఫ్కు చిన్నప్పటి నుంచే షూటింగ్ అంటే ఆసక్తి. కానీ, ప్రొఫెషనల్గా చాలా ఆలస్యంగా తన కెరీర్ను మొదలుపెట్టాడు. ఏ పోటీల్లోనూ ఎక్కువ పరికరాలు పెట్టుకోకుండానే బరిలోకి దిగుతాడని యూసఫ్ టీమ్మేట్ సెవ్వల్ వెల్లడించింది.



## పతాక సన్నివేశాల చిత్రీకరణలో పుష్ప-2

ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'పుష్ప-2'. ది రూల్ బ్రిలియంట్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వంలో అత్యంత ప్రతిష్మాత్మకమైన పాన్ ఇండియా చిత్రంగా ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ అసోసియేషన్ విత్ సుకుమార్ రైటింగ్స్ బ్యానర్స్‌పై నవీన్ ఎర్నేని, వై. రవిశంకర్ నిర్మిస్తున్నారు. డిసెంబరు6న చిత్రం ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ చిత్రానికి సంబంధించిన విడుదలైన ప్రతి ప్రమోషన్ కంటెంట్ అందరిలోనూ అంచనాలు పెంచేస్తున్నాయి. టీజర్‌తో పాటు విడుదలైన రెండు పాటలకు అనూహ్య స్పందన వచ్చింది. దేవిశ్రీ ప్రసాద్ అత్యద్భుతమైన సంగీతానికి, చంద్రబోస్ సాహిత్యానికి.. ఆ పాటల్లో హీరో స్టెప్స్‌కి అందరూ ఫిదా అవుతు న్నారు. రోజురోజుకు అంచనాలు పెంచు కుంటున్న ఈ చిత్రం గురించి ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. కాగా ప్రస్తుతం ఈ చిత్రం షూటింగ్ ఆర్‌ఎఫ్‌సీలో భారీ వ్యయంతో వేసిన సెట్‌లో చాలా లావిష్‌గా జరుగుతుంది. ప్రస్తుతం పతాక సన్నివేశాలు అత్యంత అద్భుతంగా చిత్రీకరించే పనిలో వున్నారు. హీరోతో పాటు సినిమాలోని కీలక నటులు పాల్గొంటున్నారు. సినిమాకు ఈ సన్నివే శాలు ఎంతో హైలైట్‌గా వుండబోతున్నాయని అంటున్నారు. అంతేకాదు రేపు థియేటర్‌లో ఈ పతాక సన్నివేశాలు గూజ్‌బంప్స్ వచ్చే విధంగా వుంటాయని అంటున్నారు.

## 'మిస్టర్ బచ్చన్' థియేట్రికల్ ట్రైలర్

మాస్ మహారాజా రవితేజ, మాస్ డైరెక్టర్ హరీష్ శంకర్ హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'మిస్టర్ బచ్చన్' అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. సినిమా షూట్ పూర్తి చేసుకుని ఆగస్ట్ 15న రిలీజ్ అవుతుండగా, అంచనాలను పెంచేలా ప్రమోషనల్ క్యాంపెయిన్ జరుగుతోంది.



మేకర్స్ తాజాగా రవితేజ, భాగ్యశ్రీ బోర్స్ రొమాంటిక్ పోస్టర్‌ని విడుదల చేశారు. ఈ పోస్టర్ లీడ్ పెయిర్ ఇంటిమిటేట్ మూమెంట్‌ని ప్రజెంట్ చేస్తోంది. ఈ రొమాంటిక్ పోస్టర్ ప్రేక్షకులను చాలా ఎట్రాక్ట్ చేసింది. ట్రైలర్ లాంచ్‌కు బజ్ ని క్రియేట్ చేసింది. ఆగస్ట్ 7న విడుదల కానున్న ట్రైలర్, రొమాంటిక్ , యాక్షన్-ప్యాక్డ్ ఎలిమెంట్స్ రెండింటినీ బ్లెండ్ చేస్తూ సినిమా నెరేటివ్ పై డీప్ ఇన్ సైట్ అందజేస్తుందని భావిస్తున్నారు. టీజర్ ఇప్పటికే ఈ ఎలిమెంట్స్‌ని ప్రజెంట్ చేయగా, ట్రైలర్‌లో కథ, సినిమా రిచ్ పీరియడ్ బ్యాక్‌డ్రాప్, పాత్రల మధ్య డైనమిక్‌ని ప్రజెంట్ చేస్తోందని భావిస్తున్నారు. నిర్మాత టి.జి.విశ్వ ప్రసాద్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై అత్యద్భుతమైన గ్రాండియర్‌తో ఈ సినిమాని నిర్మిస్తున్నారు. మిక్కీ జె మేయర్ మ్యూజిక్ అందిస్తున్నారు. సినిమాటోగ్రాఫర్ అయాంక బోస్ అద్భుతమైన విజువల్స్ అందిస్తున్నారు .బ్రహ్మ కడలి ప్రొడక్షన్ డిజైన్ టాప్ క్లాస్ లో వుండబోతోంది. ఈ చిత్రానికి ఉజ్వల్ కులకర్ణి ఎడిటర్.

## 'డబుల్ ఇస్మార్ట్' డబుల్ మాస్ మ్యాడ్‌నెస్

ఉస్తాద్ రామ్ పోతినేని, డైనమిక్ పూరి జగన్నాథ్ డెడ్లీ కాంబినేషన్‌లో అత్యంత భారీ బడ్జెట్‌తో రూపొందు తున్న పాన్ ఇండియా మూవీ డబుల్ ఇస్మార్ట్- థియేట్రికల్ ట్రైలర్ లాంచ్ అవ్వడంతో మెంటల్ మాస్ మ్యాడ్‌నెస్ థ్రిల్లింగ్ డోస్ నెక్స్ట్ లెవల్ కి చేరుకుంది. డబుల్ ఇస్మార్ట్ ట్రైలర్ లాంచ్ ఈవెంట్ వైజాగ్ లో చాలా గ్రాండ్ గా జరిగింది. ట్రైలర్ డబుల్ ఇస్మార్ట్ స్టోరీ లైన్ లోని ఒక గ్రిప్పింగ్ గ్లింప్స్ ని అందిస్తుంది. ఎక్సయిటింగ్, హై స్టేక్స్ తో కూడిన ప్లాట్‌ను రివిల్ చేస్తుంది. బిగ్ బుల్ సంజయ్ దత్ అమరత్వం కోసం ఓ సెన్సేషనల్ ఎక్స్పరిమెంట్ చేస్తాడు. డబుల్ ఇస్మార్ట్ బాడీలోకి తన బ్రెయిన్ ని



ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయడం అతని ప్లాన్. ఇది రెండు బిగ్ డైనమోల మధ్య ఇంటెన్స్ వార్ కి స్టేజ్ ని సెట్ చేస్తోంది. ట్రైలర్ అన్ని కమర్షియల్ హంగులతో ఆదరగొట్టింది. లవ్ ట్రాక్ యూత్‌ఫుల్ అయితే, మదర్ సెంటిమెంట్ మరోకీ ఎలిమెంట్. అలాగే మూవీలో పూరి ట్రేడ్‌మార్క్ మాస్, యాక్షన్ అంశాలు ఉన్నాయి. వన్‌లైనర్లు బుల్లెట్‌లా పేలాయి. పూరి టేకింగ్ చాలా స్టైలిష్‌గా వుంది. సినిమా విజువల్‌గా అద్భుతంగా వుంది. శివలింగం వద్ద క్లైమాక్స్ ఎపిసోడ్ మైండ్ బ్లోయింగ్‌గా వుంది. రామ్ డబుల్ ఇస్మార్ట్ పాత్రలో అద్భుతంగా కనిపించారు. తన పవర్-ప్యాక్డ్ పెర్ఫార్మెన్స్‌తో డబుల్ ఎనర్జీని తెచ్చారు. సంజయ్ దత్ బిగ్ బుల్‌గా టెర్రిఫిక్‌గా వున్నారు.

## మెకానిక్ రాకీ ఫస్ట్ సింగిల్

యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో విశ్వక్ సేన్ మాస్ యాక్షన్, కామెడీ ఎంటర్‌టైనర్ 'మెకానిక్ రాకీ'తో అలరించబోతున్నారు. డెబ్యూటెంట్ రవితేజ ముళ్లపూడి డైరెక్ట్ చేస్తున్నఈ చిత్రాన్ని ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై ప్రముఖ నిర్మాత రామ్ తాళ్లూరి నిర్మించారు. రీసెంట్ గా రిలీజైన గ్లింప్స్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. మేకర్స్ ఇప్పుడు మ్యూజికల్ ప్రమోషన్స్ ని కిక్ స్టార్ట్ చేస్తున్నారు. మెకానిక్ రాకీ ఫస్ట్ సింగిల్ గుల్లెడు గుల్లెడు ఆగస్ట్ 7న రిలీజ్ చేస్తున్నట్లు అనౌన్స్ చేశారు. సాంగ్ అనౌన్స్ మేని పోస్టర్ లో విశ్వక్, మీనాక్షి చౌదరి బ్యూటీఫుల్ కెమిస్ట్రీని షేర్



చేసుకున్నారు. ఈ చిత్రానికి జేక్స్ బిజోయ్ చార్ట్ బస్టర్ ఆల్బం అందించారు. సాంగ్స్ అన్నీ వైరల్ హిట్ కాబోతున్నాయి. ట్రైయాంగిల్ లవ్ స్టోరీగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి, శ్రద్ధా శ్రీనాథ్ హీరోయి న్స్‌గా నటిస్తున్నారు. హైబడ్జెట్‌తో భారీ కాన్వాస్‌పై తెరకెక్కుతున్న ఈ చిత్రానికి టాప్ టెక్నిషియన్స్ పనిచేస్తున్నారు.

## హైదరాబాద్‌లో 'విశ్వంభర' క్లైమాక్స్ షూటింగ్



మెగాస్టార్ చిరంజీవి మోస్ట్ ఎవైటెడ్ సోషియో-ఫాంటసీ ఎంటర్టైనర్ 'విశ్వంభర' సంక్రాంతి రిలీజ్ కి సిద్ధంగా ఉంది. పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ సహా ప్రొడక్షన్ పనులు జరుగుతున్న ఈ సినిమా షెడ్యూల్ ప్రకారం ముందుకు సాగుతోంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో భారీ స్థాయిలో చిత్రీకరణ జరుపుకుం టున్న 'విశ్వంభర' క్లైమాక్స్‌కు చేరుకుంది. ఈ క్లైమాక్స్ సీక్వెన్స్ అత్యంత ప్రతిష్టాత్మకంగా, విజువల్ వండర్‌గా వుండబోతోంది. వశిష్ట క్రియేటివ్ అప్రోచ్ తో ఫాంటసీ ఎలిమెంట్స్‌ని విజువల్‌గా మహాఅద్భుతంగా ప్రజెంట్ చేస్తున్నారు. ఈ ఇంటెన్స్ క్లైమాక్స్ కి ఇండియన్ టాప్ యాక్షన్ కొరియోగ్రాఫర్ అన్ల్ అరసు యాక్షన్ డిజైన్ చేస్తున్నారు. తన అద్భుతమైన యాక్షన్ కొరియోగ్రతో క్లైమాక్స్ అవుట్ స్టాండింగ్ గా వుండబోతోంది. క్లైమాక్స్ ప్రేక్షకుల అంచనాలను మించి వుంటుంది. క్లైమాక్స్ సీక్వెన్స్ స్కేల్, స్కోప్ చాలా గ్రాండ్‌గా వుంటాయి, ఇందులో మ్యాసీవ్ సెట్‌లు, విజువల్ ఎఫెక్ట్‌లతో మూవీ ఫాంటసీ నెక్స్ట్ లెవల్ వుండబోతున్నాయి. ఈ క్లైమాక్స్ షోడౌన్‌లో చిరంజీవి చరిష్మాటిక్ ప్రజెన్స్‌తో విశ్వంభర మునుపెన్నడూలేని ఎక్స్‌పీరియన్స్‌ని అందించడానికి సిద్ధంగా వుంది. ఫైనల్ యాక్ట్ మూవీలో హైలైట్, గ్రాండియర్‌గా ఉండబోతోంది. విశ్వంభర జనవరి 10, 2025న విడుదల కానుంది.

## 'సర్దార్ 2' లో ఆషికారంగనాథ్



హీరో కార్తి 'సర్దార్' సినిమా తమిళం, తెలుగు భాషల్లో బ్లాక్ బస్టర్ హిట్ అయ్యింది. ఇటివలే సర్దార్ 2 రెగ్యులర్ షూటింగ్ చెన్నైలో భారీ సెట్స్‌లో స్టార్ట్ అయ్యింది. ప్రీక్వెల్‌కి దర్శకత్వం వహించిన పిఎస్ మిత్రన్ సర్దార్ 2కి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రిన్స్ పిక్చర్స్ గ్రాండ్ గా నిర్మిస్తోంది. ఈ చిత్రంలో మాళవిక మోహన్ ఫిమేల్ లీడ్ గా నటిస్తుండగా ఎస్ జె సూర్య ఓ పవర్ ఫుల్ పాత్రలో కనిపిస్తున్నారు. తాజాగా మేకర్స్ మరో క్రేజీ అప్డేట్ ఇచ్చారు. 'సర్దార్ 2' లో డాజ్లింగ్ బ్యూటీ ఆషికా రంగనాథ్ మరో ఫిమేల్ లీడ్ గా కనిపించనున్నారు. ఆషికా రంగనాథ్ కు బర్త్ డే విషెస్ అందించిన మేకర్స్ ప్రాజెక్ట్ లోకి స్వాగతం పలికారు. సర్దార్ 2 భారీ బడ్జెట్‌తో హ్యూజ్ స్కేల్ లోతెరకెక్కతోంది. ఈ సినిమాకి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. సర్దార్ 2 చిత్రానికి యువన్ శంకర్ రాజా సంగీతం అందించనున్నారు. జార్జ్ సి విలియమ్స్ ఫోటోగ్రఫీ డైరెక్టర్, దిలీప్ సుబ్బరాయన్ స్టంట్ డైరెక్టర్. రాజీవ్ నంబియార్ ప్రొడక్షన్ డిజైనర్. విజయ్ వేలుకుట్టి ఎడిటర్. %ూూా% పాల్ పాండి ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్. ఎ వెంకటేష్ సహ నిర్మాతగా, ఎస్. లక్ష్మణ్ కుమార్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

## "తంగలాన్" థియేటర్స్‌లో మీ అందరినీ ఆశ్చర్యపరుస్తుంది



చియాన్ విక్రమ్ హీరోగా నటిస్తున్న పీరియాడిక్ యాక్షన్ మూవీ "తంగలాన్". ఈ చిత్రాన్ని దర్శకుడు పా రంజిత్ రూపొందిస్తున్నారు. నీలమ్ ప్రొడక్షన్స్ తో కలిసి స్టూడియో గ్రీన్ ఫిలింస్ బ్యానర్ పై ప్రముఖ నిర్మాత కేఈ జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. "తంగలాన్" సినిమాలో పార్వతీ తిరువోతు, మాళవిక మోహనన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ నేపథ్యంలో యదార్థ ఘటనల ఆధారంగా ఈ సినిమా రూపొందింది. "తంగలాన్" సినిమా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ నెల 15న వరల్డ్ వైడ్ గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. తెలుగులో ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూషన్ రిలీజ్ చేస్తోంది. ఈ రోజు "తంగలాన్" చిత్ర ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హీరో విక్రమ్ మాట్లాడుతూ – పా రంజిత్ నా ఫేవరేట్ డైరెక్టర్. ఆయన తీసిన ప్రతి సినిమా నాకు ఇష్టం. పా రంజిత్ తో మూవీ చేయాలని ఎప్పటినుంచో ఉండేది. ఆయన "తంగలాన్" కథ నా దగ్గరకు తీసుకొచ్చినప్పుడు చాలా హ్యాపీగా ఫీలయ్యా. ఇది తెలుగు, తమిళ, కన్నడ అని కాదు ప్రపంచంలో ప్రతి ఒక్కరికీ రిలేట్ అయ్యే స్టోరీ. బంగారం వేట అనేది హైలైట్ అవుతున్నా..ఈ కథలో స్వేచ్ఛ కోసం చేసే పోరాటం ఉంది. ఇది ఒక వర్గానికి ఆపాదించలేం. మన జీవితాల్లో కూడా ఎప్పుడో ఒకప్పుడు అసమా నతలకు గురవుతూ ఉంటాం. అలాంటి వారి కోసం దర్శకుడు పా రంజిత్ సినిమా అనే మాధ్యమం ద్వారా తన అభిప్రాయాలు చెబుతున్నారు. సార్పట్ట సినిమా చూసినప్పుడు ఆ కథలోకి లీనమవుతాం గానీ మిగతా విష యాలు పట్టించుకోం. అలాగే ఈ సినిమా కథ మిమ్మల్ని ఆకట్టుకుంటుంది. ఎవరినీ ఇబ్బంది పెట్టే పేర్లు, మాటలు ఈ సినిమాలో ఉండవు. ఆ జాగ్రత్తలు దర్శకుడు పా రంజిత్ తీసుకున్నారు. "తంగలాన్" అనేది ఒక తెగ పేరు. ఈ సినిమాలో నా క్యారెక్టర్ లుక్స్ చూసినప్పుడు ఒక్కోసారి ఒక్కో అంచనాలు ఏర్ప డ్డాయి. ఫస్ట్ టైమ్ లుక్ రిలీజ్ చేసినప్పుడు ఇది కేజీఎఫ్ లా ఉంటుందా అన్నారు.

## సంపత్‌నంది 'సింబా' అందరినీ మెప్పిస్తుంది



అనసూయ, జగపతి బాబు ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'సింబా'. సంపత్ నంది టీం వర్క్స్, రాజ్ దాసరి ప్రొడక్షన్స్ బ్యానర్ల మీద సంపత్ నంది, దాసరి రాజేందర రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించారు. సంపత్ నంది అందించిన ఈ కథకు మురళీ మనోహర్ దర్శకత్వం వహించారు. ఈ చిత్రాన్ని ఆగస్ట్9న రిలీజ్ చేయబోతో న్నారు. ఈ క్రమంలో ప్రీ రిలీజ్ ఈవెం ట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ రాజ్యసభ సభ్యులు సంతోష్ కుమార్, ఎమ్మెల్యే విజయ రమణారావు, రాజ్ ఠాకూర్ వంటివారు ముఖ్య అతిథు లుగా విచ్చేశారు. సంపత్ నంది మాట్లా డుతూ.. 'ఈ మూవీ మొదలవ్వడానికి కారణం ఉదయభాను. గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా ఉదయభాను నన్ను ఛాలెంజ్ చేసింది. ఆ తరువాత సంతోష్ గారు, కేసీఆర్‌గారు తలపెట్టిన హరితహారం గురించి తెలుసుకున్నా. అలాంటి టైంలోనే ఈ కథ విన్నా. అందరికీ కనువిప్పు కలి గేలా, ఎంటర్టైన్ చేసేలా, మంచి సందేశం ఇచ్చేలా ఉంటుంది. నేను మా నిర్మాత రాజేందర్ రెడ్డికి మంచి మాస్ కమర్షియల్ కథలు చెప్పా.. లాభాలు వస్తాయని చెప్పా. కానీ మా నిర్మాత మాత్రం సింబా కథను ఎంచుకున్నారు. సమాజానికి మంచి చేయాలనే, ఏదైనా తిరిగి ఇవ్వా లనే ఉద్దేశంతోనే ఈ చిత్రం చేశారు. అలాంటి మంచి వ్యక్తి కోసం ఈ సినిమా పెద్ద హిట్ అవ్వాలి. సినిమా నిర్మాణంలో సాయం చేసిన పూర్ణ, రాఘవగారికి థాంక్స్. సైంటిఫిక్‌గా హెల్ప్ చేసిన కిషోర్ గారికి, స్క్రిప్ట్ ఐడియా ఇచ్చిన విజయ్‌గారికి థాంక్స్. ఈ చిత్రం ఆగస్ట్ 9న రాబోతోంది.

## 'కన్నప్ప'లో దేవరాజ్

డైనమిక్ హీరో విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' నుంచి ప్రతీ ఒక అప్డేట్ వస్తోన్న సంగతి తెలిసిందే. ఈ చిత్రంలో నటించిన ఆర్టిస్టులందరి లుక్‌ను ఒక్కొక్కటిగా రివీల్ చేస్తూ అంచనాలు పెంచేస్తున్నారు. ఇప్పటికే కన్నప్పగా విష్ణు మంచు లుక్ అందరినీ ఆకట్టుకుంది. నాథనాథుడిగా శరత్



కుమార్, చెంచు తెగ నాయకురాలిగా పన్నాగా పాత్రలో మధుబాల లుక్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చిన సంగతి తెలిసిందే. ఇక ప్రస్తుతం దేవరాజ్ పాత్రకు సంబంధించిన లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. కన్నప్ప చిత్రంలో దిగ్గజ నటులు న్నారన్న సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్ట్‌లో డా.మోహన్ బాబు, మోహన్ లాల్, అక్షయ్ కుమార్, శరత్ కుమార్, ప్రభాస్, బ్రహ్మానం దం, మధుబాల వంటి వారు నటిస్తున్నారు. ఇప్పటికే కన్నప్ప వరల్డ్‌ని పరిచయం చేసి జనాల్లో హైప్ పెంచేశారు. ఇక ఇలా ప్రతీ సోమవారం ఒక అప్డేట్ ఇస్తూ ఆడియెన్స్‌లో మరింత ఆసక్తిని పెంచేస్తున్నారు.

## 'ఫస్ట్ లవ్' సాంగ్

దీపు జాను, వైశాలిరాజ్ లీడ్ రోల్స్ లో బాలరాజు ఎం డైరెక్ట్ చేసి బ్యూటీఫుల్ మ్యాజికల్ ఆల్బం 'ఫస్ట్ లవ్'. వైశాలిరాజ్ నిర్మించిన ఈ ఆల్బం టీజర్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. తాజాగా సెన్సేషనల్ కంపోజర్ ఎస్ఎస్ తమన్ ఫస్ట్ లవ్ సాంగ్‌ని గ్రాండ్‌గా లాంచ్ చేశారు. సాంగ్ లాంచ్ ఈవెంట్‌లో ఎస్ఎస్ తమన్ మాట్లాడుతూ..



ఫస్ట్ లవ్ మ్యూజిక్ వీడియో చాలా బ్యూటీఫుల్‌గా వుంది. సాంగ్ లో ఒక అద్భుతమైన కథ చూపించారు. ఒక మంచి సినిమా చూసిన ఫీలింగ్ కలిగింది. కెమరామెన్ చాలా అద్భుతమైన విజువల్స్ ఇచ్చారు.

## "బేబి" ప్రూవ్ చేసింది

ఆనంద్ దేవరకొండ, విరాజ్ అశ్విన్, వైష్ణవి చైతన్య ప్రధాన పాత్రల్లో మాస్ మూవీ మేకర్స్ బ్యానర్ పై ఎస్ కేఎన్ నిర్మాణంలో దర్శకుడు సాయి రాజేశ్ రూపొందించిన కల్ట్ బ్లాక్ బస్టర్ బేబి మరో హిస్టారిక్ ఫీట్ చేసింది. తాజాగా జరిగిన ఫిల్మ్ ఫేర్ సౌత్ 2024 అవార్డ్స్ లో బేబి



సినిమాకు 5 అవార్డ్స్ దక్కాయి. 8 నామినేషన్స్‌లో 5 అవార్డ్స్ గెల్చుకుంది బేబి. ఈ నేప థ్యంలో మీడియాతో ప్రత్యేకంగా మాట్లాడారు మూవీ టీమ్. ఈ కార్యక్ర మంలో డైరెక్టర్ సాయి రాజేశ్ మాట్లాడుతూ – మా బేబి సినిమాకు ఫిలింఫేర్‌లో 8 నామినేషన్స్‌కు 5అవార్డ్స్ దక్కడం సంతోషంగా ఉంది. అనంత్ శ్రీరామ్ గారికి తప్ప మా అందరికీ ఇది ఫస్ట్ ఫిలింఫేర్. బేబి సినిమాను ఫస్ట్ 2 వీక్స్ మీడియా తన భుజాలపై మోస్తే అక్కడి నుంచి ప్రేక్షకులు ముందుకు తీసుకెళ్లారు. మా సినిమాకు క్రిటిక్స్ మెచ్చిన బెస్ట్ మూవీ అవార్డ్ దక్కింది. అందుకు మీ అందరికీ థ్యాంక్స్ చెబుతున్నా.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.